Having stated briefly the reasons advanced both for and against the point raised, I have come to the following conclusion for the reasons set forth below. It is clear from the wording of the prorogation order notified in the Gazette of 26th that the Assembly Session was prorogued with effect from 26th, which according to judicial interpretation (vide A. I. R. 1948 Madras P. 28) came into effect from the commencement of 26th i.e., after the midnight of 25th and this is not disputed by any of the Members. The next question which was very vehemently contended from both sides is whether the ordinance which was promulgated on the 26th as stated in the ordinance itself but published in the Gazette of 27th can also be deemed to have come into effect from the commencement of 26th. I consider that it cannot be deemed to have effect from the commencement of 26th, for, though the two words promulgation and publication are synonymous practically meaning the same, it cannot be said that on 26th itself nothing further was done by the Governor or under his instructions for promulgating the same either by publishing it in the official Gazette or by releasing it to the Press or by any means of publicity on the same day except signing the order itself. In the absence of any such publicity which is implied in the meaning of the word promulgation one has to conclude that it was not promulgated at all on that day, though it is mentioned in the ordinance itself that it was promulgated on the 26th. Moreover in the absence of specific mention in the ordinance of the date on which it is to come into operation, it has come into effect only on the day on which it was first published in the official Gazette, 27th May (vide Section 5 of A.P. General Clauses Act).

Nextly the point raised by Sri Ramachandra Rao Deshpande whether previous sanction of the President etc., as laid down in the proviso to Article 213 was obtained before the ordinance was promulgated, does not arise, as it is one which in my opinion does not require the previous sanction of the President etc.

I hereby rule that the several points raised by Sri V. Visweswara Rao and the other members are out of order.

Government Bills.

The Andhra Pradesh State Legislature (Continuance of the English Language) Bill, 1964.

Mr. Speaker : We will first take up the Andhra Pradesh State Legislature (Continuance of the English Language) Bill, 1964. On the last occasion, on 4th, when the House was adjourned, that Bill was under discussion. So we shall take up that Bill first, and then take up the other two Bills, The Andhra Pradesh Gram Panchayats (Amendment) Bill, 1964 and the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1964. Now Sri Vavilala Gopalakrishnayya will speak.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య.—అధ్యక్షా, మొన్న ముఖ్యమంత్రిగారు లేరు. ఈ వేళ వారి దృష్టికి కొన్ని points తీసుకరాదలచుకొన్నాను. ఇంతవరకు బీహారు, మధ్యప్రదేశ్, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర, గుజరాత్, పంజాబ్, అస్సాం, మద్రాసు, కేరళ రాష్ట్రాలన్నీ తమ మాతృభాషను అధికార భాషగా నిర్వచిస్తూ శాసనాలు చేశాయి. అది లేకపోతే ఏవీ జరగటానికి వీలు లేకుండా వుంది. ముఖ్యంగా కాన్‌స్టిట్యూషనల్ అమెండ్‌మెంటు హిందీ భాషగా వుంటుందని చెప్పి ఇంగ్లీషుకూడా అమలు జరుగుతుందని తెచ్చింది. ఈ కంచెవేస్తే వస్తుందని మేము చాలా రోజుల క్రిందటే ఊహించాము. ప్రభుత్వానికి చెప్పినా ఆ సూత్రం దూరదృష్టితో వ్యవహరించలేకపోయినందుకు విచారించటం తప్పితే యింకేమీలేదు. 15 సంవత్సరాలు అయిన తరువాత ఇంగ్లీషు భాష అమలు జరగదు. గనుక ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం తమ భాషను అమలుజరిపే స్థాయి

తీసుకురావలసిన అవసరం వుంది. నాన్ ఆఫీషియల్ బిల్లుగా నాలుగుసార్లు శాసన సభముందుకు తీసుకువచ్చినా ప్రభుత్వం గవర్నమెంటు బిల్లు రేపు తెస్తాం, రేపు తెస్తాం అని చెబుతూవచ్చారు కాని ఇంతవరకు తీసుకురాలేదు. దేశంలో భాష ఏదివుండాలనే సమస్య తీవ్రంగా వుందనే సంగతి మరచిపోవద్దు. ఇప్పుడువున్న వాటిని హిందీ replace చేస్తుందా అంటే మొత్తం భాషలన్నిటిని దేశం మొత్తానికి హిందీ replace

(Mr. Deputy Speaker in the Chair.)

చేయలేదని, ఎందువల్లనంటే దానికి కావలసిన పరిభాషకాని, గ్లాజరీగాని తయారు కాలేదని ఆయా రాష్ట్రాలలోవున్న పరిస్థితి బట్టి తెలుస్తున్నది. మహాత్మాగాంధి భాషా సంస్కరణ కోరినప్పుడు ఆయన హిందినికోరలేదు, ఆయన కోరింది హిందుస్థాని హిందీకి హిందుస్థానికి తేడా ఏమిటంటే సంస్కృత సమన్వయంగా వుండేది హిందీ. ఉర్దు, సంస్కృతం రెంటిని సమానస్థాయిలో వుంచగలిగేది హిందుస్థాని ఇంగ్లీషువుండాలనే కోర్కె ఎవరికీ లేదు. ఏ రాష్ట్రానికి సంబంధించిన భాషను ఆ రాష్ట్ర అధికార భాషగా నిర్వచించినప్పుడు ఆది సాధ్యం అవుతుందని మనవి చేస్తున్నాను. దాని కోసం అనేక కమిటీలు వచ్చాయి. మన ప్రభుత్వం కొన్ని జిల్లాలలో తెలుగు భాషను అమలుజరుపుతున్నామని చెబుతున్నారు కాని అది అనుకున్నంత ప్రయోజనకరంగా లేకపోయింది. ఉదాహరణకు తూర్పు గోదావరి జిల్లాలో తెలుగు భాషను అధికార భాషగా స్వీకరించమని చెప్పారు. సోషల్ వెల్ఫేర్, యింకా కొన్ని డిపార్టుమెంటులలో తెలుగుభాషను ప్రవేశపెట్టామని చెప్పారు. ఇప్పటి వరకు జిల్లా పరిషత్తులలో కాని, పంచాయతీ సమితులలో కాని తెలుగు భాషను అధికారభాషగా అంగీకరించకపోవటం విషాదం. సామాన్య మానవుని భాషలో రాజ్యాంగం నడపాలని భాషాప్రయుక్త రాష్ట్రాలు కోరాము. ఆ నాడే మహోన్నతమైన స్థాయిని అందుకోగలమని మన భాష అభివృద్ధి కాగలదని చెప్పాము. కాని ఈనాడు ఆ మాట మరచిపోయినట్లున్నాము ఇంకా ఇంగ్లీషును continue చేయటానికి ప్రయత్నిస్తున్నామంటే మనకు భాషలేదని ఒప్పుకొంటున్నామన్న మాట. తెలుగును అధికార భాషగా స్వీకరించామన్నారు. దానికి పదకోశం తయారు చేస్తున్నామన్నారు. ముందు నిర్ణయంలేనిదే ఏదీ జరగదు. Where there is a will there is a way. ఇంతవరకు will express చేయకపోతే—మనసులో చెప్పవచ్చు, executive గా చెప్పవచ్చుగాని legislation లో చెప్పకపోతే, శాసన రీత్యాలేకపోతే వీలులేదని వ్యవహారం చెబుతున్నది తెలుగు భాషను ఏఏ పనులకంటె శాసనసభలో bills కాని అర్డినెన్సులు వగైరా కాని రెగ్యులేషన్స్ కాని హైకోర్టు జిల్లాకోర్టు వగైరా డాకుమెంట్లుకాని, పాత

కాలంలో కళాశాలలలో విద్యాబోధనకాని, తెలుగును అమలుజరుపుతున్నామంటూ కరెస్పాండెన్స్ అంతా ఇంగ్లీషులో వుంది, కనుక కొత్తగా ఇంగ్లీషు కూడా continue అవుతుందని చెప్పటం న్యాయంకాదని చెబుతున్నాను. తెలుగును అధికార భాషగా నిర్వచించండి. దానితోపాటు దీనిని కూడా చేయవలసిందని కోరుతూ సెలవు తీసికొంటున్నాను,

శ్రీ వి. రామబ్రహ్మరాజు:—అధ్యక్షా! 1835 సంవత్సరంలో లార్డ్ విలియం బెంటింగ్ గవర్నర్ జనరల్‌గా వున్నప్పుడు ఇంగ్లీషు భాష మనదేశంలో ప్రవేశపెట్టబడింది. ఒక resolution ద్వారా బెంటింగ్ గవర్నమెంటు డబ్బు ఇంగ్లీషు భాషా ప్రచారార్థమై ఉపయోగించాలని నిర్ణయించారు. అప్పటినుండి ఇప్పటి వరకు కూడా ఇంగ్లీషుభాషమీద వ్యామోహం పోలేదంటే ఆశ్చర్యంగావుంది. ఇంగ్లీషువారి శాసనం అంతరించి 17 సంవత్సరాలు గడిచినా యింగ్లీషుభాష అధికార భాషగా చలామణిలో వుండాలని మనం బిల్లు ప్రవేశపెట్టుకొన్నామంటే ఏమిచెప్పాలో అర్థంకాకుండా వుంది. మన దేశంలో భాషలు లేవనికాదు, మహోన్నతమైన భాషలేదనికాదు కనీసం 179భాషలు మనదేశంలో వున్నాయి. మనదేశంలో సంస్కృతం వంటి గొప్ప భాష వుంది. అంతేకాదు ప్రపంచంలో ఆంగ్ల భాషకు, చీనీ భాషకు తదుపరి జన్మాభా దృష్ట్యా, ఇతరత్రాకూడ గొప్ప ప్రాముఖ్యత వహించిన, హిందీ భాష అలాంటి గొప్ప భాషగా మనదేశంలో ఉన్నది ఇది ఉండినప్పటికికూడ మనకు ఆంగ్లభాషపైన వ్యామోహం పోకుండా ఉన్నదంటే నాకేమీ అర్థం కాదు ఈ బిల్లును ప్రవేశపెడుతూ ఏమన్నారంటే అబ్జెక్ట్స్ అండ్ రీజన్సులో

"Consequently, it is felt that practical difficulties will arise in the transaction of the business in the State Legislature, if the English language is not continued beyond the 25th January, 1965 for the transaction of the business in the State Legislature."

ఎందుకంటే ఇలాంటి దుస్థితి మనం తెచ్చుకున్నాము. మనమే ఆర్టికల్ 345 క్రింద ఒక అసెంబ్లీలో లాంగ్వేజ్ ఏర్పరచుకొన్నతరువాత ఈ దుస్థితి మనకు పట్టేటి కాదుకదా. మనకు ఆధికారం ఉన్నది. రాజ్యాంగబద్ధంగా మనకు అధికారం ప్రసాదింపబడినది. మనం ఎందుకు తీసుకొన్నారోదేమో. నా విలాల గోపాలకృష్ణయ్యగారు ఏమన్నారంటే నేను ఒకసారి కాదు, 4 సార్లు అసెంబ్లీలో లాంగ్వేజ్ గురించి ఒకబిల్లును ప్రవేశపెట్టాను. నాన్ అఫీషియల్ బిల్ అది.

ఆ బిల్ బిల్ మాదిరిగానే ఉండిపోయింది. కాని ఆక్టు కాలేదుఅని వారు వాపో యారు. నిజంకూడాను. ఆంధ్రప్రదేశ్, అందులో తెలుగు భాష. అంత మంచి తీయని భాషకూడ లేదని మనంఅంటాము. ఈ ప్రదేశానికి అది నిజంగా అధికార భాషగా కావలసిఉంటుంది. అయితే ప్రతిసారి ఏదో ఎనౌన్సుమెంటు చేస్తూచేస్తూ ఉంటాము మేము తెలుగుభాషకు ప్రాధాన్యత ఇస్తామని. కాని ఎంతవరకు మనం తెలుగుభాషకు ప్రాధాన్యత ఇవ్వకుండగా అఫీషియల్ లాంగ్వేజ్ ఏమిటో అది నిర్ణయించుకోలేకపోతున్నామంటే, ఆ దౌర్భాగ్యం మనకు పట్టినదంటే చాల శోచనీయమైన విషయం. కాని ఒక మాటమాత్రం ఈ అవసరాన్ని పురస్కరించుకొని చెప్పవలసి వస్తుంది. మన ఆంధ్రప్రదేశానికి తెలుగు అధికారికభాషగా ఉండవలసినదే. కాని తెలుగుభాష అధికారికభాషగా చేసేటప్పుడుకూడ మనం ఒక విషయం మాత్రం మనస్సులో ఉంచుకోవాలి. అది డాక్టర్ రాజేంద్ర ప్రసాద్‌గారు చెప్పారు. అది ఏమిటంటే దేశీయభాషలు అలాగే ఉండాలికాని వాని లిపిమాత్రం దేవనాగర లిపి అయితే చాలబాగుంటుందనిచెప్పారు. అందులో నిజంగా చాల సత్యం ఉన్నది. తెలుగు లిపిలో దేవనాగరలిపిలో అసలు భేదంలేదు. అట్లా నేను అన్నట్లయితే కొంతమంది ఇక్కడ కూర్చున్నవారు ఈయనకు తెలివి లేకుండా మాట్లాడుతున్నారు అని అనుకోవచ్చును. కాని ఒకవేళ మనం కీన్ అబ్జర్వేషన్ చేసినామంటే తెలుగులిపిలో దేవనాగర లిపిలో ఏమంత భేదం లేదనిపిస్తుంది. అది అలవాటుబట్టి దేవనాగరలిపి కొంత మార్చుకున్నాము అంటే తెలుగులిపి అయిపోయింది. ఆ తెలుగు లిపిని కొంత మార్చుకున్నామంటే దేవనాగరలిపి అయిపోతుంది. మనం ఒకఅక్షరంతీసుకుందాము. అ అనే అక్షరం. దేవనాగర లిపిలోని ఆ అనే అక్షరం మనం తీసుకుందాము. అ హిందీలో మనం ఇలా రాసినామంటే, కాని కాస్తపండుకోబెట్టినామంటే తెలుగులో అ మాదిరి గానే అయిపోతుంది. అట్లాగే మరి ఏ అక్షరమైనా తీసుకోండి, ప్రతి అక్షరం హిందీ అక్షరమైనా సరే, తెలుగు అక్షరమైనాసరే తీసుకొనవచ్చును. ఈ రెండిం టిలో సామీప్యముంటున్నది. ఒకప్పుడు ఇవి ఒక్కటిగాఉండినప్పటికిని కాలాంతరంవల్ల వాటిలో మార్పు వచ్చినదనే విషయంమాత్రం తేటతెల్లమౌతుంది. కాబట్టి ఈ బిల్లు ఏదైతే ప్రవేశపెడుతున్నారో ఇది అనవసరం. ఇది ప్రవేశపెట్టకుండగా దీనిని ఇక్కడ ఇట్లాగఆపుచేసి ఆర్టికిల్ 345 తరువాతను మనం ఒక అధికారభాషను మనకొరకు నిర్ణయించుకుంటే బాగుంటుందని నేను మనవిచేస్తూ వాయిదాతీర్మా నేను ముగిస్తున్నాను.

శ్రీ ఎన్. వేమయ్య :— అధ్యక్షా, ఈ భాషవిషయంలో మాతృభాషకు ప్రాధాన్యత ప్రభుత్వం గుర్తించాలనేది మాత్రమే నేను చెప్పవలసిఉంది. కాని మన మిత్రులు మాట్లాడినటువంటివారు కూడ ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చినారు. ఇప్పుడే ఈ బిల్లుసందర్భంలోనే కాకుండా పదేపదే ప్రభుత్వదృష్టిలోకి మాతృభాషలోనే సమస్యలుజరుపుకోవాలని, కనీసం తాలూకా లెవెల్‌లోనైనా దీనిని ప్రారంభిస్తామని చెప్పినారు. సమితులలో ప్రారంభించ మని సలహాలు పంపించామని చెప్పినారు. కాని ఇప్పటివరకు ప్రజలకు సమా ధానాలు తాలూకా ఆఫీసునుంచిగాని, డిప్యూటీ కలెక్టరు ఆఫీసునుంచికాని ఇంగ్లీషుభాషలో రావడంతప్ప మాతృభాషలో రావడానికి వీలులేకుండాఉంది. తెలుగులో ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుకోవడానికి తెలుగు టైప్‌రైటర్లు లేక పోవడం ఒక కారణంగా ప్రభుత్వంవాడు చేస్తొంటున్నారు. ఈ తెలుగు టైప్‌రైటర్లను తయారుచేయించడానికి ఎందుకు పూనుకోలేదని అడుగుతున్నాను. కనీసం జిల్లా లెవెల్‌లోను, క్రింద తాలూకా లెవెల్‌లోను, సమితి లెవెల్‌లోను తెలుగులో ప్రజలకు ఉత్తర ప్రత్యుత్తరాలు రాకపోవడంవల్ల వారు చాల ఇబ్బందులు పడుతున్నారు. తెలుగులో ప్రభుత్వ పరిపాలనా కార్యకలాపాలు జరుపుతామనే హామీ ఖచ్చితంగా అమలు జరిపితేనే ప్రజలు ప్రభుత్వం ఏమి చేస్తున్నదో గ్రహించగలుగుతారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మనవిచేస్తున్నాను. ప్రజల భాషలోనే ఉత్తరప్రత్యుత్తరాలు రాకపోయినందువల్ల పల్లెప్రాంతాలలో ఉన్నటువంటి ప్రజలకు దీనివల్ల కలిగేటటువంటి ఇబ్బందులు కూడ ప్రత్యక్షంగా చూస్తున్నాము. కాని ఈనాడు ప్రభుత్వం ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని ఈ తెలుగు టైప్‌రైటర్ల విషయంలోకాని తాలూకాలెవెల్‌లో ఇంతవరకు మేము ఖచ్చితంగా ఇంప్లిమెంట్ చేస్తాము, తాలూకాలలో అన్ని కూడ జరుపుతామని దానిని ఇంప్లిమెంట్‌చేయడానికి తక్షణం పూనుకోవాలని చెప్పి కోరుతూ ప్రభుత్వం ఈ తెలుగుకు ప్రాధాన్యత ఇచ్చేవిషయాన్ని ఖచ్చి తంగా అమలుజరుపుతారని చెప్పి నేను కోరుతున్నాను.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు :— అధ్యక్షా! ఇప్పటికి మనము స్వాతంత్ర్యం సంపాదించుకొని ఇన్ని సంవత్సరములు అయినప్పటికిని తిరిగి ఈ రోజు మళ్ళీ ఈ ఎమెండ్ మెంట్ తీసుకొని వచ్చారంటే విచారించవలసివస్తున్నది.

"Notwithstanding the expiration of the period of fifteen years from the commencement of the Constitution, the English language may continue to be used for the transaction of business in the Legislature of the State of Andhra Pradesh."

కాని మనం ఇంతకాలంనుంచి పదేపదే ప్రభుత్వాన్ని అనేక సమావేశాలలో అఫిషియల్ లాంగ్వేజ్ తెలుగు ఉండాలని చెప్పి, ప్రతి ఎడ్మినిస్ట్రేటివ్ విషయం, మన వ్యవహారాలు, కరస్పాండెన్సు, తదుపరి కోర్టులోకూడ, మిగతా రెవిన్యూ కోర్టు అవన్ని తెలుగుభాష ఉపయోగించాలనిచెప్పి మనం అనేకసార్లుప్రభుత్వాన్ని కోరుతూ వచ్చాము. అదే కాకుండా ప్రభుత్వం ఇంతవరకుకూడ ఇటువంటి అఫిషియల్ లాంగ్వేజ్ తెలుగుతో ఉండాలని చెప్పినాకూడ ఇంతవరకు తీసుకొని రాలేదు. తీసుకొనిరావాలని చెప్పి అనేకసార్లు ప్రభుత్వంయొక్క దృష్టికి ప్రయివేట్ నాన్‌అఫిషియల్ బిల్సుద్వారా తీసుకొని వచ్చినప్పటికిని అనేక సందర్భాలలోకూడాను తీసుకుంటున్నాము, తీసుకుంటున్నాము అని చెప్పిఇటువంటి వాగ్దానంతోనే ఇంతవరకుకూడ దానిమీద ఏమి శ్రద్ధ చూపించారనే విషయం బోధపడుతుంది. అయితే ఇప్పుడు ఈ ఎమెండ్‌మెంట్ ప్రకారంగా చూచినట్లయితే ఈ రకంగా ఇంకా ఎన్ని సంవత్సరాలవరకు ఇటువంటి ఎమెండ్‌మెంట్సు వస్తాయి, ఎన్ని సంవత్సరాలవరకు తెలుగు భాషను మనం ఉపయోగించుకోకుండా ఉంటామో ఇంకా తెలవకుండా ఉన్నది. ఇప్పుడు కోర్టుకు వచ్చినప్పుడు ఒకవిషయం మనవిచేస్తాను. కొన్ని సంవత్సరాలక్రిందట కోర్టులో తెలుగును ఇంగ్లీష్ లాంగ్వేజ్‌ని సైమల్టేనియస్‌గా ఉపయోగించవలసినదని ఒక ఆర్డర్ పంపించారు దానిద్వారా ఏమి జరిగేది, అతడు ప్రిసైడింగ్ ఆఫీసర్ ఇంగ్లీషులో వ్రాస్తూఉంటే ఒక క్లర్కును ఎంగేజ్‌చేసి అదేవిడెన్సును తెలుగులో కూడ అనువదించుకుంటూ వ్రాయడం అన్నమాట. అది ఒకసంవత్సరం నడచిన తదుపరి తిరిగి మళ్ళి తెలుగులాంగ్వేజ్‌లో వ్రాసేటటువంటి ఆ ఎవిడెన్సునుకూడ ప్రభుత్వం ఆ ఆర్డర్సును ఉపసంహరించుకోవడం మళ్ళీ తిరిగి కోర్టులో ఇంగ్లీష్ లాంగ్వేజ్‌ని ఉపయోగించడం జరుగుతూఉన్నది. ఇప్పుడు ఒక్కొక్కసందర్భంలో తెలుగులో మాట్లాడాలంటేకూడ అసలు ప్రిసైడింగ్ ఆఫీసర్సుకు తెలుగురాకపోవడం ఇటువంటి ఇంగ్లీష్ రానటువంటి లాయర్సు అనుకోండి, లేక ఇంగ్లీష్‌రానటువంటి ఇంకా ఇతర ప్రజలు వీళ్ళందరకుకూడ చాల ఇబ్బంది కలుగుతోంది. ఇప్పుడు తెలుగులో క్రింద ఆఫీసులో కరస్పాండెన్సు జరపాలని ఉత్తర్వులు వంపించాడు. కాని ఏ మేరకు అవి అమలుజరుగుతున్నాయనే విషయం ప్రభుత్వం ఒకసారికనుక ఆలోచించినట్లయితే నిజంగా ఒక 10 పర్సెంటుకూడ అమలు జరుగుటలేదనిచెప్పితే అతిశయోక్తి లేదు. ఇప్పుడు మేము చూస్తున్నాము [illegible] ఆఫీస్‌లో చూడండి, పరిచాయితీసమితి ఆఫీస్‌లో చూడండి లేకపోతే [illegible] చూచినప్పటికికూడాను ముఖ్యంగా కోర్టునకు కనుక వచ్చినట్లయితే [illegible]

లాంగ్వేజ్ అని అంటూ లేనేలేదని మనం స్పష్టంగా చెప్పవచ్చు. ఆ పరిస్థితులలో అసలు ప్రజలు నూటికి 90 వంతులు తెలుగు మాట్లాడేటువంటి ప్రజలుఉన్నారు. అటువంటి మాట్లాడేటువంటి ప్రజలు ఆఫీసులలోకి రావడం వాళ్ళయొక్క కార్యకలాపాలను తెలుగులో జరుపుకోలేనటువంటి పరిస్థితులు కలగడం వాళ్లు ఒకవేళ పెటిషన్లు తెలుగులో ఇచ్చినప్పటికికూడా ఆ ఆర్డర్లు ఇవన్నీ తెలుగులో రాకపోవడం దానివల్ల అనేక ఇబ్బందులు, ఇంగ్లీష్‌లో పాస్ చేసినటువంటి ఆర్డర్లు ఇతరులదగ్గరకు వెళ్ళి వాటిని చదివించుకొని ఆ రకంగా అనేకవిధాలుగా కూడ బాధలుపడడం జరుగుతున్నది. ప్రభుత్వానికి ఇది తెలియని విషయం కాదనికాదు, ఆంధ్రప్రదేశంలో మరి ప్రభుత్వం ఇంతవరకుకూడ ఉపేక్షించిఉండి అధికారభాషగా తెలుగునుచేస్తూ ఇంతవరకు చట్టం తీసుకొనిరాకపోవడం, లేక మళ్ళీ తిరిగి ఇంగ్లీషులాంగ్వేజ్‌లోనే వ్యవహారాలు, కార్యకలాపాలు ఆవన్నీకూడ జరపడం ఇవి ఎంతమాత్రం సమంజసంకాదు అనిచెప్పి నేను మనవిచేస్తూ, రెండవ విషయం ఏమిటంటే మహారాష్ట్ర గవర్నమెంటువారుకూడ ఈ రకమైనటువంటి ఒక కమిటీని ఏర్పాటుచేశారు. ఆ కమిటీ వాళ్లు తుణ్ణంగా ఈ విధానాన్నికూడ ఆలోచించారు. అదేకాకుండా ఆఫీసులలో మహారాష్ట్రభాషను ఉపయోగించాలని చెప్పి కొన్ని ఆర్డర్లు పంపితే ఆ ఆర్డర్లు ఇంతవరకు అమలు జరిగాయని చెప్పికూడ వాళ్లు ఆలోచించారు. వాళ్ళయొక్క ఆ రిపోర్టులో వ్రాశారన్నమాట అసలు ఈ పంపించినటువంటి ఆర్డర్లు ఏమి అమలుజరగడం లేదు, ఈ అమలు జరగవలసింది క్రిందనుంచికాదు, అసలు పైనుంచి దీనిని అమలు ఉండాలనిచెప్పి వాళ్లు ఆరిపోర్టులో కూడ స్పష్టంగా వ్రాశారు. అసలు ఈ పంపించిన orders అమలు జరగలేదు. ఈ అమలు జరగవలసింది క్రిందనుంచికాదు, అసలు పైనుంచే దీని అమలు ఉండవలెనని వాళ్ళ report లో special గా వ్రాశారు. అటువంటి సందర్భంలో మీరు తీసుకురావలసినటువంటి విషయాలన్నీ కూడా పైనుంచి క్రిందివరకు దానిని implement చేసేటటువంటి పరిస్థితులు మీరు కల్పించాలి. కాని కొన్ని technical matters లో, లేక legal or scientific research matters లో వాడేటటువంటి పదాలకు ఇంకా తెలుగు మాటలు రాలేదు అనేటటువంటి పంగతి కూడా చెప్పవచ్చు. కాని వాటన్నింటిని మనము అధిగమించడానికి తీసుకోవలసిన చర్యలు తీసుకొంటూ, మిగతా కార్యక్రమాలన్నీకూడా తెలుగులోనే నడుపుకొనేటటువంటి పరిస్థితి కల్పించాలి గాని, అని రాలేదనే సాకుతో నిఘంటువు లేదనే సాకుతో, లేక ఆ ప్రభావాలకు ఇంకా అన్వేషణ జరుగుతున్నదనే సాకుతో మనము language ను ఉపయోగించక పోవడం

దురదృష్టకరమని అనుకొంటున్నాను. ఇంత కాలమైంది. నైజాంకాలంలోకూడా తెలుగు మాట్లాడేవారు 90 per cent ఉన్నప్పటికీ, తెలుగు భాషను మొదటి భాషగా ఎన్నడూ వారు గుర్తించనేలేదు. మొత్తం పుస్తకాలన్నీ కూడా దాదాపు Urdu లోనే నేర్పేవాళ్ళు. ఏదో ఒక తెలుగు పుస్తకం మాత్రం ఉండేది. ఆవిధంగా తెలంగాణాలో పరిపాలన నడుస్తూ వచ్చింది. కాని ఇప్పటికికూడా, ఆంధ్రప్రదేశ్ వచ్చినప్పటికికూడా, పరిస్థితులు దాదాపు ఆవిధంగానే ఉన్నాయి. కాబట్టి ప్రభుత్వము ఇప్పటికైనా ఈ మార్పు తీసుకొని రావాలని కోరుతున్నాను. మనము భాషాప్రయుక్త రాష్ట్రాలు కావాలని పోట్లాడాము. కాని భాషకు ఇచ్చినటువంటి ప్రాముఖ్యత ఏమాత్రం లేదని స్పష్టంగా కన్పడుతున్నది. అందువల్ల ఇప్పటికైనా ప్రభుత్వము మా amendment ను ఒప్పుకొని, ఒక్క literature లోనే కాకుండా, మొత్తం administration లో, అన్ని official transactions అన్నిటిలోను, including High Courts, తెలుగుభాషనే తీసుకువచ్చేటటువంటి ఏర్పాటు చేస్తుందనే ఆశతో నేను ముగిస్తున్నాను.

శ్రీ జె. మల్లారెడ్డి:– అధ్యక్షా, ఈ భాషను గురించి ఉన్న తగాదా ఈనాటిది కాదు. చాలా కాలంనుంచి ఉంటున్నది. దేశంలో ఏయే రాష్ట్రంలో యే భాష ఉండాలనేటటువంటి విషయం మనము సమగ్రంగా చర్చించినటువంటిదే. దేశంలో ప్రతి రాష్ట్రంలోను. ఆ మాతృభాషద్వారా ప్రభుత్వ వ్యవహారాలు అంతా కొనసాగించాలని 1928 లోనే National Congress లోనే చెప్పబడింది. వాని తరువాత Constitution వ్రాయబడింది. అందులో యేమని వ్రాయబడింది, పది సంవత్సరాల తరువాత, ఇంగ్లీషు భాష ఉంటే ఉండవచ్చును గాని, రాష్ట్రాలలో మాతృభాషద్వారా వ్యవహారం సాగించాలని. దానికిబదులు ఇప్పుడు యేమి జరుగుతున్నదంటే, ఇంగ్లీషు భాష ఉంచాలనే పేరట మాతృభాషకు అవ్యాఖ్యం జరుగుతున్నది. అంటే మాతృభాషమీద ఉండేటటువంటి వ్యామోహంచేత నేను చెప్పడంలేదు. కాని మాతృభాషద్వారా రాష్ట్రంలో వ్యవహారం జరగకపోతే ప్రజలకు ఎంత ఇబ్బంది, ఇక్కట్లు జరుగుతుందనే విషయం ఈ సందర్భంలో మనము మనవి చేసుకోవాలి. ఇంగ్లీషు కేవలం ఉండాలని, ఇంగ్లీషు భాషయొక్క ఇది వృద్ధి కాకుండా ఇంగ్లీషుద్వారా కొనసాగించాలనేటటువంటి మాటలు ఇటువంటి ప్రజలందరికి మనము అన్యాయం చేసినవాళ్ళమవుతాము. మీరుమిక్కిలి ఇప్పుడు ఇంగ్లీషు భాష ఇంకా కొన్నాళ్ళపటికు కొనసాగుతుందని చెప్పుతున్నాము గాని, మాతృభాషకు వ్యతిరేకంగా ఇంగ్లీషు భాషకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి తరువాత మాతృభాషను మరిపించేటట్టునటువంటి ధోరణిలో ఇప్పుడు మనము వ్యవహరిస్తూ

చేస్తున్నాము, ఇది సక్రమమైన పద్ధతికాదు. ఈనాటికైనా ప్రభుత్వము ఖచ్చితంగా చెప్పాలి. ఇంకా 3, 4 సంవత్సరములవరకు ఇంగ్లీషు ఉండవచ్చు, తరువాత మాతృభాష ద్వారానే మన ప్రభుత్వ వ్యవహారమంతా చేసుకోవాలి అనే టటువంటిది స్పష్టంగా చెప్పాలి. అదేమీ చెప్పకుండా, ఒకవైపు ఇంగ్లీషు, రెండవ వైపు మాతృభాష అని రెండు మాటలు చెప్పుతూ, మాతృభాష మరచిపోయి, ఇంగ్లీషు అభివృద్ధి పరచేలాగున వ్యవహారం చేస్తున్నాము కాబట్టి, ఇకముందు దీనిని కొనసాగించే పద్ధతిలో ఉండకూడదని, ఇదివరకు గోపాలకృష్ణయ్యగారు 2, 3 సందర్భాలలో మాతృభాషకొరకు బిల్లులు యేవైతే తెచ్చి ఉండిరో వాటిని దృష్టిలో పెట్టుకొని, ఇప్పటికైనా మాతృభాషద్వారానే మన వ్యవహారం సాగించాలని Act చేసుకొంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ బి. వి. రాఘవులు (గోపాలపురం) :— అధ్యక్షా! ప్రభుత్వమువారు ఇంగ్లీషుభాషను అధికారభాషగా జనవరి 15 తారీఖు తరువాతకూడా ఉండడానికి వీలుగా ఈ బిల్లు తెచ్చారు. దీనిలో ఒకవిషయంలో మాత్రం ఏమీ వివాదం లేదు. మాతృభాషలోనే పరిపాలన వ్యవహారం జరగాలనేటటువంటి ఆశయం అందరికి ఉన్నది. అదేఉద్దేశంతోనే భాషాప్రయుక్త రాష్ట్రసిద్ధాంతాన్ని అంగీకరించడం, ఆవిధంగా రాష్ట్రాలను సాధించుకోవడం అసేదికూడా జరిగింది అయితే ఈ ఆశయాన్ని సిద్ధింపచేసుకోటానికి కొన్ని ఇబ్బందులు లేకపోలేదు. ఇప్పటి వరకు కూడా, ఇంగ్లీషుభాషలోనే ప్రభుత్వ వ్యవహారాలు, కోర్టువ్యవహారాలు, విశ్వవిద్యాలయాలలో విద్యాభ్యాసము ఇవన్నీకూడా జరుగుతున్నాయి. అటువంటి సందర్భంలో ఒకరోజులో ఇవన్నీకూడా తారుమారు చేసుకొని మాతృభాషలోనే మనము అన్నివ్యవహారాలు జరిపించగలమా అనేటటువంటి ప్రశ్న, ఆచరణరీత్యా ఇది ఎంతవరకు యోగ్యము అనేటటువంటి ప్రశ్న ఉదయించక తప్పదు. కేవలం మాతృభాషపైన అభిమానం లేదనిగాని, లేకపోతే ఇంగ్లీషుమీద పెద్ద వ్యామోహము ఉన్నదనిగాని అనుకోడానికి వీలులేదు. కొంతమంది సభ్యులు ఈ విధంగా ఇంగ్లీషుభాషను అభివృద్ధి చేస్తున్నామని చెప్పుతున్నారు, ఇంగ్లీషుభాషను అభివృద్ధి చేస్తున్నామని చెప్పుకోవడం అంటే, అది హాస్యాస్పదమైనటువంటి వ్యవహారం, ఈ రోజున ప్రపంచభాషలలో అగ్రస్థానము ఇంగ్లీషుభాషకు ఉన్నది. అది కేవలం ఒక బ్రిటన్‌లోనే చలామణి అయ్యే భాషకాదు. అంతర్జాతీయ, రాజకీయ రంగాలలో అయితేనేమి, పదార్థ విజ్ఞానశాస్త్రములలో అయితేనేమి అన్నీకూడా ఆంగ్లభాషలోనే ఉన్నాయి అనే సంగతి మరచిపోవద్దు. అందుచేత ఇది ఉంచండి అని చెప్పడులేదు. కాని ఈ transitory periodలో విద్యావిధానాలు అయితే

నేమి, ప్రభుత్వ కార్యకలాపాలు జరుపుకోవాలని అయితేనేమి, మాతృభాషను ఆ తీరుకు, ఆ స్థాయికి పెంచుకోడానికి కృషిచేసిన తరువాత మాత్రమే ఇది చేయగలమే తప్ప కేవలం ఒక్కరోజున ఈ ఇంగ్లీషు పనికిరాదు అని తీసివేసి, తెలుగులోనే నడుపుకొనడం చేతగాని స్థితిలో ఉంటే, కార్యకలాపాలన్నీ కుంటు పడతాయి. ప్రభుత్వ సౌలభ్యం అంతాకూడా చచ్చిపోతుంది అనే సంగతి మనం గమనించాలి. అందుచేత కేవలం ఇంగ్లీషు భాషపట్ల ఎవరికి వ్యామోహము లేదు అనేసంగతి తమకు మనవిచేస్తున్నాను. రెండవ విషయంకూడా గమనించాలి. తెలుగులిపిలోనే తెలుగు మన మాతృభాషగనుక అది అధికారభాషగా ఉండాలని గోపాలకిష్ణయ్యగారు చెప్పారు. తరువాత రామచంద్రరావుగారు ఇది తెలుగు భాష అయినప్పటికి, తెలుగు లిపికిన్ని, సంస్కృత అక్షరాలకున్ను ఏమీ తేడా లేదు, అందుచేత ఈ తెలుగుభాషకు ఆ లిపి పట్టిస్తే బాగుంటుందని వారు సలహా ఇచ్చినారు. మరి ఈ రకంగా పోయినట్లయితే, ఈ భ్రాంతీయాలు ఇవన్నీకూడా వస్తాయి. నేను ఒక చిన్న ఉదాహరణ మనవిచేస్తున్నాను. ఒకసారి ప్రయాణం చేస్తూఉంటే, రైలుపెట్టెలో ఇద్దరు పండితులు ఒక చిన్నవిషయంగురించి తగాదా పడ్డారు. పోకచెక్కలను కొంతమంది చెక్కలు అంటారు, కొంతమంది వక్కలు అంటారు ఈ వక్కలు అనేది right అని కొందరు, చెక్కలు అనేది right అని కొందరు, ఈ రెండిటియొక్కఅర్థంకూడా ఖండాలని, వ్రక్కలు వక్కలు అయింది, ఉచ్చారణ సౌలభ్యానికి చెక్కఅంటే కూడా ఖండమే. అందువల్ల వక్క అన్నా, చెక్క అన్నా, పోకలోని ముక్క అనే అర్థం. కనుక ఈ రకమైన భ్రాంతీయమైన భేదాభిప్రాయాలు లేకపోలేదు. రెండవది మన యావచ్ఛాఖత దేశము level లో చూచినప్పుడు మనపిల్లలుఅంతా రేపు Competitive examinationsకు I. A. S., I. P. S., I. M. S., మొదలైన పరీక్షలకు కూర్చోవలసి యుంటుంది. ఆలాంటప్పుడు మనవిద్యాసంస్థలలో, Universitiesలో అంతాకూడా తెలుగులోనే జరుపుకొన్నట్లయితే మరి ఈ competitive examinationsలో మనఆంధ్రప్రదేశ్ ఏ స్థానం తీసుకోటానికి సిద్ధంగాఉంటుంది? ఇవన్నీకూడా దృష్టిలోపెట్టుకొని ఆంగ్లభాషను, చేతికర్రను, చేయి ఊతగా పెట్టుకొని నడచినట్లు, కొంతకాలము వరకు అధికారభాషగా పెట్టుకొని, ఈ లోపల మాత్రము తెలుగుకు ఆ స్థాయికి పెంచడానికి కావలసినటువంటి పరిపడజాలము అంతా చేసుకోవడానికి ప్రయత్నంచేయాలి. ఇప్పుడు ఇవిషయంలో చూడండి, కొన్ని High Schoolsలో ఇప్పుడు తెలుగులోనే చెప్పుతున్నారు. Chemistry లో [illegible] తెలుగులో చెప్పాలంటే, కర్బ్వాద్యేయాస్లు జనితం అని సంస్కృతంలో [illegible]

చెప్పవలసియుంటుంది. వ రి, కర్బనాద్వియామ్ల జనితం అనేదానిని సంస్కృతంలో నుంచి derive చేసి, కుర్రవాళ్ళను సర్క్‌స్ చేయించి చెప్పాలి. ఈరకంగా పెట్టిన పదకోశం ఎంతవరకు ఉచితంగా ఉంటుందోకూడ మనంచూడాలి. తెలుగులో ఇంతవరకు పార్టుహోండు ఉందో, లేదో, తెలియదు. ప్రైపురైటర్సు గురించి అప్పుడప్పుడు ప్రస్తావన చేస్తున్నారు. కనుక పరిపాలనాసౌలభ్యం కుంటు పడకుండ చూడాలి. మాతృభాషపట్ల ప్రతివారికి అభిమానం ఉంటుంది. కాని దురభిమానంగా మారిపోకూడదు. ఇప్పుడు ఈ బిల్లును సపోర్టుచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. రాజగోపాలనాయుడు:— అధ్యక్షా! తెలుగుభాషమీద దురభిమానం ఉండనవసరంలేదని స్నేహితులుచెప్పారు. దురభిమానం ఉండనవసరం లేదుగాని neglect మాత్రం చేయకూడదు. ఇప్పటికి ఆంధ్రరాష్ట్రం వచ్చి చాలఏండ్లు అయినప్పటికీ మనభాషను అన్నిరంగాలలో తీసుకురావడానికి తగినంతప్రయత్నం చేయలేదని నా మనవి. ఇన్నిఏండ్లుగా ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు—సాధ్యమైనంతవరకు ప్రయత్నంచేస్తున్నామని, కాని ఆలస్యంఅవుతుందని చెబుతున్నారు. అయితే ఏమి ప్రయత్నంచేశారు, ఎందువల్ల విఫలమయినది?—అనే విషయాన్ని గురించి శాసనసభకు చెప్పితే బాగుండేది. ఇక్కడ తెలుగులో మాట్లాడడమువల్ల ఎంత సులభముగా ఇతరులు అర్థముచేసుకొంటున్నారో తెలుసు. అదే విధంగా శాసనాలన్నీ తెలుగులోఇచ్చేటట్లయితే చాలా సులభముగాఉంటుంది. పారిభాషిక పదకోశాన్ని ఇంతకుముందు వున్న అధ్యక్షులు ఎంతో కష్టపడి తయారుచేయించినారు, అది ఉండటంవల్ల చాలా సులభముగా శాసనాలన్ని తెలుగులోకి తర్జుమాచేయడానికి వీలున్నది న్యాయశాస్త్రమునకు సంబంధించిన అన్ని పదాలు అందులోఉన్నవి. వెతుక్కోనక్కరలేదు. తెలుగులో శాసనాలుఇస్తే సులభముగా ఉంటుంది. కొన్ని ఇస్తున్నారు. కొన్ని ప్రకటనలు కొన్ని అనుజ్ఞలు తెలుగులో ఇవ్వడములేదు. అందువల్ల ఇక్కడ చర్చల్లో చక్కగా పాల్గొనుటకు వీలులేకుండా ఉన్నది. ఇక్కడ ప్యాసుచేసే శాసనాలను అర్థముచేసుకోకుండా చర్చించుట కష్టసాధ్యము. తెలుగులో చర్చలు సక్రమంగా జరిగి అందరు శాసనాలను అర్థంచేసుకొని లోసుగులు విమ్శాలించేందుకు ప్రయత్నించేందుకు వీలుగా ఇక్కడ అంతా తెలుగులో జరగాలి. అలాగే రాష్ట్రం మొత్తంమీద ప్రభుత్వంతో జరిగే ఉత్తరప్రత్యుత్తరాలు తెలుగులో జరిగితే చాలా సులభంగా ఉంటుంది తెలుగు ప్రైపురైటరు లేదంటున్నారు. దానినిగురించి చాలా ఏండ్లుగా ప్రయత్నము చేస్తున్నారు. అది ఎందువల్ల సాధ్యంకాలేదు? ప్రైపురైటర్సు ఉంటే సులభముగా

ఉత్తరప్రత్యుత్తరాలు జరుపవచ్చును. తెలుగు అధికారభాషగా చేయడానికి అన్నిరంగాలలో వ్యాప్తిచేయడానికి కార్యాలయాలలో ఉత్తరప్రత్యుత్తరాలు తెలుగులో నడపడానికి కావలసిన ప్రాథమిక అవసరాలు ఏమిటి అనేది ఇంతవరకు ప్రభుత్వంగుర్తించలేదు. అలాగుర్తిస్తే, ఏర్పాటుచేయడానికి ఎప్పుడో ప్రయత్నం చేసిఉండేది. ఇంత ఆలస్యం అయి ఉండేదికాదు. సమయం ఇవ్వండి, తప్పని సరిగా చేస్తాము అని ప్రభుత్వం చెప్పవచ్చును. దానికి హామీఏమిటి, ఇంతకు ముందు ఎన్నిసార్లో ఈ శాసనసభకు హామీలు ఇచ్చారు. అవి ప్రభుత్వం నెరవేర్చ డానికి తగినశ్రద్ధ తీసుకోలేదు. అందువల్ల ఇంకా కొంతకాలం ఈ అధికారభాష ఇంగ్లీషులో ఉండాలనుట ఎందుకోసమో చెప్పాల్సిఉన్నది. ఎన్నిదినాల్లో ఎన్ని మాసాల్లో వీటినన్నింటిని సమకూర్చుకోగలరు? అధికారభాషగా తెలుగును చేయ డానికి పూనుకోగలరు? — అనేది స్పష్టంగా సభకు హామీఇస్తే ఆలోచించవచ్చును. ఇకముందు జాప్యము చేయము అని ప్రభుత్వము చెప్పడములేదు. చెప్పినప్పటికి అలా జరుగుతుందని అనుకొనుటకు కావలసిన ప్రయత్నంచేయుటలేదు. ఖచ్చితమైన హామీ ఇస్తే ఏదైనా ఆలోచించటానికి వీలుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు :— అధ్యక్షా! ఆంధ్రప్రదేశ్ వచ్చినతర్వాత తెలుగు భాషయొక్క ప్రాశస్త్యముగాని లేక ఉర్దూభాషా ప్రాశస్త్యముగాని చెప్పవలసిన అవసరము కనిపించదు. బహు తక్కువకాలంలో పరిపాలనకు సంబంధించినంత వరకుగాని లేక విశ్వవిద్యాలయములో భాషకు సంబంధించినంతవరకుగాని ఇక్కడ ఉర్దూ చాలా ఎక్కువగా అభివృద్ధిచెంది సర్వతోముఖంగా ఉన్నట్లు కనిపించిందితప్ప ఇంతకాలంగా తెలుగుగురించి చెబుతున్నప్పటికి దానిఅవశ్యకతను గురించి విన్నవించినప్పటికి తగిన శ్రద్ధ తీసుకుంటున్నట్లు కనపడదు. ప్రత్యేకంగా ఎవరు ఏ భాషనుగురించి—తమిళంగాని, ఇంగ్లీషుగాని, ఉర్దూగాని, మరాఠీగాని ఏ భాషాద్వేషి అవసరం లేదుగాని తన మాతృభాషమీదమాత్రం అభిమానం పట్టుదలకలిగి ఉండితీరాలి. ముఖ్యముగా ఈనాటి ప్రభుత్వం ఎక్కువ బాధ్యత వహించవలసిన అవసరంపడ్డది. ఈమధ్యమనకు ఇక్కడ రెండుబిల్లువచ్చాయి. ముఖ్యంగా పంచాయితీలబిల్లు మున్సిపాలిటీలబిల్లు చూచినప్పుడు పంచాయితీలకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా ఎక్కువమంది ప్రజానీకానికి సంబంధించిన బిల్లు అది తెలుగులో కనబడలేదు కాని తక్కువ జనాభాకు సంబంధించినటువంటి మున్సిపాలిటీస్ బిల్లుకు వెనువెంటనే తెలుగుప్రతి ఇవ్వడము, ఆ తెలుగుకూడ సరళముగా ఉండటం ముదావహమైన విషయం. ఇదివరలో ఇచ్చినట్లు కాకుండా రాజ్యాంగ చట్టం తెలుగులోకి అనువదించారు. ఆ తెలుగు ఎవరికి అర్థమో అర్థంకాదో

తెలియదు. అర్థముకాని తెలుగు ఆయోమయమైన తెలుగు వాడియున్నారు. ఈ మున్సిపాలిటీను బిల్లులోమాత్రము సరళమైన తెలుగుభాషలో తయారుచేశారు. ఇంకా కొంత సంస్కరించవలసి యున్నది. ఈ బిల్లులకు సంబంధించి ప్రభుత్వ వ్యవహారాలకు సంబంధించి ప్రత్యేకమైన కృషిలేకపోతే ముందుకువెళ్ళటం కష్టం. లేకపోతే ఎంతకాలం ఇంగ్లీషును పొడిగిస్తూ ఈ అగచాట్లకు గురిఅగుతాము? ఈ శ్రద్ధ simultaneousగా లేకపోతే ప్రభుత్వ వ్యవహారాలలో తెలుగుభాషను ప్రవేశపెట్టే ప్రయత్నాలు కుంటుపడుతాయి. ఎప్పటికప్పుడు టైపురైటర్సు గురించి చెబుతునే ఉన్నారు—సరైన కీబోర్డు సృష్టించటం జరుగలేదని; అనుభవం రాలేదని, ఇంకా పరిశీలన కాలేదని చెబుతున్నారు. మనము ఎంతవరకు కృషి చేశామో ఇతరరాష్ట్రాలతో పోల్చిచూస్తే మనకుఎంతవయస్సు ఉన్నదోమద్రాసుకు అంతే ఉన్నది. వారు తమిళభాషయందు ప్రత్యేకశ్రద్ధతో కృషిచేసి ప్రచురించినే గ్రంథాలుచూస్తే మనకన్న చాలా మెరుగుగా ఉన్నారని చెప్పక తప్పదు. ప్రక్క రాష్ట్రాలతో పోల్చిచూచుకొంటే మనము వెనకబడిఉన్నాము. ఇది మనలో ఉన్న ఉపేక్షతప్ప ఇంకోకటికాదు, భాషకు సంబంధించి ఇటువంటి బిల్లులు వచ్చినప్పుడు తమ శ్రద్ధ ఆవ్యాయత ప్రకటించటంతోపాటు తగుచర్యలు వెంటనే తీసుకొనకపోతే చిక్కులువస్తాయి. పరిపాలనకు సంబంధించి ఒక పదకోశం ప్రచురించారు, ఇంకా అంతకంటె సమగ్రమైనది రావాలి. మనకు ఎకాడమీలు కూడ ఉన్నవి. కొన్ని గ్రంథాల రచన వారికి అప్పగించవచ్చును. పలుగురు వాలుగురకాల గ్రంథాలు చేసుకొన్నట్లయితే, కొద్దికాలంలోనే ఇంగ్లీషును వదలివేసి. దానిస్థానంలో అఫీషియల్ లాంగ్వేజ్‌గా తెలుగును గుర్తించి ముందుకు పోవటానికి వీలవుతుంది. కాబట్టి ప్రభుత్వం కేవలం వాగ్దానం చేసినంతమాత్రమున చాలదనీ, ఆ విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని, ఇతర రాష్ట్రాలకంటె మనం ఒకఅడుగు ముందుకు వేయాలనే పట్టుదల చూపించాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ పిల్లలమర్రి వేంకటేశ్వర్లు :— అధ్యక్షా, అధికారభాషగా ఇంగ్లీషును మరికొంతకాలం ఉపయోగించాలనే ఉద్దేశ్యంతో ఇవాళ యీబిల్లు తీసుకువచ్చారు. ఇంగ్లీషు అధికారభాషగా ఎంతకాలం ఉపయోగించబడుతుందో అది యీ బిల్లులో ఎక్కడా ఉదహరించలేదు. మన భారతదేశం ఉన్నంతవరకు ఇంగ్లీషు ఉంటుందా? లేక ఇంగ్లీషు స్థానంలో మన జాతీయభాష వీటన్నో ప్రవేశపెట్టబడుతుందా?— అనేదానికి యీ బిల్లులో ఏ రకమైన సమాధానం లేదు. ఖచ్చితంగా ఇన్ని సంవత్సరాలలో మన జాతీయభాషను హిందీనిగాని, హిందూస్థానీనిగాని అఫీషి

యల్ లాంగ్వేజ్‌గా ప్రవేశపెట్టి, ఇంగ్లీషులాంగ్వేజ్‌ను భారతదేశంలో ఆఫీషియల్ లాంగ్వేజ్‌గా లేకుండా చేస్తామని కేంద్రప్రభుత్వంగాని, రాష్ట్రప్రభుత్వంగాని హామీ ఇస్తున్నట్లు మనకు ఎక్కడా కనుపించటంలేదు. ఇంగ్లీషు లాంగ్వేజ్ అఫీషియల్ లాంగ్వేజ్ కాకుండా ఉండవలసిన అవసరం ఉన్నదా, లేదా, అనేదానిమీద ప్రభుత్వానికి ఏమైనా అనుమానము ఉన్నదేమో తెలియదుగాని, మేముమాత్రం ఎప్పటికైనాసరే భారతదేశంలో ఇంగ్లీషుభాష అఫీషియల్ లాంగ్వేజ్‌గా లేకుండా పోవలసిన అవసరం ఉన్నదని గట్టిగా అనుకొంటున్నాము. ఆయితే ఇంగ్లీషుభాష యొక్క గొప్పతనంగురించి తక్కువ అంచనా వేయడంకాదు. ఈనాడు చాలా భాషలు గొప్పభాషలుగా తయారై ఉన్నవి. ఇదివరకు సైంటిఫిక్ డెవలప్‌మెంట్ అంతా పాశ్చాత్యదేశాలలో ఉండటంవల్ల, యీ ఇంగ్లీషుభాషకు ప్రాముఖ్యత వచ్చింది. కాని, యీనాడు సైంటిఫిక్ డెవలప్‌మెంట్ ఇంగ్లండ్‌నుండి షిఫ్ట్ అయి రష్యాకు వచ్చింది. కాబట్టి ఇంగ్లీషుభాషయొక్క ప్రాముఖ్యతకూడ దానివినిబట్టి తగ్గుతుందనే విషయం దృష్టిలోపెట్టుకోవాలి. అందువల్లనే కేంద్రంలో రష్యాభాషకూడ నేర్చుకోవలసిన అవసరం గుర్తించి, దానినికూడ నేర్పటానికి పూనుకొంటున్నారు. ఇంగ్లీషుభాష అవసరం అయినంతవరకు నేర్చుకోవలసినదే. నేర్చుకొంటాము కాని, దానిని అఫీషియల్ లాంగ్వేజ్‌గా చేసుకోవటము చాలా భయంకరదృష్టకరమైన విషయము. అది 15 సంవత్సరాలతో అయిపోతుందనే ఆశతో కాన్‌స్టిట్యూషన్‌లో ఆ విధంగా వ్రాశారు. ఇప్పుడు దానిని ఇంతవరకు ఉన్నము అమలుజరపలేకపోయాము. అందుకు అనుగుణ్యమైన పరిస్థితులు కల్పించటములో రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వం పూర్తిగా విఫలము అయినవి. ఇప్పుడు—15 సంవత్సరాల తర్వాతకూడ ఇంగ్లీషును అఫీషియల్ లాంగ్వేజ్‌గా మనం తీసుకొస్తూ, అది ఎప్పటివరకో—ఒక డేట్ కూడ ఫిక్స్ చేసుకోలేని పరిస్థితిలోకి రావటం దురదృష్టకరమైన విషయము. అందుకు కొన్ని రాష్ట్రాలలో ఉన్న పరిస్థితులుకూడ కారణం కావచ్చును. కొన్ని రాష్ట్రాలలో హిందీభాషకు పూర్తిగా వ్యతిరేకత ఉండవచ్చును. కాని, దాని స్థానంలో జాతీయభాషలను అభివృద్ధి చేయకపోవటము ప్రధానమైన కారణము. మాతృభాషలను అభివృద్ధిచేసి, వాటికికూడ ఎక్కువ ప్రాముఖ్యత ఇచ్చినట్లయితే, యీ రోజున ఇంగ్లీషుభాషమీద అంత వ్యామోహము ఉండేదికాదు. ఇంగ్లీషుభాష [illegible] ఉండటానికి ఇంకో కారణంకూడ ఉంది. మన విద్యావేత్తలు ఇంగ్లీషుభాషమీద ఎక్కువ వ్యామోహము కల్పించినట్లుంటున్నారు కానట్లయితే విద్యార్థులు [illegible] ఇంగ్లీషుభాషద్వారా [illegible] మన జాతీయభాషల [illegible]

ఎక్కువ ప్రాముఖ్యత ఇచ్చి ఆలోచించటం జరగలేదు. ఈరోజున ఏ విద్యావేత్త అయినాసరే, ఇంగ్లీషును ఏవిధంగా అట్టేపెట్టాలని మాట్లాడుతారేగాని, దాని స్థానంలో మన జాతీయభాషలను ఎట్లా అభివృద్ధి చేయాలనే దానిని గురించి ఆలోచించటం కూడ జరగలేదు ఇంగ్లీషుభాషలో కాకపోతే, సైంటిఫిక్ సబ్‌జక్ట్స్, ఇంజనీరింగ్ మెడికల్ సబ్‌జక్ట్స్ బోధించటం చాలా కష్టమని చెప్పే వాదనకూడ లేకపోలేదు. ఉస్మానియా యూనివర్సిటీలో యీ సబ్‌జక్ట్స్ అన్నీ ఉర్దూలో చెప్పటానికి ప్రయత్నం చేశారు. జయప్రదంగా చెప్పిఉంటారని నా ఉద్దేశ్యము. మిగతా దేశాలలో వారు తమ మాతృ భాషలో యీ సైంటిఫిక్ సబ్‌జక్ట్స్ డెవలప్ చేసుకోవటం జరిగింది ఒక భాష డెవలప్ కావాలంటే, ఇతర భాషల పదాలు అందులోకి తీసుకొన్నప్పుడే అది సాధ్యం అవుతుంది. మన మాతృభాషలో విద్యాబోధన జరిగినపుడు, ఇంగ్లీషుభాషలో ఉన్న పదాలను కాపీ చేసుకొన్నంత మాత్రమున ఏమీ నష్టములేదు. ఇంగ్లీషు భాషలో ఇతర భాషల పదాలు అనేకం వచ్చి ఉన్నట్లు, మన తెలుగు భాషలో ఇతర భాషలో ఉన్న పదాలు, ఇంగ్లీషు భాషలో ఉన్న పదాలు తీసుకొన్నంత మాత్రమున మునిగిపోయేదిలేదు. ఆ విధంగా తీసుకొంటే, దానిని డెవలప్ చేయటానికి అవకాశం ఉంటుంది. కాని, దురదృష్టకరమైన విషయం ఏమంటే, ఇప్పటివరకు మన యూనివర్శిటీ ఎడ్యుకేషన్‌లో మాతృభాషలో విద్యబోధించాలి అనే విషయం మన విద్యావేత్తలు అంగీకరించటంలేదు. యూనివర్శిటీస్ అటానమస్ బాడీస్; వారి ఇష్టంవచ్చినట్లు అవి చేయవలసినదే, అని సమాధానం చెబుతున్నారు. యూనివర్శిటీస్ యొక్క పాలసీలు నిర్ణయించేది, స్టేటు లెజిస్లేచర్ అనే సత్యాన్ని కేబినెట్ ప్రభుత్వం మరచిపోతున్నదనే విషయం మీ దృష్టికి తెస్తున్నాను. ఈనాడు బోధనాభాష యూనివర్శిటీలలో ఏది ఉండాలి అన్నది నిర్ణయించేది యూనివర్శిటీకాదు. అది నిర్ణయించవలసిన బాధ్యత మన స్టేటు మన లెజిస్లేచర్‌పైన ఉన్నది. అది మన లెజిస్లేచర్ నిర్ణయించవలసిఉన్నది. ఇప్పటికీ యీ యూనివర్శిటీలో బోధనా భాషగా మాతృభాషను ప్రవేశపెట్టకపోవటం విచారకరము. ఇప్పటివరకు ఎస్. ఎస్. ఎల్. సి. వరకు బోధనా భాష తెలుగు ఉండగా, ఇప్పుడు ఇంకోవేపు వచ్చి "ఇంగ్లీషుభాషకు ప్రాధాన్యత తగ్గిపోతున్నది; దాని ప్రాధాన్యత పెంచు చేయాలంటే మళ్లీ ప్రిలిమినరీ క్లాసెస్ మూడవతర గతినుండి ఇంగ్లీషుభాష బోధించాలి" అనే సూత్రానికి వచ్చారు. మనదేశంలో ఇంగ్లీషుభాష శాశ్వతంగా ఉండే పద్ధతులు ఆలోచిస్తున్నట్లు అగుపడుతున్నది. అంతే గాని, హిందీని ఎట్లా డెవలప్ చేయాలి, హిందీమీద ఉన్న వ్యతిరేకతను ఎట్లా

తగ్గించాలి, ఎట్లా పాప్యులర్ చేయాలి, అనే అంశము లేవీ ఎడ్యుకేషన్ మినిస్టర్ స్పీచ్‌లోగాని, గవర్నర్ ఉపన్యాసంలోగాని ప్రస్తావించిన పాపాన పోవటంలేదు. ప్రభుత్వం చేసే ఏ పాలసీ స్టేటుమెంట్‌లోను యీ విషయం ప్రస్తావించిన పాపాన పోవటంలేదు. ఒక నేషనల్ లాంగ్వేజ్‌ను డెవలప్ చేయాలనే కుతూహలం లేకుండా ఏదో ఉన్నటువంటి భాషను అట్లాగే ఉంచి, సర్దుకుపోదాములే అనే ధోరణిలో వ్యవహరించటంవల్లనే యీనాడు పరిస్థితి ఇట్లా ఉంది. మన మాతృ భాషను మన స్టేట్ లాంగ్వేజ్‌గా చేయటానికి ఏది అటంకం వస్తున్నదో నాకు తెలియకుండా ఉంది. మద్రాసురాష్ట్రములో తమిళమును స్టేటు లాంగ్వేజ్‌గా చేసుకొన్నారు. ఇక్కడేదో టెక్నికల్ కారణాలు అడ్డువస్తున్నాయని చెప్పటం పొరపాటు. మనకు టైప్‌రైటర్స్ లేవని చెబితే అది చాలా పొరపాటు అవుతుంది. ముందు మనం ఉన్న టైప్‌రైటర్స్ తీసుకువచ్చి ఉపయోగించుకొంటే, తర్వాత వాటిని ఎట్లా మెరుగుపర్చాలో ఆలోచించి, టెక్నికల్ పర్‌ఫెక్షన్ తీసుకురావటానికి ప్రయత్నించవచ్చును. అంతేగాని, ఒకేసారి టెక్నికల్ పర్‌ఫెక్షన్ వచ్చిన టైప్‌రైటర్ కావాలంటే ఎప్పటికీ రానేరాదు. ఈతవస్తేగాని నీళ్లలో నేను దిగను అని చెబితే ఎట్లా ఉంటుందో, ఇదికూడా అట్లాగే ఉంటుంది. మొట్టమొదట దిగి, మొట్టమొదట టెక్నికల్ ఇంపర్‌ఫెక్ట్ స్థితిలో ఉన్నప్పటికీ, తర్వాత పర్‌ఫెక్షన్ తీసుకురావటానికి ప్రయత్నం చేయాలిగాని, ఏ టైప్‌రైటర్స్ లేవనే కారణంచెప్పి, తెలుగు భాషను స్టేటు లాంగ్వేజ్‌గా తీసుకురాకపోవటం విచారకరము ఇప్పుడు జిల్లాపరిషత్ లెవెల్‌లో తెలుగు చెబుతారేగాని, ప్రక్కన ఉన్న ఇంగ్లీషు అట్లాగే వ్రాస్తారు. దానివల్ల దండుగ జరుగుతున్నది. ఈ రోజు జిల్లా పరిషత్ లెవల్‌వరకు అయినా ఇంగ్లీషుభాష వాడనక్కరలేదని శాసనం చేశారా అంటే లేదు. ఇవాళిటి పరిస్థితి చూచినట్లయితే ఇంగ్లీషుభాష ప్రాముఖ్యత తగ్గించటానికి అవసరమైన చర్యలు యీ ప్రభుత్వం ఇంతవరకు తీసుకోలేదనే విషయం మనకు స్పష్టంగా కనబడుతున్నది. మన రాష్ట్ర శాసనసభలో కూడా చూస్తున్నాము. ప్రతి బిల్లు ముందు ఇంగ్లీషులో ప్రవేశపెడితేనే అది అఫీషియల్ అవుతుంది. అది రికగ్నయిజ్ చేసినట్లు అవుతుంది. ఎందువల్ల అది జరగాలో వారికి బోధపడటంలేదు. తెలుగుభాష వచ్చిన జడ్జెస్ ఉన్నారు. వారికి తెలుగుభాష మెలకువలు తెలిసేఉంటాయి.

అటువంటప్పుడు బిల్స్ తెలుగుభాషలో ఉండాలని చెప్పటం అంత సమంజసంగా లేదు. తెలుగుభాషలో అన్ని వ్యవహారాలు చేయించటానికి ప్రయత్నం చేయాలి. రీజనల్ లాంగ్వేజ్‌ను ఎప్పుడైతే డెవలప్ చేస్తామో అప్పుడు

జాతీయభాష అయిన హిందీమీద ఉన్న వ్యతిరేకతకూడ తగ్గుతుంది. సర్వీసెస్‌లో కూడ రాష్ట్రాలకు ఇన్నికోటా నిర్ణయంచేసి, ప్రతిరాష్ట్రానికి ఆల్ ఇండియా సర్వీసెస్‌లో యీ కోటా ఉన్నదని ఫిక్స్ చేసినట్లయితే యీ సర్వీసెస్ తగాదా కూడా ఉండదు, హిందీఎడల వ్యతిరేకతకు కారణం, సర్వీసెస్ నుండి వచ్చిన వ్యతిరేకత తప్ప మరొకటిలేదు. మామూలు ప్రజానీకం ఇంగ్లీషుభాష కావాలని చెప్పే పద్ధతిలో ఉండరు. సర్వీసెస్‌లో ఉండేవారికి తెలుగుభాష ఎక్కువ రాకపోవటంవల్ల, హిందీరానివారు ఎక్కువమంది ఉండటంవల్ల ఇంగ్లీషులేకపోతే, తమ ఉద్యోగం ఏమవుతుందనే భయంతో ఇంగ్లీషుభాష ఉండాలనే వాదం తీసుకు రాబడిందితప్ప మరొకటిలేదు. కాబట్టి ఉద్యోగాలలో రాష్ట్రాలకు ఇంత పర్సంటేజ్ అని ఫిక్స్ చేసినట్లయితే హిందీ మీద ఉన్న వ్యతిరేకతకూడ తగ్గటానికి అవకాశం ఉన్నది. మన నేషనల్ లాంగ్వేజ్, మన స్టేట్ లాంగ్వేజ్ ఇది. ఇది ఇన్ని పంవత్సరాలలో తీసుకురావటానికి అవకాశం ఉన్నది అని చెప్పే స్థితిలో ప్రభుత్వం లేకపోతే, శాశ్వతంగా మనకు యీ భాషాదాస్యం తప్పదేమోనని అనిపిస్తున్నది. ఫారెన్ లాంగ్వేజ్ అఫిషియల్ లాంగ్వేజ్‌గా గుర్తించిన దేశం మరొకటిలేదు. ఆ దురదృష్టం మన భారతదేశానికి పట్టటం చాలా అన్యాయం. మనం వెంటనే స్టేట్ లాంగ్వేజ్‌గా తెలుగుభాషను ప్రకటించి, మన ప్రభుత్వ వ్యవహారాలు, కోర్టు వ్యవహారాలు అన్నీ తెలుగులో అమలుజరిగేటట్లు చూడాలి. తెలుగుభాషరాని ఉద్యోగులను — వారు ఎందుకు ఉపయోగపడతారో, అందుకు ఉపయోగించుకోవచ్చును. ఇకముందు వచ్చే జనరేషన్ తెలుగుభాషతో ప్రావీణ్యం సంపాదించిన జనరేషన్ వస్తుంది. ప్రభుత్వం వెంటనే యీ పని చేయకపోతే తెలుగుభాష పూర్తిగా నష్టమై పోతుందనే భయంకూడ నాకు ఉంది.

Scientific subjet లో చూచుకున్నా Court language లో చూచుకున్నా diplomatic language గా develop చేసుకున్నప్పుడే State language గా recognise చేసి develop చేసినప్పుడే అది సాధ్యపడుతుంది గాని లేకపోతే సాధ్యపడదు అనే సత్యాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను, అందువల్ల మొట్టమొదటగా ఈ బిల్లు ప్రవేశపెట్టక పూర్వం తెలుగును State language గా తీసుకువచ్చి ప్రవేశపెడితే చాలా బాగా ఉండేది. దానితోపాటు national language మీద కూడ, ఒక దృక్పథం ఇది ఈ పద్ధతిలో చేయబోతున్నాము అని ఈ నాటికి కేంద్ర ప్రభుత్వం అయినా సరే ప్రకటించి ఉండాల్సినది. ఇంతవరకు చేయకపోవడం చాలా పొరపాటు. Official language గా ఇంగ్లీషును తీసి

ఎక్కువకాలం గుర్తించడం అనేది చాల పొరపాటు అవుతుంది ఈ నాడు ప్రజానీకానికి ఇంగ్లీషు మీద వ్యామోహం ఉన్నదని అనుకుంటే పొరపాటు ఎవరోకొద్ది మంది విద్యావేత్తలు అను కొనేటటువంటి వారి training అదంతా ఇంగ్లీషులోనే ఉండడంవల్ల వచ్చినటువంటి దురదృష్టంతప్ప మరేమీ కాదు. వారు ఎప్పుడూ కూడ వ్యతిరేకిస్తూనే ఉంటారు, ఈ రోజున నేను ఒక ప్రశ్న అడుగుతున్నాను. యూనివర్శిటీలకు వదలివేసేటట్లయితే teaching language మాతృభాష అని అంగీకరించడానికి యిప్పటికి కాదు ఎప్పటికైనా అంగీకరిస్తారా అని నేను అడుగుతున్నాను. ఏ ఒక్కరుకూడ అంగీకరించడానికి సిద్ధంగా లేరు. అట్లా అంగీకరించేటట్లయితే ఈ నాడు ఉన్న ప్రాముఖ్యత యింగ్లీషు పండితులకు కాకుండా తెలుగుపండితులకు వస్తుందనే భయం, భీతి వాళ్లల్లో ఉండబట్టే వాళ్ళు అంగీకరించకుండా ఉన్నారు. మన language ను మన state policiesను నిర్ణయం చేయవలసింది శాసనసభ కనుక మన official language తెలుగు. మాతృభాష అని ప్రకటించాల్సిన అవసరం ఉన్నది ప్రకటించిన తరువాత ఇంగ్లీషుభాషగురించి ఆలోచించవచ్చు. ఈ నాడు ఉండేటటువంటి పరిస్థితులలో ఇంగ్లీషుభాష official language గా కొంతకాలం ఉండవచ్చు అయితే మనం దీనినుంచి బైటపడడానికి తీసుకునే పద్ధతులు ఏమైనా ఉన్నాయా, అంటే ఏ పద్ధతికూడ యింతవరకు అవుపడడంలేదు. ఏమి చేస్తున్నారోకూడ మనకు తెలియడంలేదు. ఇంకా deviation ఏమి వచ్చినది అంటే English standards పడిపోతున్నాయి. ఇంకా ఎక్కువగా అభివృద్ధి చేయాలనే ధోరణే అవుపడుతున్నది గాని జాతీయభాష, తెలుగుభాష develop చేయాలి. తెలుగు standard అసలులేకుండానే పోయిందనే విచారం గాని బాధగాని మంత్రివర్గానికి లేకుండా ఉండడం చాల హాస్యాస్పదంగా ఉన్నది. ఈ రోజున ప్రధానంగా చూడవలసింది, మన భాషను develop చేసుకోడానికి ఏ ఏ steps తీసుకోవాలి అనేది English standards పడిపోతే దిగులుపడవలసినది ఏమీ లేదని నా యొక్క అభిప్రాయం Standards పడిపోయినప్పటికి technical పదములు తీసుకొనే దానిలో ఏమీ ఇబ్బంది ఉండదు. అది తీసుకోవచ్చు. మన భాషలో వాటిని కలుపుకోవచ్చు. ఆ రకంగా మన regional languages లోనే ఈ రోజున విద్యాప్రబోధం చేయాల్సిన అవసరం ఉన్నది అందువల్ల ప్రప్రథమంగా Universities అన్నిటిలో teaching language మాతృభాష, regional language అనేది తీసుకువచ్చి policy గా ప్రవేశపెట్టి తీర్మానంచేసి University stages గా ఆమలు జరిపించేటట్లు చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉన్నదని విజ్ఞప్తి చేస్తున్నాను. అదిలేకపోయినట్లయితే ఎప్పటికీకూడ [illegible]

develop కాదు. మనం దీనిలోనే యిట్లాగే ఉండిపోతాము అందువల్ల ప్రభుత్వం అవలంబిస్తుండే భాషావిధానం సక్రమంగా లేదనేది మనకు స్పష్టంగా బోధపడుతున్నది. 15 సంవత్సరాలు అయినప్పటికీ మన State language తెలుగు పెట్టుకొనడంచేత కాకపోయింది. అంటే ఇది ఏమిసమర్థమైన పాలనో, మాతృభాషయందు యింత అభిమానం ఎందువల్ల లేకుండాపోయిందో నాకు ఏమీ అర్థంకాకుండా ఉన్నది. వెంటనే state language గా తెలుగు ప్రకటించడం దానితోపాటు national language కూడ ప్రబోధం చేసి భాగా వ్యాప్తిలోకి తీసుకువచ్చి high schools అన్నిటిలో దానియొక్క standards పెంచడానికి ప్రయత్నంచేసి, Universities లోకి తీసుకువెళ్ళి ఎక్కువగా ప్రజల మధ్యకు పోయేటట్లు చేయాలి. National language కూడ ఒకటి ఏర్పాటు చేసుకోవలసిన అవసరం ఉన్నదని అంగీకరిస్తూన్నాను. శాశ్వతంగా ఇంగ్లీషు official language గా ఉండటం అనే దానిని పూర్తిగా వ్యతిరేకించాల్సిఉనంది. ఎప్పటికైనా ఈ పరిస్థితులను అంతంచేసి మన జాతీయభాష, మన State language regional languages వీటిని develop చేయాలని కోరుతూ యింతటితో శలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. ఎ నరసింహారావు:—అధ్యక్షా, 10 మంది గౌరవసభ్యులు మాట్లాడినారు. వారి ఉపన్యాసాలు, వారు చెప్పిన విషయాలు అన్నీ ఉపయుక్తంగా ఉన్నవి. అనేక విషయాలతో ప్రభుత్వంఏకీభవిస్తున్నది. అందులో ఎలాంటిసందేహం లేదు. కాని ఒకమాటమాత్రం చెప్పవలసి వస్తున్నది. వారిఉపన్యాసాలకుఈబిల్లుకు అస్సే సంబంధంలేదేమోనని అనుకోవలసి వస్తున్నది. తెలుగుభాషమీద ఉన్నటువంటి అభిమానాన్నిగురించి, Article 345 కింద తెలుగును official languageగా declare చేయవలసియున్నది. దానికి కావలసిన శాసనం తేవలసిందని వారు చెప్పిన సూచనగురించి ఎవరికి ఏమీ అభిప్రాయభేదంఉండదు, question of time తప్ప. కాని ఇంగ్లీషును ఒక ప్రత్యేక పరిస్థితిలో ఈనాడు 1965 తరువాతకూడ continue చేయడం అవసరం అయింది. అది చేయకపోతే ఒక చిక్కు మన legislationలో వచ్చేటట్లు ఉన్నదని సభవారి దృష్టికి తెస్తున్నాను మిత్రులు గోపాలకృష్ణయ్యగారు కూడ ఇంగ్లీషుయొక్క continuanceను అస్సే object చేయలేదు. తెలుగునుగురించి వాళ్ళు చెప్పినదంతా చెప్పారు. తక్కినవారు చెప్పారు. దానితో ఏకీభవిస్తున్నాను. కాని ఇంగ్లీషును ఈనాటితో forthwith ఆపివేయాల్సినదనిగాని, ఇంగ్లీషు అవసరం లేదనిగాని వారు చెప్పలేదు. వారి సవరణలోకూడ స్పష్టంగా ఉన్నది. తెలుగుతోపాటు ఇంగ్లీషుకూడ ఉండవచ్చుననే మాట వారు ఒప్పుకున్నారు.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు :— నా సవరణలో అలాలేదు.

శ్రీ వి. వి. నరసింహారావు:—గోపాలకృష్ణయ్యగారి amendment గురించి చెపుతున్నాను. ఈ Houseలో ఒక opinion ఏమిటంటే ఇంగ్లీషును continue చేయడం అనేది ఖచ్చితంగా మేము వ్యతిరేకిస్తున్నామని అందరూ ఏకగ్రీవంగా అనేమాట కాదు. కాని తెలుగు ఎందుకు తేవడంలేదు. తెలుగును తేవాలి, ఎందుకు ఆలస్యం అవుతున్నది. ఇన్నిసార్లు వాగ్దానంచేసి యింతవరకు ఎందుకు తేలేదు అని ప్రశ్నపరంపరలు కురిపించడం జరిగిందిగాని, Subject matter of the Bill ఏదైతే ఉన్నదో దానినిగురించి ఖచ్చితమైన వ్యతిరేక అభిప్రాయంగాని final opposition గాని ఉన్నదని అనడానికి అవకాశంలేదులని మనవిచేస్తున్నాను. చాల విచిత్రమైన చిక్కు ఈనాడు సంభవించే అవకాశం ఉన్నది 210 Article చదివినట్లయితే ఆ చిక్కు ఏదో బోధపడుతుంది.

"Notwithstanding anything in Part XVII, but subject to the provisions of Article 348, business in the Legislature of a State shall be transacted in the official language or languages of the State or in Hindi or in English : .....

Unless the Legislature of the State by law otherwise provides this article shall after the expiration of a period of 15 years from the commencement of this Constitution, have effect as if the words "or in English" were omitted therefrom." తరువాతనే అందులో రెండవ clauseలో చెప్పారు. ఈ రెండింటి పరిణామం ఏమిటంటే 1965 జనవరి 25తరువాత, ఈశాసనం మనంయిప్పుడుచేయకపోతే కేవలం ఒక హిందీలోమాత్రమే business transact చేయడానికి అవకాశం ఉంటుంది. ఎందువల్లనంటే official language ఫలానా అని మనం యింతవరకు declare చేయలేదు. దానికి శాసనం తీసుకురాలేదు. 1965 జనవరి తరువాత ఇంగ్లీషు ఏ purposeకు వాడడానికి వీలులేదు అనే పరిణామం ఏదైతే రాబోతున్నదో ఆ పరిణామాన్ని ఎదుర్కోడానికి, దానిని obviate చేయడానికి ఈ బిల్లు ఉద్దేశింప బడిందని మనవిచేస్తున్నాను 348 కూడ యిక్కడ Over ridingగా పెట్టారు.

"Subject to the provisions of Article 348..."

348లో ఏమిచెప్పారు అంటే Legislation, Bills మొదలైనవన్నీ ఇంగ్లీషులోనే ఉండాలి అన్నారు 1965తరువాత వీళ్ళు legislation మొదలైనవన్నీ ఇంగ్లీషులో ఉంటూ, మన businessమాత్రం ఇంగ్లీషులోగాని, తెలుగులోగాని

languageలో గాని transact చేయడానికి వీలులేకుండా హిందీలో చేయవలసి వస్తుందనే ఒక anamolous situation arise అవుతుంది కాబట్టి దానిని meet చేయడానికి యిది ఉద్దేశించబడిందని మనవిచేస్తున్నాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— 348లో 2వ sub-clauseకూడ చదివితే చానికి మనకు అధికారం ఉన్నది. అదిచేస్తే ఈ చిక్కు రాదు. తెలుగు language declare చేస్తే మనకు ఏమి చిక్కురాదు.

శ్రీ వి.వి నరసింహారావు:— అది నేమ చెపుతూనేఉన్నాను. 345 Article ప్రకారం తెలుగు official language అని ఒకశాసనం తెచ్చుకున్నట్లయితే ఈ యిబ్బంది రాదు. ఇంకో యిబ్బంది వస్తుంది. ఏమిటంటే — తెలుగుతోపాటు ఇంగ్లీషు ఉండడానికి వీలుఉండదు. మనం బిజినెస్ ట్రాన్సాక్ట్ చేయడంలో తెలుగుతోబాటుగా ఇంగ్లీషువుండాలని, వావిలాల గోపాలకృష్ణయ్యగారి ఉద్దేశం ఏదయితే వారి అమెండుమెంటులో కనబడిందో దానికికూడా వీలువుండదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—నావుద్దేశం ఏమిటంటే—మీరు తెలుగు పెట్టకపోతే ఏ భాష పెట్టవద్దు, వాక్యూమ్ వచ్చినా ఫర్వాలేదు. కాని, తెలుగు పెట్టినతర్వాత తాత్కాలికంగా వుంచడం అంటే సరిపోతుందేగాని, లేకపోతే ఇంగ్లీష్ కంటిన్యూ అవుతుంది. ఇంగ్లీషును గనుక యివ్వాళ మనం ఒప్పుకుంటే యింగ్లీషే కంటిన్యూ అవుతుంది. తెలుగు రావలసిన అవసరంలేదు. లేకపోతే ఇంగ్లీషే ఎల్లకాలం కంటిన్యూ అవుతుంది.

శ్రీ వి. వి. నరసింహారావు : — నేను ఆ aspectను touch చేయలేదు. నేనుచెప్పేది, తెలుగు వున్నా లేకపోయినప్పటికి— తెలుగులోనేచేయాలని అందరి వుద్దేశం, తెలుగు వుండాలనేదానిలో భేదాభిప్రాయం ఏమీలేదు. అయితే ఎప్పుడు; ఏమిటి; అనే details తప్ప యింకేమీలేదు. తెలుగు వుండాలనే విషయంలో అందరికీ ఏకాభిప్రాయం వున్నది. కాని, ఇంగ్లీషును ఎప్పటికి బహిష్కరించాలనే విషయంలోమాత్రం యీ Houseలో ఏకాభిప్రాయంలేదని నేను అనుకుంటున్నాను. ఇంక, వారి ఆమెండు మెంటు వున్నది. I am going to the second aspect. అది ఏమిటి, ఇదంతాఎందుకు? ఆర్టికల్ 345క్రింద తెలుగును అధికారభాషగా ఎందుకు ప్రకటించరు? ఇంతవరకు ఎందుకు చేయలేదు? అనేమాట. దీనికి అనేకసార్లు జవాబుయివ్వడం జరిగింది. అయితే, ఎప్పటికప్పుడు తెలుగును అధికారభాషగా ప్రవేశపెట్టడానికి ఏ ఏ ఏర్పాట్లు చేయవలసివున్నదో ఆ ఏర్పాట్లు యింతవరకు

జరిగినటువంటి ఏర్పాట్లనుగురించి లేటెస్ట్ రిపోర్ట్ ఒకటి యివ్వడం అవసరం. ఆ రిపోర్టుదృష్ట్యా ఆ సమయం దగ్గరకువస్తున్నదని సభవారికి మనవిచేయడం, సభకు నచ్చజెప్పటంకూడా ప్రభుత్వపు విధిగా నేను మనవిజేస్తున్నాను.

శ్రీ వండేమాతరం రామచంద్రరావు :— ఆ సమయం సమీపిస్తూవుంటే యిది యిప్పుడు ఎందుకు ఆపివేయకూడదు; ఆర్టికల్ 345 ప్రకారం తెలుగును అధికారభాషగా చేసుకునేఏర్పాట్లు జరుగుతున్నాయని, సమయం సమీపిస్తున్నదని అంటున్నారు. ఇది యిప్పుడు drop చేసుకోకపోవడంతో ఒకటి తేటతెల్లం అవుతున్నది. 25 జనవరి వరకు మాత్రం official languageగా తెలుగును చేసే ఏర్పాట్లు జరగవని అనుకోవాలా ?

శ్రీ పి. వి. నరసింహారావు:— లేదండి. It is not so, Sir. దానికి, దీనికి సంబంధంలేదని మనవిజేస్తున్నాను. ఇప్పుడే మనవిజేశాను. రేపు అక్టోబర్‌లోనో, నవంబర్‌లోనో తెలుగును అధికారభాషగా ఒక శాసనంద్వారా తెచ్చుకోవాలి అనుకుంటే దానికి యిది అవసరమని మనవిజేస్తున్నాను. ఆర్టికల్ 345 దృష్ట్యా, మన అవసరాలదృష్ట్యా, ఇంగ్లీషును మనం పూర్తిగా డిస్పెన్స్‌చేసే స్థితిలో వున్నామా! అంటే లేదనే చెప్పవలసివస్తుంది. కొంతకాలం ఇంగ్లీషు వుండక తప్పదు, associate గా అనుకోండి, దానివెంట అనుకోండి, వాడాల గోపాల కృష్ణయ్యగారు అన్నట్లుగా తెలుగు కావాలి. దానివెంట ఇంగ్లీషువున్నా మాకు అభ్యంతరంలేదు అని, ఆదృష్ట్యాకూడా యింగ్లీషు తేవలసివుంటుందికాబట్టి దానికి, దీనికి లంకె లేదు. ఒకదానికి యింకొకటి అడ్డులేదు, అడ్డు రావలసిన అవసరం లేదని మనవిజేస్తున్నాను.

శ్రీ వాడాల గోపాలకృష్ణయ్య:— ప్రామిసెస్ పోతుంది.

శ్రీ పి.వి. నరసింహారావు:— I agree — కనుక అధికారభాషగా యింకొకటి వచ్చినతర్వాత, ఆ అధికారభాషకు, అందులో వున్న స్థోమతు, మనం దానిని వాడడంలోచూపే effeciency, దానియొక్క effectiveness వీటినిబట్టిఇంగ్లీషుకు importance తగ్గడమో, అంతే వుండడమో జరుగుతుంది. ఆ విషయమై నేను యిప్పుడు చెబుతున్నాను.

ఇదివరకు ఒక Special Officer ను వేయడం గౌరవసభ్యులందరికీ తెలుసు. ఆయన యిచ్చిన సిఫార్సులనుబట్టి తాలూకాఆఫీసుల స్థాయిలో, అంతకా క్రిందిస్థాయిలో తెలుగులోనే కరెస్పాండెన్స్ చేయాలని ప్రభుత్వంగా కొన్ని

జిల్లాలలో ఆ తర్వాత ఆ అనుభవాన్నిబట్టి అన్నిజిల్లాలలోకూడా దీనిని extend చేయడం జరిగింది. ఆ తర్వాత, మనందరికీ తెలుసు పూజ్యులు స్వర్గస్థులు అయిన శ్రీ కాళేశ్వరరావు పంతులుగారు గత శాసనసభ స్పీకర్‌గా వున్నప్పుడు వారు ప్రత్యేకమైనశ్రద్ధవహించి, మాలాంటివారందరిని బాగాపోగుచేసి, ప్రోద్బలం యిచ్చి ఒక గ్లాసరీ కమిటీని ఏర్పాటుచేసి, మాతో పనిచేయించి గ్లాసరీని చాలా త్వరగా, సంవత్సరార్థములోనే పూర్తిచేయించి దీని వల్లికేషన్‌కొరకు ఏర్పాట్లు చేయడం జరిగింది ఆ గ్లాసరీ తయారైనది. దానిప్రతులు హెడ్స్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్స్‌కు పంపడంజరిగింది. తాలూకాఆఫీసులకు, బ్లాకు ఆఫీసులకు పంపడం జరిగింది అయితే అందులోవున్న లోపం ఏమిటంటే—అందులో ఏ ఏ పారిభాషిక శబ్దాలు కావలసివచ్చాయో తెలుగుశబ్దాలకు, అన్నిశబ్దాలూ లేకుండా వున్నవి. అందులో కొంత సవరణలు, కూర్పులు, చేర్పులు జరగవలసిన అవసరం ఏర్పడినది. కాబట్టి .ఆ హెడ్స్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్‌ను అడిగాము ఇంకా ఏ ఏ శబ్దాలు మీకు కావాలి, ఏ ఏ పారిభాషిక పదాలు మనం ట్రాన్స్లేట్ చేయవలసివుంటుంది అని. ఈ గ్లాసరీకి ఒకసప్లిమెంటు తయారుజేయడానికి కావలసిన ఏర్పాట్లుజరిగినవి. వారివద్దనుండి మేము రిపోర్టు తెప్పించడం జరిగింది.

తరువాత, హైపురైటర్‌గూర్చి గౌరవసభ్యులు మాట్లాడారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— ఈ యిబ్బందివచ్చింది అన్నారు. అమలు జరిపిన తర్వాత ఆచరణలో కొంత సర్దుకోవచ్చుగదా! ఆ విధంగా ఎందుకు చేయలేదు !

శ్రీ వి. వి. నరసింహారావు:— దానికే వస్తున్నాను. హైపురైటర్‌గూర్చి గౌరవసభ్యులు మాట్లాడారు. తెలుగు హైపురైటర్‌గూర్చి ప్రభుత్వం ఏమాత్రం ఏమరడంలేదు. ఎప్పటికప్పుడు ప్రయత్నం జరుగుతూవేవున్నది. దాదాపు రెండు నెలలక్రితం ఫైనల్ స్టేజిలో అది కాబినెట్‌కు వచ్చినప్పుడు వారు బాగాతెలుసు—దానిలో ప్రత్యేకమైన శ్రద్ధవహించిన వారిలో నేనుకూడా ఒకడిని—కనుక నేను దీనిని పూర్తిగా study చేశాము. నాలుగైదు కీబోర్డులు తయారుజేశారు. ఆ నాలుగింటిని మీరు పరిశీలించండి అన్నారు. అందులో దేనినిమీరు ఉడాప్టుచేస్తారో చెప్పండి అన్నారు నేను స్వయంగా పరిశీలించాను, నాకు అందులో కొంత అభిరుచివుండడంచేత హిందీగురించి, మరాఠీగురించి గౌరవసభ్యులు మాట్లాడారు. Tamil గురించికూడా మాట్లాడారు. వాటికి తెలుగుకువున్న భేదం ఏమిటో నేను మనవిజేస్తాను. హిందీ హైపురైటర్ చూడండి హిందీవచ్చినమిత్రులందరికీ తెలుసు—

అచ్చులన్నీ ఒకేదెబ్బతో వస్తాయి. ఒక అక్షరంతో, 16 అచ్చులతో వారు పూర్తి చేశారు. 'అ' వ్రాసి దానికి గుడి యిస్తే అది 'ఇ' అవడం, 'ఆ' వ్రాసి దానికి కొమ్ము యిస్తే 'ఈ' అవడం, 'అ' వ్రాసి ఓత్వం యిస్తే 'ఒ' అవడం హిందీ మైపు రైటర్‌లో వున్న ఒక ప్రత్యేకమైన విశిష్టత. అది మనఅందరికీ తెలిసినదే. తెలుగులో ఆ రకంగా చేయడానికి వీల్లేదు. దానిని మనం imagine చేసి, 'ఆ' వ్రాసి, దానికి గుడియిచ్చి అది 'ఇ' అనుకోమంటే—ఆ రకంగా ఆలోచించడం జరగలేదు—అది మనకు ఎంతో ఎబ్బెట్టుగాను, విచిత్రంగాను వుంటుంది. 16 వర్ణాలవారు ఒక అక్షరం వుపయోగిస్తే మనం పదహారు వుపయోగించవలసిన అవసరం ఏర్పడింది. అంతేగాక కీబోర్డు చూస్తే, ఒక సంయుక్తాక్షరం కొట్టవలసివస్తే. మూడుసార్లు బాక్‌స్పేసర్ నొక్కవలసివస్తున్నది. దానివలన ఏదయితే సమయాన్ని తగ్గించాలనే వుద్దేశ్యమున్నదో దానికే మొట్టమొదట భంగం కలుగుతున్నది. కొన్నింటిలో కొన్ని మంచి ఫీచర్స్‌వున్నవి. ఈ కీబోర్డుల నన్నీ చూసి, అందులోని మంచి ఫీచర్స్ అన్నింటితో మరొకటి తయారుచేయడం అవసరమని కాబినెట్ అభిప్రాయానికి వచ్చింది. ప్రభుత్వం అట్లానే ఉత్తర్వు జారీచేయడం, దాని experiment జరిగింది. ఇప్పుడు, మా రిపోర్టుప్రకాశం, నాలుగు నెలల కాలములో ఆ Comprehensive Typewriter model తయారై వస్తుందని, ఆ తర్వాత మనం ఒక ఖచ్చితమైన అభిప్రాయానికి రావచ్చునని మనవి జేస్తున్నాను. నావద్ద వున్న రిపోర్టు అది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— కీ బోర్డు మైనల్ కాలేదా?

శ్రీ వి. వి. నరసింహారావు:— కీ బోర్డులు యిదివరకు వచ్చాయి. ఆ కీ బోర్డులలోవున్న better features అన్నీ incorperate చేస్తూ మరొక కీబోర్డు తయారయింది యీ మధ్యనే. అయితే దీనిపై కొంత అనుభవం కావాలిగదా. మనం కీబోర్డును తయారుజేసి లేబొరేటరీలో పెట్టడంలేదు. కొంతమంది మైపి స్ట్స్‌ను పెట్టి, వారిని దానిపై పనిచేయమని వారు ఎంత స్పీడు attain చేస్తారో చూసి, అది వుపయోగకరంగావుంటా, లేదా, general use కు వుపకరిస్తుంటా, లేదా, అనే విషయం తెలుసుకోవలసివుంటుంది. ఇదంతా ఫైనలైజ్ కావడానికి వాలుగు నెలలు పడుతుందని నాకు రిపోర్టు వచ్చినదని మనవిచేస్తున్నాను.

ఇంక Tamil గురించి చెప్పవలసిన అవసరంలేదు. వారు "గాంధీ" అని వలుకుతారు, "కాంతి" అని వ్రాస్తారు. అంటే ఒక వర్ణానికి మైపు అక్షరాలే వేరు. కనుక తమిళులకు తప్ప మిగతా అందరికీ ఇది కష్టతరమవుతున్నది. ఈ విధంగా వారికి

తక్కువ అక్షరాలతో, చిన్నవర్ణమాలతో వారి భాష తయారైనది. అటు సైపు రైటర్ గాని, లినోసైపుగాని, మోనోసైపుగాని నేడు యింగ్లీషుకప్ప భారతీయ భాషలలో దేనికీ అంత సౌకర్యం లేదని మనకు తెలుసు. అందువలననే ప్రింటులో గాని, సైపురైటర్, షార్ట్‌హాండ్‌లలోగాని వారు మనకంటే ముందుకుపోతున్నారు. అది మాలోపంగాని, యింకెవ్వరిలోపంగానికాదు. ఆ భాషయొక్క లిపిలోను, డెవలప్‌మెంట్‌లోవున్న విశిష్టతవల్ల ఆ సౌకర్యందానికి ఏర్పడింది. ఆ సౌకర్యం మనకు ఏర్పడనప్పటికి మనలిపి more scientific అని మనం చెప్పవచ్చు. గాంధి అని వ్రాయాలంటే కాంతిఅనివ్రాసి గాంధిఅని పలికేభాషకంటే గాంధి అని పలికి గాంధీ అని వ్రాసే భాష more scientific అనవలసివస్తుంది. కొన్ని పర్పసెస్‌కు వారిది better కొన్ని పర్పసెస్‌కు మనది better. ఈ ప్రత్యేకమైన పర్పసెస్‌కు వారిది better కాబట్టి వారు మనకంటే ముందడుగు వేయడానికి సాధ్యమైనదని మనవి చేస్తున్నాను.

మనంకూడ ప్రయత్నంలోనే వున్నాము. తప్పకుండా అవుతుంది. హిందీ గురించి చెప్పినది గుజరాతీకి వర్తిస్తుంది. మరాటీకి వర్తిస్తుంది. బెంగాలీకికూడ వర్తిస్తుంది. దేవనాగరలిపిలోనుంచి వచ్చిన అన్ని భారతీయ భాషలకు కూడ వర్తిస్తుంది కాబట్టి ఆ సౌకర్యం అన్ని భాషలకు వున్నది. అందువల్ల వారు తొందరగా సైపురైటర్స్ తయారుచేసుకున్నట్లయితే ఆశ్చర్య పడవలసిన అవసరంలేదు. వారికి మనకు సైమ్ లాగ్ వుండక తప్పలేదు. దానినికూడ తొందరగా పూరించుకోవలసిన అవసరం వున్నది. ప్రయత్నం చేస్తున్నామని మనవి చేస్తున్నాను. ఇదివరకువున్న షార్ట్‌హాండ్ మాన్యువల్ అంత సంతృప్తికరంగా లేదు. రివైజు చేయవలసిందని డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషనుకు ఉత్తరువులు జారీ చేశారు. ఆపనికూడ త్వరలోనే పూర్తిఅవుతుందని ఆశిస్తున్నాము. డిస్ట్రిక్ట్ ఆఫీసెస్ మాన్యువల్స్‌కూడ అనువదించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. మన రాష్ట్రంతో ఆములులోవున్న శాసనాలన్నిటినికూడ అనువదించకపోతే రేపు తెలుగుకు స్విచ్ ఆన్ అయినతరువాత కరెస్పాండెన్సు ఎట్లా జరుగుతున్నదనే సమస్యవస్తుంది. తెలుగులో మాట్లాడినప్పుడు ఆ శాసనాల తెలుగు వర్షన్స్‌కూడ వుండడం చాల అవసరం కాబట్టి ఆ కార్యక్రమంకూడ జరుగుతోంది. కొన్ని శాసనాలు, రూల్సు ఇదివరకే అనువదించడం జరిగింది. సర్వేశ్వరరావుగారు చెప్పినట్లు మునిసిపాలిటీల బిల్లు తెలుగులో యివ్వడంకూడ జరిగింది. దీనివల్ల చాలమంది ఇంగ్లీషురాని సభ్యులకు, పబ్లిక్‌కు కూడ సౌకర్యం కలిగింది. ఇందులో ఏలాంటి భేదాభిప్రాయంకూడలేదు. ఇది ఒక పాలిసెస్ కాబట్టి చేయడంతో ప్రాంత సైమ్

లాగ్ కూడవున్నది. కాబట్టి పూర్తిచేయడంలో సమయం పట్టకతప్పదు. తెలుగు రానివారికి లాంగ్వేజ్ పెట్టులుకూడ జరుగుతున్నవి, అనేక సందర్భాలలో ముగ్గురు మనుషులు మాట్లాడుతుంటే ఆ ముగ్గురికి తెలిసిన భాషవుండదు. వెంకటేశ్వరరావుగారు. జడ్జిగారికి తెలుగురాదు. సాక్ష్యంచెప్పేవారికి తెలుగు తప్ప మరేదిరాదు. ట్రాన్స్‌లేట్ చేసేవారికి ఉరుదూ రాకపోవచ్చు అన్నారు. ప్రతిమనిషికి వేరువేరు భాషలు రావడంవల్ల అప్పుడప్పుడు యిబ్బందులు సంభవించడం కద్దు. కాని, అవన్నీ అధిగమించకతప్పదు. ఎక్సెప్షనల్ కేసెస్ తప్ప తెలుగు మొదలు పెట్టకపూర్వం యీ ట్రాన్స్‌లేషన్స్, హంగులన్నీ సమకూర్చుకోవాలనే ఉద్దేశంతో యీ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇప్పుడున్న ప్రొఫార్మాలు యికమీదట తెలుగులో యివ్వవలసివుంటుందని ఆర్డరులు యివ్వడం జరిగింది. గుమాస్తాలకు తెలుగు రాకపోతే సౌకర్యాలు కలిగించడం జరిగింది. తెలుగు వచ్చినవారితో ట్రాన్స్‌లేట్ చేయించుకొని—వోటింగుకు—ఏర్పాట్లు జరిగాయి. కావలసిన ఏర్పాట్లన్నీ చురుకుగా జరుగుతున్నాయని మనవి చేస్తున్నాను జాప్యం జరుగుతోందంటే జరగకతప్పదు. దానికి కారణాలుకూడ మనవి చేశాను. కాని, ఇకముందు ఎక్కువ జాప్యానికి వీలులేదు. ఇదివరకు జరిగినంత జాప్యం జరుగదు. యీ ఏర్పాట్లన్నీ త్వరలోనే అవుతాయి. తొందరగా డిక్లేర్ చేయండి తరువాత తక్కినవి. అనే ఆర్గుమెంటుకూడ వస్తుంది. దానితో పూర్తిగా ఏకీభవించే పరిస్థితిలో నేనులేను. మనం చేసే ఏర్పాట్లలో మేజర్ పోర్షన్ చేసినతరువాత ఇంట్రొడ్యూస్ చేయవచ్చు. కాన్పి వీమీ లేదు. గంధం మొండి, అక్షంతలు మొండి అని ముందుకుపోతే అక్కడ వీమీ జరగదు. కొంత చేయాలి. కొన్ని ఏర్పాట్లుచేసి రీజనబుల్‌గా వున్న పరిస్థితితో, యీ ఏర్పాట్లతో కొంత కార్యక్రమం సాగుతుంది. సాగడానికి బదులు కవ్‌ఫ్యూజన్ రాదు అనేనమ్మకం కలిగినప్పుడు తప్పక చేయవచ్చు. అదీ పర్‌ఫెక్టుగా అయిన తరువాత చేస్తామనేమాటకూడ నేను ఒప్పుకోవడంలేదు. గౌరవసభ్యులతో అంత వరకు ఏకీభవిస్తున్నాము. నూటికినూరుపాళ్ళు పర్‌ఫక్షన్ వచ్చినతరువాతనే చేస్తామనేమాట నేను అనడంలేదు. వారుకూడ అమాట సరైనదికాదని చెప్పారు. దానిక్తో నేను ఏకీభవిస్తున్నాను. ఈ వాటి పరిస్థితులలో ఎంత ఏర్పాటు చేసుకున్నతరువాత దీనిని ఇంట్రొడ్యూస్ చేయవచ్చో అంత ఏర్పాట్లుకూడ ప్రభుత్వ అభిప్రాయంలో యింకా జరగలేదు. ఇంకా కొంతకాలం పట్టుతుంది. అతరువాత తప్పకుండా శేవాలని వుద్దేశం వుందని మనవి చేస్తున్నాను. [illegible] నవరత్నాలన్నీ కూడా అమిత ప్రజాదరణకు పాత్రమైనవని కాని, [illegible]

దీని పర్పస్‌కుగాని సంబంధించినవి కావు కాబట్టి. ఇక్కడ జరిగిన ఉపన్యాసాలు కూడ అదేధోరణిలో వచ్చాయి కనుక అవన్నీ మేము నోట్ చేశాము. వాటితో సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాము. అఫీషియల్ లాంగ్వేజి తేవాలనేంతవరకు ఫైమ్ ఫాక్టర్‌లో కొంత అభిప్రాయభేదం వుంటుందికాని అంతకంటె ఏమీలేదు. బేసిక్ డిఫరెన్స్‌లేదు. కాబట్టి యీ బిల్లును యధాతధంగా పాస్ చేయవలసిందని మనవి చేస్తున్నాను.

శ్రీ వావిలాలగోపాల కృష్ణయ్య:— ఇంప్లిమెంటు చేయడానికి డిస్ట్రిక్ట్సుకు పంపించాము అన్నారు. ఏ యే జిల్లాలలో—కనీసం ఒక్క ఊళ్ళో అయినా...

శ్రీ పి. వి. నరసింహారావు:— వారు పరిపాలకులకు సంబంధించిన పాయింట్ రెయిజ్ చేశారు. ఇక్కడనుంచి ఆర్డర్సు జారీ చేయడం జరిగింది అంటే ఒక పాలసీని యాక్సెప్ట్‌చేసి—

In pursuance of that policy certain orders have been issued. How far they are being implemented is entirely a different question. I believe they are being implemented so far as it is possible. But still, from district to district, the degree of implementation may vary-from place to place, from man to man and from time to time-it may vary. But the fact remains that Government have issued orders for the implementation of this policy.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— మెథడ్స్ అండ్ ఆర్గనైజేషన్ డిపార్టుమెంటు వేరేవుంది. ఏ ఆర్డరులు పంపించినదీ ఎంతవరకు అమలుజేస్తున్నదీ, లేనిదీ విచారించేదికూడ వుంది.

(*Mr. Deputy Speaker in the Chair*)

శ్రీ పి. వి. నరసింహారావు :—విచారిస్తున్నది. ప్రభుత్వం యిచ్చిన ఆర్డర్సు ఎంతవరకు అమలు జరుగుతున్నాయనేది చూడడం కూడ ప్రభుత్వ విధానం, విధి. కాబట్టి అది జరుగుతుంది. దానిని గురించి రిపోర్టు కాల్‌ఫర్ చేసినట్లయితే — వారు కావాలంటే క్వశ్చను వేయవచ్చు. మేము చెప్పవచ్చు కాని యీ సందర్భంలో యీ వివరాలన్నీ నా వద్ద లేవు. మొత్తంమీద ఆర్డరులు జారీ చేయడం అయింది. అమలు జరుగుతున్నవనే బావిస్తున్నాను. ఎక్కడ ఎంతవరకు జరుగుతోంది అనేది — It is a question of fact, it is a question of detail

Mr. Deputy Speaker:— The question is:

That the Andhra Pradesh State Legislature (Continuance of the English Language) Bill, 1964 be read a first time.

The motion was adopted.

Sri P.V. Narasimha Rao : Sir, I beg to move: "That the Andhra Pradesh State Legislature (Continuance of the English Language) Bill, 1964 be read a second time."

Mr. Deputy Speaker:— Motion moved.

(Pause)

Mr. Deputy Speaker : The question is:

"That the Andhra Pradesh State Legislature (Continuance of the English Language) Bill, 1964 be read a second time.

The motion was adopted.

Clause 2

Sri Vavilala Gopalakrishnayya : Mr. Speaker, Sir, I beg to move :

For clause 2 substitute the following:

"2 (1) The official language of State the of Andhra Pradesh shall be Telugu.

(2) Telugu language to be used.

(i) In the Bills introduced in or amendments thereon to be moved in or Acts passed by the Legislature or in Ordinances promulgated by the Governor.

(ii) In the Orders, Rules, Regulations and Bye-laws, etc. issued by the State Government under any law of the Parliament or of the State Legislature;

(iii) In appeals, affidavits, summons or Judgements or documents, awards etc., in the courts or tribunals; and

(iv) The medium of instruction in schools, Colleges and other educational and technical institutions.

(3) Notwithstanding the expiration of the period of fifteen years from the commencement of the Constitution, the English Language may also continue to be used for the transaction of business along Telugu the declared Official Language of the State in the Legislature of the State".

Mr. Deputy Speaker : Amendment moved :

Sri Vavilala Gopalakrishnayya : Sir, I beg to move :

In Clause 2 insert the word "also" between the words "may" and "continue"

In Clause 2 after the word "business" insert the words "along Telugu the declared Official Language of the Andhra Pradesh State."

Mr. Deputy Speaker : Amendments moved.

Sri Vavilala Gopalakrishnayya : Sir, I beg to move :

In sub-clause (1) of Clause 1 for the words "(continuance of the English Language)" substitute the words "(Official language)"

Mr. Deputy Speaker : Amendment moved.

Sri A. Venkateswara Rao : Mr. Speaker, Sir, I beg to move :

For Clause 2 substitute the following :

"Provided the transaction of business in the Legislature of the State of Andhra Pradesh shall be held in Telugu Language".

Mr. Deputy Speaker : Amendment moved

వి. వి. నరసింహారావు:— అధ్యక్షా, వారు చెప్పేవిషయాలు నోట్ చేసుకుంటాము. వారుమాత్రం ఆ అమెండుమెంట్సు ప్రెస్ చేయకపోతే బాగుంటుం

దని–ఎందుకు అంటున్నానంటే యీ అమెండుమెంట్సు అన్నీ out of order అని చెప్పవలసివుంటుంది. కాబట్టి వాటిని విత్‌డా చేసుకుంటే మంచిది. వారు చెప్పే పాయింట్స్ అన్నికూడ సంపూర్ణంగా నోట్‌చేసి, ఇంప్లిమెంటు చేయడానికి ప్రయత్నం చేస్తాము కాని ఆఫీషియల్ లాంగ్వేజికి సంబంధించిన వాటిని యీ బిల్లులోకి తెచ్చి యీ అమెండుమెంట్సు పెట్టడం అవుట్ ఆఫ్ ఆర్డర్ అని మనవి చేస్తున్నాను. వారిచ్చిన అమెండుమెంటులో కేవలం టైటిల్‌కూడ మార్చమని యిచ్చారు. అది మన రూల్సుకు వ్యతిరేకంగా వుంటుంది.

I am not very keen on pressing a very technical point. But still I would like to appeal to him that we will certainly note all the points raised by him. But he should not press the amenements.

Shri Vavilala Gopalaktishnayya:— I am prepared to accept that.

వారు ఎంత ఉదారంగా కోరుతున్నారో నేను అంతకంటె డబుల్ ఉదారంగా కోరుతున్నాను. ఈ బిల్లు మానుకొని వేరొక ఆఫీషియల్ లాంగ్వేజి బిల్లు తెమ్మని, టెక్నికల్ కారణాలవల్ల తోసేస్తే...

Mr. Deputy Speaker:— He has already said that the official Bill will come up to avoid that inconvenience.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— వారు తెలుగులో చెడతామన్నందుకు—ప్రివిలేజ్‌కు అభినందించాలి. ఇంతకంటె ఏమీ కనుపించడంలేదు. ఆంధ్ర రాష్ట్రం వచ్చి ఎన్నాళ్ళయింది? 1953 లో వచ్చాము పదిసంవత్సరాలనుంచి నడుస్తోంది. ఆంధ్రరాష్ట్రం వచ్చిన ప్రయోజనం లేకుండా లాంగ్వేజ్ బిల్లు లేకుండా యిదుగో తెస్తున్నాము, నానఫిషియల్ బిల్ తెస్తే కాదని చెప్పి. ఇంగ్లీషు విధిగా అమలు జరిగే బిల్లు తెచ్చి, తెలుగు రాకుండా చేస్తున్నప్పుడు—ఇంగ్లీషుకు కూడ also అని చెప్పారు.

తెలుగు లాంగ్వేజి బిల్లు తెమ్మంటే—ఇంగ్లీషు గవర్నమెంటుకూడ డొమినియన్ స్టేటస్–స్వరాజ్యం యిస్తానంది. ఎప్పుడంటే కొంతకాలం ఆగమంది. ఎప్పుడు అంటే ఎప్పుడో...అదేవిధంగా వీరు ప్రివిలేజ్ అంగీకరించి జి. ఓ. పంపించామన్నారు. ఒక్క జి ఓ కూడ ఒక్కచోటకూడ అమలు జరగలేదు. అమలు జరగని జి. ఓ., పాలసీ ప్రభుత్వానికి ఎందుకు? స్పెషలు ఆఫీసర్లు వుండేవారు.

యివ్వడు తీసేశారు. దాని విషయం కనుక్కొనేవారెవ్వరూలేరు. ఆంధ్రరాష్ట్రం వచ్చిందని సగర్వంగా చెప్పుకోడానికి ఏమివుంది?

మిస్టర్ డిప్యూటి స్పీకర్:— ఈ బిల్లును అనుసరించి ఈ అమెండ్ మెంట్సు లేవని—

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— తరుపు rule out చేస్తే చేయవచ్చును, అభిప్రాయాలను అంగీకరించాము అన్నారు, చాలా సంతోషం. అభిప్రాయంలేదు కాని లాభం ఏమిటి అమలు చేయకపోతే? Out of order అంటే అదివేరేవిషయం. ఇంగ్లీషునే అమలులో ఉంచడానికి చూస్తున్నారు. నాభయంఅదే, ఇంగ్లీషును immediate గా మారిస్తే అభ్యంతరం వస్తుంది ఇంగ్లీషువారు పోయినా వారి భాష ఎల్లకాలం ఉంటుంది. ఇట్లా అయితే ప్రభుత్వానికి తొందర ఏమి ఉంటుంది. ఇట్లాగా ఉంటుంది. Out of order అనడంవేరు. నరసింహారావుగారు భాషా ప్రియుడు తెలుగు భాష కావాలని కోరుతున్నవాడు. ఆయనగారే దానిని defend చేయడం విషాదకరమైనస్థితి, త్వరగా publish చేయవలసి ఉంటుంది అన్నారు. బిల్లులోనోటిఫికేషన్‌కు అవకాశం పెట్టుకోండి: సరిపోతుంది. పంజాబు, మహారాష్ట్ర, మద్రాసు రాష్ట్రాలలో ఆ విధంగా నోటిఫికేషన్‌కు అవకాశం పెట్టుకున్నారు. ముందుenunciate చేయండి; ఇదిమా పాలసీ అని చెప్పండి. Implementation లో ఇబ్బందివస్తే మార్చవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంటుంటుంది. ఒక్కొక్క దానికే pre-requisites పూర్తి చేసుకుంటూపోతే అమలు చేయవచ్చును. ఆంధ్ర రాష్ట్రంవచ్చి 11 సంవత్సరాలైనది. ఆంధ్రోద్యమం ప్రారభించి 50 సంవత్సరాలైనది. భాషారాష్ట్రాలు ఏ ఉద్దేశంతో కోరితెచ్చుకున్నామో అది అమలు కాకపోతే, ఈ ఇంగ్లీషుభాష క్రింద దాస్యం ఎన్నాళ్ళు అని అంటున్నాను. ఇట్లా అయితే తెలుగు భాష ఎప్పటికి అభివృద్ధి అవుతుంది. వీళాలాంధ్ర వచ్చినా తెలుగు అధికారభాషగా మాట్లాడే యోగ్యత మనకు లేకపోతే ఇది ఏమి ప్రజాస్వామ్యం, దేశానికి ప్రజలకు ఎప్పటికి విముక్తి అని అడుగుతున్నాను.

శ్రీపిల్లలమర్రి వెంకటేశ్వర్లు:— Next session లో తెలుగు official language గా ప్రకటిస్తూ బిల్లుమ తెస్తారా?

Sri P.V. Narasimha Rao : I cannot say, Sir. It will be brought as soon as practicable.

Sri Pillalamarri Venkateswarlu : We all request that it should be brought before the November session.

Sri P.V. Narasimharao : I will not say whether it is going to be brought or not going to be brought. I submit that we are taking all possible steps to bring it as early as possible.

Sri Pillalamarri Venkateswarlu : Can the leader of the House say when it is going to be brought ?

Sri P.V. Narasimharao : I have consulted him. I have asked him. What he has asked me to say, I have said. I just submit that in this matter I do not wish to go into technicalities. So far as the sentiments by Sri Vavilala and other friends are concerned, we are completely in agreement with them. It is only a time-lag. There is always difference of opinion regarding the time that will be absolutely required for a particular measure to be brought into force. When he seeks to change the entire title, substance and purport of the Bill, I say that he should not press his amendments. In case he wants to press, I will have to say that they are not in order because they seek to change or go beyond the scope of the bill. They supplant the present bill with another bill in effect That is why I raised this point I want that he should not press his amendments. That is the practical difficulty. It will be transacted in official language if it made official. If there are more than one language, all languages can be used.

Sri Tenneti Viswanatham:— ఆఫ్షియల్ భాష లేక్షణే మనకు వచ్చే practical difficulte ఏమిటి? Shall be transacted in the official language or languages of the State or Hindi or in English, అని, ఉంది. మొదటి 'or' language కు వెళ్లదు. Official language or languages of the State or in Hindi or in English.

Sri P. V. Narasimharao : If there is a comma, I would have agreed. It is quite possible that we may have 2 or 3 languages in addition to the languages mentioned.

(శ్రీ వెన్నెలి విశ్వనాథం :— or కు ముందు ఎక్కడా కామా ఉండదు.

(Mr. Speaker in the Chair)

Mr. Speaker : Are you pressing your amendments Mr. Gopalakrishnayya?

Sri Vavilala Gopalakrishnayya : I am pressing my amendments.

Mr. Speaker : I am putting them to vote.

The question is :

For Clause 2 substitute the following:

"2 (1) The official language of the State of Andhra Pradesh shall be Telugu.

(2) Telugu language to be used.

(i) In the Bills introduced in or amendments thereon to be moved in or Acts passed by the Legislature or in Ordinances promulgated by the Governor.

(ii) In the Orders, Rules Regulations and Bye-laws etc., issued by the State Government under any law of the Parliament or of the State Legislature.

(iii) In appeals, affidavits, summons or judgments or documents, awards etc., in the courts of Tribunals and

(iv) The medium of instruction in schools, colleges and other educational and technical institutions.

(3) Notwithstanding the expiration of the period of fifteen years from the commencement of the Constitution, the English language may also continue to be used for the transaction of business along with Telugu the declared official language of the State in the Legislature of the State :

The amendment was declared to have been negatived.

Sri Vavilala Gopalakrishnayya pressed for a division. The House divided thus :

Ayes : 24
Noes : 53

The amendment was negatived.

Sri Vavilala Gopalakrishnayya : I am not pressing the other amendments.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు:— Amendments out of order అన్నారు. మరి, amendment చదివారోలేదో.

శ్రీ వి. వి. నరసింహారావు:— అన్నీ అనలేదు. శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్యగారి amendment అన్నాను.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు:— అందుకొరకు "Provided the transaction in the Legislature of the State of Andhra Pradesh is in Telugu అని నా సవరణ పెట్టాను,

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:— ఈ సవరణకు అంగీకరించడం చాల కేలిక. ఇప్పుడు తెలుగులో బిజినెసెస్ ట్రాన్సాక్టు చేద్దామని అంతే తప్ప ఇంకేమీలేదు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:— బిజినెస్‌కి తెలుగు వాడలేదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:— అట్లాంటి మాటలకి తెలుగు పదాలు తయారు చేసుకోవచ్చును. ఆ సవరణకి అభ్యంతరం లేదనుకుంటాను.

Sri P. V. Narasimha Rao:— I am not accepting the amendment, Sir.

Mr. Speaker:—The question is:

Add the following proviso :

Provided the transaction of business in the Legislature of the State of Andhra Pradesh shall be held in Telugu Language.

The motion was declared to have been negatived.

Sri A. Venkateswararao pressed for a division.

The House was divided thus :

Ayes 29 : Noes 69.

The amendment was negatived.

Mr. Speaker :— The question is :

"That Clause 2 do stand part of the Bill".

The motion was adopted.

Clause 2 was added to the Bill.

Clause 1

Mr. Speaker : The question is :

"That Clause I do stand part of the Bill."

The motion was adopted.

Clause I was added to the Bill.

Preamble.

Mr. Speaker :— The question is :

That the preamble do stand part of the Bill.

The motion was adopted.

Preamble was added to the Bill.

Sri P. V. Narasimharao : Sir, I beg to move:

"That the Andhra Pradesh State Legislature (Continuance of the English Language) Bill, 1964 be read a third time.

(Pause.)

Mr. Speaker : The question is :

"That the Andhra Pradesh Legislature (Continuance of the English Language) Bill, 1964 be read a third time."

The motion was adopted.

The Andhra Pradesh Gram Panchayats (Amendment) Bill, 1964.

Mr. Speaker : Now we take up the Gram Panchayats (Amendment) Bill, 1964.

శ్రీ వి. రాజగోపాలనాయుడు:— On a print of order, Sir, ఈ బిల్లుకు సంబంధించి writ petitions హైకోర్టులో దాఖలు చేసినారు. దానిమీద వాదోపవాదాలు జరుగుతున్నాయి. ఇప్పుడు ఇక్కడ చర్చచేయకూడదు. ఇక్కడ చర్చించడం *sub judice* అవుతుంది.

Mr. Speaker : Not about Panchayats but about Samithis. Give me a certified copy of the proceedings of any case. You must be in a position to give me facts.

శ్రీ వి. రాజగోపాలనాయుడు:— ఏడు ఎనిమిది పంచాయితీలకు సంబంధించి ఉన్నాయి.

Mr. Speaker:- Vague గా చెబితే ఉపయోగం లేదు. If you say that the matter is *sub judice* you must be able to substantiate your statement by facts. What is the material you have got?

Sri P. Rajagopal Naidu : What is it you want me to give?

Mr Speaker : Any material you have got.

Sri Tenneti Viswanatham :— Let the Minister deny. గ్రామ పంచాయతీలను చేర్చ వచ్చునా మార్చవచ్చునా లేదా అనే దానిమీద petitions పెండింగులో ఉన్నాయా లేదా?

శ్రీ ఎమ్ ఎన్. లక్ష్మీనరసయ్య:— డిస్కస్ చేసే బిల్లులో చేర్చవచ్చును, మార్చవచ్చును అనే విషయమేలేదు, ఇక్కడ ఉన్న matter వేరు. మీరు చెప్పేది వేరు.

శ్రీ తెన్నేటి విశ్వనాధం:— ఏ బిల్లుయొక్క validity యిప్పుడు question లో ఉన్నదో ఆ బిల్లుకి amendments తీసుకు వచ్చినప్పుడు ఆ విషయాలు చర్చ చేయకుండా ఎట్లా వెళతాం?

శ్రీ వి. రాజగోపాలనాయుడు:— ఒక పంచాయితీలో [illegible] దాఖలు చేసినట్టున్నది. ఆ పంచాయతీ పేరు నాకు లేదు. చార్జీషీట్ విషయాలు కూడా ఉన్నాయి.

శ్రీ జి. అప్పన్న (సోంపేట):— గ్రామ పంచాయతీలలో కూడ మొదట గ్రామ పంచాయతీలు విడదీయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుని దానిని notify చేసి implementation వచ్చేసరికి దానిని stop చేసి పాతపద్ధతులలో గ్రామ పంచాయతీ ఎలక్షన్లు conduct చేయాలనే సమస్యమీద తూర్పుగోదావరి రాజమండ్రి తాలూకా రాజానగరం సమితిలో గ్రామంపేరు మరచిపోయాను- రిట్ పిటిషన్లు దాఖలు చేయడం stay రావడం stay vacate కావడం, పంచాయతీ ఎన్నికైన రిట్సు ఉన్నాయి, ఆక్టుయొక్క validity ని question చేస్తూ హైకోర్టులో writ దాఖలు అయినప్పుడు ఆ ఆక్టుక్రింద writ finalize కాకుండా అసెంబ్లీలో మార్పు చేసుకోవడం *sub judice* అవుతుందని point of order దాని మీద రూలింగు యివ్వాలని కోరుతున్నాను

శ్రీ కె. ఎల్. నరసింహారావు:— పంచాయతి ఎన్నికలకు సంబంధించి గవర్నమెంటు మన బిల్లుసందర్భంలో యిచ్చిన వాగ్దానాలను వమ్ముచేస్తూ విడగొట్టి దానికి యిచ్చిన నోటిఫికేషనులను ఉపసంహరించుకున్నదాని ఫలితంగా మా జిల్లా నుంచి దాదాపు 5 - 6 పిటిషన్లు వచ్చాయి. Stay orders వచ్చినాయి మా జిల్లాకులో ఇల్లందు సమితి ఏరియాలో వేరుపల్లి అనే పంచాయితికి stay దొరికింది అట్లానే కోమట్లగూడెం పంచాయితికి. భద్రాచలం తాలూకాలో కూనవరం పంచాయితికి స్టే దొరికింది. మా జిల్లాలో దాదాపు 8 పంచాయితీలకు stayదొరికింది ఆ ఆక్టుక్రింద పంచాయితి ఎన్నికలు జరపడానికి పూనుకుంటే ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆపుచేసినది దానికి సంబంధించిన amendments రావడం చర్చించడం అది న్యాయం కాదు. ఆ విషయం ఆలోచించాలి.

శ్రీ సి.కె. నారాయణరెడ్డి (వేలేరు):— మా తాలూకాలో ఏడుపంచాయితీల పైన ఉన్న seven writ petitions నేను వేశాను ఉదాహరణ చెప్పగలను.

మిస్టర్ స్పీకర్:— Grounds ఏమిటి?

శ్రీ సి కె. నారాయణరెడ్డి:— బైఫర్కేషన్ ప్రొపోజల్సు.

శ్రీ వి. సత్యనారాయణ:— అధ్యక్షా, తూర్పుగోదావరిజిల్లా పెద్దాపురం తాలూకా పిఠాపురం రాయవరం కొత్తపల్లి జగపతిపురం అనే గ్రామాలు ఆక్టు ప్రకారం bifurcate అవాలని నోటిఫికేషను యివ్వడంజరిగింది అది అవకుండానే సమితి ఎలక్షన్లు conduct చేయడంకోసం ఆవన్నీ కలిపివేశారు దీనిమీద హైకోర్టులో ఒక writ దాఖలుచేయడంజరిగింది. Pendingగా ఉంది ఈపరిస్థితిలో

తప్పనిసరిగా పంచాయితీలగురించి హైకోర్టులో ఉంది కాబట్టి ఈబిల్లుపైన చర్చించడం *sub judice* అవుతుంది అని నేను మీద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :— అసలు ఆర్డినెన్సు రావడం సరియైనది అవునా కాదా అనే అంశంపై హైకోర్టులో Writ ఉంది. ఆర్డినెన్సు ప్రొరోగేషను రెండూ ఒకనాడే వచ్చినవా, ఏది ముందు అనే అంశంమీద హైకోర్టులో ఒక రిట్ ఉంది. ఈ బిల్లు వచ్చింది ఆర్డినెన్సు వచ్చింది పంచాయితీ సందర్భంలో విడదీయడానికి సంబంధంలేదు పంచాయితీలను కలపడానికి సంబంధంలేదు. ఆర్డినెన్సుద్వారా పంచాయితి మెంబర్సు ప్రెసిడెంటును ఎన్నుకొనడానికి ఆరోజే పిలవాలని అంతకు ముందు ఆక్టులో 7 రోజులు పైయి యివ్వాలని ఉంది. ఆ పైములేకుండా అదే రోజునని ఆర్డినెన్సులో ప్రొవైడుచేయడానికి పంచాయితి ప్రెసిడెంటు 30th జూన్ 1964 వరకు ఉండాలి తరువాతనే First July, 1964 అధికారం రావడానికి అవకాశం ఉంది. ఆ రెండూ ఆర్డినెన్సులో ఉన్నాయి. ఈ రెండూ కూడా question చేయబడలేదని నా అభిప్రాయం. హైకోర్టులో question చేసినది యిదివరకు ఆక్టుప్రకారం పంచాయితి విడదీయాలని నోటిపై చేసిన పరిస్థితి, పాత పద్ధతిలో ఎలక్షను జరిగితే అది సరియైనదికాదని కలెక్టరు ఒకసారి నోటిపై చేసిన తరువాత Withdraw చేసుకొనడానికి అధికారం లేదని Writ వేయబడ్డాయని అభిప్రాయపడుతున్నాను అందువల్ల Writsకి ఆర్డినెన్సు భాగానికి కొంత వ్యత్యాసం ఉంది పరిశీలించాలని కోరుతున్నాను.

Sri A. Venkateswara Rao :— The very validity of the ordinance is being challenged in the High Court and stay is issued.

Mr. Speaker :— When was it ?

Sri A. Venkateswara Rao :— I have seen in the newspapers about eight days back.

శ్రీ వి విశ్వేశ్వరరావు— అధ్యక్షా, కృష్ణాజిల్లా మొవ్వ పంచాయితీసమితిలో జరిగిన ఎన్నికల విషయములో Prorogation, ordinance ఒకనాడే వచ్చినవి కాబట్టి చెల్లవుఅవి High courtలో writ వేయడము జరిగింది. అది admit చేయడము జరిగింది. అందువల్ల ఇది High courtలో వున్నదని మనవిచేస్తున్నాను.

శ్రీ యమ్. వీరరామవరాజు :— అధ్యక్షా, తూర్పుగోదావరిజిల్లాలో రాయపూడి, జూరుగుపూడి, రాయవరం, జగపతినగరం, గోగాపురం, కొత్తపల్లి

గ్రామ పంచాయితీలను bifurcate చేసి elections ను జరపమని, తరువాత గవర్న మెంటు మామూలుపద్ధతిలోనే ఎలక్షన్సు జరుపమన్నందువల్ల High courtలో Writ petition దాఖలుచేదాము అని తమ దృష్టికి తీసుకొనివస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— అధ్యక్షా, Objects and Reasons లో ఏమిచెప్పారు చానిలోవుంది పంచాయితీమెంబరు అతను elect అయినప్పటినుంచి 5 సంవత్సరాలు అన్నపుడు Continue అవుతున్నాడా లేదా అనే Questionమీద వచ్చింది. ఇప్పుడున్న మెంబర్సు Continuousగా మెంబర్సుగావుండేవారు ఆఫీసులోకి వచ్చేటప్పటికి వారు వుండకూడదు అనివుంది. దానికి 12వ క్లాజు సంబంధించివుంది. నాదెళ్ళ పంచాయితీ గురించి High court లో వ్యాజ్యము వుంది. నాదెళ్ళ పంచాయితీకి ఒకరు ప్రెసిడెంటుగా వుంటున్నారు ప్రెసిడెంటుగా వుంటూ Nomination వేస్తే అది చెల్లదు అని objection raise చేశారు. ఎందువల్లఅంటే అప్పటికి మెంబరుగా వుండేటట్లయితే ఎలక్షను ఆ నెలలోనే జరగాలి దానికిగాను first day of the meeting ఎప్పుడు అంటే President, Vice-president electionనాడే first day of the meeting అని క్లాజులోవుంది. అతను first day of the meetingలోకి వస్తున్నాడు. కనుక Continuousగా మెంబరుగా ఒక్కడ, ఇక్కడ వుండడానికి వీలులేదు. అది చెల్లదు అని High courtలో వ్యాజ్యం వేశారు. అది pendingగా వుంది Election ఆ మెంబరు లేకుండా జరుపవచ్చు. కాని సెక్రటేరియట్ 27వ తేది పబ్లిక్ హాలిడే అయినప్పటికి ఆరోజు నాదెళ్ళ పంచాయితీ ఎలక్షన్సు జరుగకూడదని executive order ఇచ్చారు. దానిని qualify చేయడానికి ఈ amendmentను తీసుకొనివస్తున్నారు

మిస్టర్ స్పీకర్ :— మనముంయున్న సమస్య ఒక్కటే. High court లో కొన్నివిషయాలను గురించి ఏదయినా pendingవున్నప్పుడు అసెంబ్లీ ఆ విషయము గురించి legislation చేసేదానికి హక్కు వుందా లేదా అనేది ముఖ్యమయిన సమస్య.

శ్రీ తాన్నీరు వీర్వనోధం:— ఆదిలక్ష్మి కాదు. దానినుంచి ఇంకొకటి stemఅవుతుంది. Pointను discussion చేయలేము. Technicalగా introduce చేయవచ్చునా లేదా అనేదానిలో వివరం వుంటుంది కాని ఇక్కడ discuss చేయడానికి వీలులేదే! ఎందువల్లఅంటే ఆ pointనైన discuss చేయవలసి వుంటుంది. హక్కు వుందా లేదా అని narrowగా చూస్తే లాభములేదు ఆ హక్కును ఇక్కడ వినియోగించడానికి అవకాశము వుందా లేదా అనేది వున్నది. ఇక్కడ

introduceచేస్తే ఆ point పైన మనము discussచేసుకోవాలి. అయితే మనలను అడ్డేవారులేరు తప్పా, రైటా అనేది చూచుకోవాలి. మనమీద full confidenceతో మనకు వదలి పెట్టారు. ఆ arguments ఇక్కడ చెప్పుకొని వాదించుకోలేము కాబట్టి న్యాయమైన discussion జరుగదు కాబట్టి ఇది పెట్టడము మంచిదికాదని మావాదన. Narrowగా హక్కు వుందా, లేదా అంటే ప్రతిదానికి హక్కువుంది. అసలు ఇది అంతా కాదని అనడానికి ఇప్పుడు తీసుకొనిరావచ్చు.

Mr. Speaker :— That is the most important point.

Sri Tenneti Viswanatham:–While that is very important, the flesh and blood also must be seen, not merely the skeleton of the rule.

మిస్టర్ స్పీకర్ :— Whatever it may be, High courtలో చాల విషయాలు pendingగా వుండవచ్చు. కాని ఏ యే cases, ఏ యే విషయాలను గురించి వారు decide చేయబోతారో మనకు తెలియదు. ఒకరొకరు ఒక్కొక్క విషయాన్నిగురించి చెబుతున్నారు అవన్నీ introduceచేసేబిల్లుకు సంబంధించినవా, కాదా అనే విషయముగురించి as it is I am not in a position.....కేవలము Oral statements పైన accept చేసేవిషయము కాదు. ఫలానా issue గురించి pendingలో వుంది అంటే నా అభిప్రాయము చెప్పవచ్చు. Oral గా కొన్ని statements చేస్తే ఒకదానికి ఇంకొకదానికి తేడా వుండవచ్చు.

Sri Tenneti Viswanatham:— May I just interrupt, Sir. After all they are writ petitions and therefore you can know the nature. They are writ petitions dealing with the validity of the Act.

ఆ పాయింటే దీనిలో లేదని, కాదని మినిష్టరుగారు చెబితే పంతొమ్మిదో. Validity విషయము Writ petitionలో arise ఆయినదా? అదికాదని మినిష్టరు గారు చెబితే మేము objection చెప్పము.

Mr. Speaker : I am afraid I cannot go into the merits of all these cases, when exactly similar matters are pending in the High Court or not, and even if they are pending whether this House has got full powers to legislate with regard to any matter which is pending in any court. Our own High Court has decided in the matter and there is the decision of the

Assam High Court. Our own High Court in 1962 said the same thing. "It can be clearly gleaned form the observation of the Bench of the Andhra Pradesh High Court, i.e, Sitham-ma Vs. Balakrishnaiah, that law can be altered during the pendency of an action in any court of law."

Sri Tenneti Viswanatham . I agree. I have not questioned it at all. We have got supreme right to change law at any time.

Mr. Speaker : Then let us proceed.

Sri Tenneti Viswanatham : Whether we are doing the right thing or wrong thing. ... ...

Mr. Speaker: It is for the Government to say whether it is desirable or not.

Sri Tenneti Viswanatham : It is for us to show the light, that there is a pit and they must not fall into it.

Mr. Speaker : If they are groping in darkness, we have to show them the light. But they say that we are in the darkness and they are trying to show us the light.

Sri Tenneti Viswanatham : The very reason for introducing these bills is to negative the contention of the contestants in the High Court. Otherwise these amendments are not necessary at all. Those are the very points, and no doubt should be in the mind of anybody.

Mr. Speaker ; I have given my ruling. There is also a decision of the B mbay High Court strengthening this decision. It says that 'law can be changed during the pendency of judicial proceedings.' Anyway, I rule out all the points of Order raised by several members. Now we proceed.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, ఏ బిల్లుకు ఎంత time allot చేశారో clear గా చెబితే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ :— 1½ గంటలు సైమువుంది. ఒక్కొక్కదానికి 45నిమిషాలు తీసుకొంటే సరిపోతుంది. Business Advisory Committee decide చేసిన ప్రకారం ఈ రెండు బిల్లులు గం. 1-30 లోపల ముగించాలి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— గం. 1-30 లోపల రెండు బిల్లు పూర్తి అవాలి. అంతే blankగా వెళ్ళిపోవడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్ :— దేనికి ఎక్కువ time కావలసివస్తే దానికి తీసుకోండి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :— Regional Committeeకి refer చేయ బడుతుంది.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :— పాయింట్ ఆఫ్ ఆర్డర్ తరువాత ఈ బిల్లులను తీసుకురావటం జరుగుతున్నది. ఆర్డినెన్స్‌లో రెండు ప్రధానమయిన పాయింట్స్ వున్నాయి పంచాయితి సర్ పంచ్, ఉప సర్ పంచ్ ఎన్నిక పంచాయితిమెంబర్స్ ఎన్నిక జరిగినరోజునే జరగాలనే ఎమెండ్ మెంట్ తీసుకువచ్చారు. ఇదివరకటి యాక్టులో 7 రోజులు సైమ్ ఇవ్వాలనివుంటే అదేరోజు సాయంకాలం జరగాలని ఆర్డినెన్స్‌ద్వారా తీసుకువచ్చారు. ఏ కారణాలవల్ల అయినాసరే ఆ రోజు జరగక పోతే మరునాడు మీటింగుకు పిలిచి జరపాలని ఒక ప్రొవిజో పెట్టారు. రెండవ సెక్షన్‌లో ఎమెండ్ చేస్తూ ఇప్పటివరకూ వున్న పంచాయితి ప్రెసిడెంట్స్ అంతా 30 జూన్ 1964 వరకూ వుండాలని, కొత్తగాఎన్నుకోబడిన వారు 1 జులై 1964 నుండి అధికారంలోకి వస్తారని చెప్పారు. వీరు 1-7-64 నుండి అధికారంలో వున్నప్పటికీ 30-6-64 నుండి ఎన్నుకోబడకూడదనే అభ్యంతరం ఏదైనా వస్తుం దేమోనని ఆ అభ్యంతరాన్ని తొలగిస్తూ ఒక ఎమెండ్ మెంట్ తీసుకువచ్చారు. ఈ రెండు ఎమెండ్ మెంట్స్ చాలా ముఖ్యమయినవని నా అభిప్రాయము. ప్రభుత్వంవారు రెండు ఎమెండ్ మెంట్స్ తీసుకువచ్చినతరువాత వాటికి అను గుణ్యంగా ఎన్నికలు జరిపారా అన్నవిషయం ఆలోచించవలసివుంది. పంచాయితి ఎన్నికలు ప్రకటించి, డేట్ ప్రకటించి, ప్రోగ్రాం ప్రకటించినతరువాత ఆర్డినెన్స్ తీసుకురావటం జరిగింది. ఆర్డినెన్సుకు అనుకూలంగా పంచాయితీ ఎన్నికలు జరిపారా అని ప్రశ్నించినప్పుడు నిన్న ముఖ్యమంత్రిగారు ఆవేశంలో, ఉద్రేకంలో కమ్యూనిస్టుపార్టీవారు వచ్చి కాంగ్రెసు పార్టీలో చీలికలు పెడుతున్నారని చెప్పారు. పంచాయితీ ఎన్నికలు సహనంతో జరుగుతుంటే కమ్యూనిస్టులు వచ్చి చిచ్చు పెట్టారని చెప్పారు. కాంగ్రెసుపార్టీ దీనిలో విచిత్రమైనవిధానం అవలంబించింది. పంచాయితీ ఎన్నికలలో కాంగ్రెసుపార్టీ టిక్కెట్లు ఇవ్వమని, పబ్లిగా చెప్పి

రండి, ఎవరుగెలిస్తే వారికి కాంగ్రెసు ముద్రవేస్తాం అని చెప్పారు. 'మీరు నయాన గెలవండి, భయానగెలవండి, మీ డబ్బుతో గెలవండి, మీ అధికార దర్పంచూపించి గెలవండి, మీ పెత్తనాలు చూపించి గెలవండి, మీ జులుం చూపించి గెలవండి, గెలిచినతరువాత కాంగ్రెసు ముద్రవేస్తాం' అని చెప్పారు. దానివల్ల అనేక గ్రామాలలో అనేకమంది వచ్చి మాకుసహాయంచేయండి, మాకు సహాయంచేయండి అని కమ్యూనిస్టుపార్టీ చుట్టూ తిరిగినవారు వున్నారు. చాలా గ్రామాలలో చూస్తే ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ అంటూ ఒకటి తీసుకువచ్చారు. ప్రెసిడెంటును ఎన్నుకోటానికి ఆర్డినెన్స్‌లో లేనిది, ఇదివరకు ఏ చట్టంలోనూలేనిది ఎన్నుకోబడిన మెంబర్స్‌కు, ఎలాట్ చేయబడిన మెంబర్స్‌కు సగంమందికన్నా పైన వుంటేనే కోరం వుంటుందని, అప్పుడే అధ్యక్షుని ఎన్నిక జరుపుతామని చాలాగ్రామాలలో చెప్పారు. అది అన్యాయమని, న్యాయసమ్మతం కాదని చాలామందికి తెలుసు. చాలా గ్రామాలలో సగంమంది హాజరుకాలేదని అధ్యక్షుని ఎన్నిక జరుపకుండా వాయిదావేశారు ఎక్కడతమవారు ఎన్నుకోబడరనిభయపడ్డారో అక్కడ వాయిదా వేయటంజరిగింది. అనేకగ్రామాలలో సగంమంది హాజరు అయినప్పటికీ సగంమంది కంటే ఎక్కువమందిలేరని వాయిదావేశారు. ఈచట్టంలో ఒకవిషయంఉంది. దీనిలో "Provided that if, for any reason, the election of the Sarpanch or Upa-Sarpanch is not held on the date aforesaid, the special meeting for the election of the Sarpanch or Upa-Sarpanch shall be held on the next day, whether or not it is a holidary observed by the gram panchayat." అని చెప్పారు. దాని ప్రకారం నెక్స్ట్ డె జరపలేదు. సబ్ కలెక్టరుగారో, డెప్యూటి కలెక్టరుగారో తారీఖు నిర్ణయించటం, వారికి అనుగుణ్యంగా వున్న తేదీ నిర్ణయించి వాయిదా వేయటం జరిగింది. సమితి రూపాన్ని మార్చటానికి, సమితులలో తమ బలాన్ని పెంచుకోటానికి అలా చేశారు. కొన్నికొన్ని గ్రామాలకు ఇక్కడనుండే ఆర్డర్స్ పంపించబడ్డాయి. ఎక్కడ అధ్యక్షుని ఎన్నిక జరగలేదో ఆ గ్రామాలలో అధ్యక్ష స్థానానికి పాతవారినే నామినేట్‌చేయాలని ఇక్కడనుండి ఇన్‌స్ట్రక్షన్స్ పంపించామని అన్నారు. కాని చాలా గ్రామాలలో పాతవారిని నామినేట్ చేయలేదు. వారి ఇష్టంవచ్చినవారిని, వారిని బలపరచినవారిని నామినేట్ చేయటం జరిగింది. ప్రజాస్వామ్యానికి పంచాయితీలు పునాదులనిచెబుతూ, ఈ పునాదులను కాంగ్రెసు పార్టీ తమ బలాన్ని పెంపొందించటానికి కాంగ్రెసుపార్టీ వినియోగించుకొందని చెబితే అది అతిశయోక్తి కాదని చెబుతున్నాను. ఎన్నికల గుర్తుకు సంబంధించి నేను మంత్రిగారికి రెండుఉత్తరాలు వ్రాశాను. స్వయంగా కలసినప్పుడు

మాట్లాడాను. వారు మేము పదిగుర్తులు నిర్ణయించాము, అవి ఇస్తామ అని చెప్పారు. ఈ పదిగుర్తులు కేటాయించేటప్పుడు గ్రామాలలో పార్టి బేసిస్ ద్వారా గుర్తులు ఇవ్వకపోయినా కనీసం ఒక గ్రూపుగా వుండి పోటీచేసేవారికి ఒకేగుర్తు ఇవ్వాలని చెప్పాము. కాని అలా చేయకుండా అక్షరక్రమంలో ఇస్తామని చెప్పారు. అక్షరక్రమంలో ఇవ్వటం అంటే ఒక గ్రూపుఅయినా ఒక వార్డులో అతనికి గడియారం రావచ్చు, అదేగ్రూపులోని వ్యక్తికి రెండవవార్డులో పువ్వు రావచ్చు, మరోవార్డులో కప్పు సాసరు రావచ్చు, ఒకే గ్రూపువారు ఒక వార్డులో గడియారంకు ఓటు ఇవ్వవలసిందని, అదే గ్రూపువ్యక్తి మరోవార్డులో కప్పు సాసరుకు ఇవ్వవలసిందని, మరోవార్డులో పువ్వుకుఇవ్వవలసిందని ప్రచారము చేసుకోవాల్సివచ్చింది. అలాకాక ఒకే గ్రూపువారికి ఒకేగుర్తు ఇవ్వటంవల్ల ప్రాక్టికల్‌గాకూడా సులభంగా వుంటుందని మంత్రిగారికి స్వయంగా చెప్పినా వారు అంగీకరించలేదు.

(Sri P. Narayana Reddy in the Chair)

ఒకఇంట్లోనే ఒకరిని గడియారానికి, మరియొకరిని గంటకు ఓటుచేయాలని చెప్పవలసిన పరిస్థితి నాకూ కల్గింది. ఎన్నిక గుర్తులుకూడా సక్రమంగా లేవని అంటున్నారు. ఈ విధంగా ఎన్నికలలో తికమకలు కలుగచేసి సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు క్రియేట్ చేయటం జరిగింది. ఈ ఎన్నికలకు ముందు చెన్నారెడ్డిగారు, సంజీవరెడ్డిగారు మా కృష్ణాజిల్లా పరిషత్తు ప్రారంభోత్సవ పంధర్భంలో మాట్లాడుతూ ప్రెసిడెంట్స్‌ను కొనటం, గ్రామాలలో ఓటర్లును కొనటం గర్హనీయమైన విషయమని, చానిసెవరూ ఆక్షేపించకుండా వ్యతిరేకించాలని ఉపన్యసించారు. నేను ఆరోజే మీరు చెప్పింది బాగానేవుంది, కాని మీరుచెప్పింది ఆమలుచేయటానికి ఏదైనాచర్యతీసికొంటారాఅని నేనడిగాను. ఆ ఉపన్యాసాన్ని బలపరుస్తూ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు బ్రహ్మయ్యగారుకూడా మాట్లాడారు. ఒకప్రక్క పోటీచేకుండా ఏకగ్రీవంగా ఎన్నుకోబడితే బహుమతులు ఇస్తామని ప్రభుత్వం లంచాలు ఇవ్వటానికి ప్రయత్నిస్తున్నది. మరోవైపు ఓట్లు కొనటం, అమ్మటం గర్హనీయమని చెప్పటం జరుగుతుంది. కమ్యూనిస్టుపార్టి చేసింది, కాంగ్రెస్ పార్టి చేయలేదని చెబుతూ ముఖ్యమంత్రిగారే గురివిందగింజ సామెత తీసుకువచ్చారు. ఈరాష్ట్రం అధికారంలోవున్న పార్టీ కాంగ్రెసు. ప్రమితులతో వచ్చింది కాంగ్రెసుపార్టీ. ఎన్ని వేలమ్ము [illegible] కాంగ్రెసుపార్టీ ఎన్నో [illegible] కాంగ్రెసుపార్టీ [illegible] కాంగ్రెసుపార్టీ [illegible] కాంగ్రెసుపార్టీ [illegible]

అధికారంలోకి రావాలనుకొనే చిన్నపార్టీలు కొద్దో గొప్పో చేయటం సహజంగా జరుగుతుంది. అందువల్ల నేను అధికారపార్టీని కోరేది ఏమిటంటే కోడ్ ఆఫ్ ఎలక్షన్స్ పెట్టి ఓట్లు కొనడం, అమ్మటం, కొన్నవారు అమ్మినవారు వీరందరకూ ఎన్నికలలో స్థానం లేకుండా చేయండని, పదవులలో వుండటానికి అర్హతలేదని, చట్టరీత్యా అలా చెప్పే వీలులేకపోతే నిర్మాణ పద్ధతులలో అయినాసరే వారికి స్థానం లేదనిచెబితే దానిని ఆరికట్టగల్గుతాము. అది వేదికలమీదనుంచి కాదు. మీరు పార్టీలను సమావేశపరచి ఆ పార్టీల స్థాయిలో మీరు దీనిని చర్చించి దీనిపై నిర్ణయాలు చేయిస్తే బాగుంటుందని నేను చెప్పాను. ఇది మంచి సూచనేకాని అమలుజరపడం చాలా కష్టమని పెద్దవారు అంతా చెప్పారు. మరి ఈనాడుకూడ నేను ప్రభుత్వాన్ని కోరేది ఏమిటంటే అధ్యక్షా, ఇంత అధికారం చేజిక్కించుకున్నటువంటివారు ఒకప్రక్కన మనం ప్రతిరోజుకూడ దేశంలో కరప్షన్ పెరుగుతున్నదని చెప్పి ఉపన్యాసాలు ఇచ్చేటటువంటి మనం అంతాకూడ ఇటువంటిది మన మిత్రులో, మన బంధువులో, మనవాళ్లో మరిఒకరూపంలో రాజకీయఅధికారానికి రావడానికి ఇటువంటి ప్రయత్నాలు చేస్తూఉంటే వాటిని చూస్తూ ఊరుకుంటే లంచాలు ఇవ్వడంలో తప్పులేమిటిఅని ప్రజలలోమాత్రం పాకడానికి ఇది అవకాశం కలుగజేయడంలేదా అని నేను ప్రభుత్వాన్నిఅడుగుతున్నాను అందువల్ల రాజకీయ పార్టీలు, రాజకీయ నాయకులు ఈ ప్రయత్నాలు చేయడానికి పూనుకోకపోతే మనం లంచాలనుగురించి మాట్లాడుకోవడంలో పెద్ద అతిశయోక్తితప్ప అంతకన్న వేరే ఏమీకాదు. మరిఒకరూపంలో ప్రోత్సహించడం అవుతుంది. నేను ప్రభుత్వాన్ని కోరేది ఈనాటికైనా సరే ఇటువంటిపద్ధతులు అధికారరీత్యా, చట్టరీత్యా చేయడానికి అవకాశం లేకపోయినప్పటికి కూడ నిర్మాణరీత్యా చేయడానికి అవకాశం ఉన్నది. ఆ నిర్మాణ సమస్యలన్ని కాంగ్రెస్ నాయకులు చేయవలసిన అవసరం ఉంది. కాంగ్రెస్ ఒక పార్టీగా వారు ఒక తీర్మానంచేశారు. మేము పంచాయితీలలో కాంగ్రెస్ పార్టీతో పోటీచేయడంలేదు, మేముఅంతా పంచాయితీలన్నిటికి ఉదారంగా ఉండాలని మేము చెబుతున్నాము. అన్నిపార్టీలకు వేదిక ఉండాలని మేము చెబుతున్నాము అన్నారు. కాని పంచాయితీ ప్రెసిడెంట్లు అయినతరువాత వాటన్నిటికి ముద్రవేస్తున్నారు, కాంగ్రెస్ పార్టీఅనిచెప్పి ముద్ర వేస్తున్నారు. దీనివల్ల వచ్చే ఫలితం ఏమిటి? మీరు గెలిచిరండి, మీకు మా ముద్ర ఉంటుంది అని చెప్పేసి అంటే వారు దానికి పూనుకుంటున్నారు. అందువల్ల అదే పంచాయితీ సమితులకు వచ్చేటప్పటికి వారు అంతా కాంగ్రెస్అని చెప్పేసి అది కాంగ్రెస్ పేరుపెట్టడం జరుగుతున్నది. దానికికూడ ఇది అవకాశం ఇవ్వడం జరుగుతున్నది. అందువల్ల అటువంటి పనులు జరుగుతున్నాయని చెప్పేసి ప్రభుత్వ

దృష్టికి తీసుకొనిరావడం తప్పడంలేదు. ఇక ఈ ఆర్డినెన్సులో ప్రెసిడెంట్ ఎలెక్షన్ జరుపుతామని చెప్పారు. కాని మంత్రిగారిని అడిగేది ఒకటి. ఎన్నిగ్రామాలలో మరునాడు ఎలెక్షన్ జరిపి ప్రెసిడెంట్ ఎలెక్షన్ జరిపారు. ఎన్నిగ్రామాలలో మరునాడు జరుపకుండా వారికి అనుకూలమైనటువంటి తారీకులలో ఎలెక్షన్ జరపడం జరిగింది. అదికూడ ప్రభుత్వం పరిశీలించాలని చెప్పి కోరుతున్నాను. వారు ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను. ఇటువంటి విధానాలు అవలంబిస్తే ప్రభుత్వం తాము చెప్పినటువంటి చట్టాన్ని ఉల్లంఘించడం కాదా అని చెప్పేసి, తాము చెప్పినటువంటి చట్టంలో లేనటువంటివాటిని వారు మేము ఏదో ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ద్వారా పంపించామని చెప్పేసి చెబితే అది ఎంతవరకు చెల్లుబడి అవుతుందనిచెప్పేసి ప్రభుత్వాన్ని దృష్టిలోకి తీసుకోమని చెప్పేసి అది ఈ చట్టంలో అక్కడకూడ కోరం లేకపోయినప్పటికికూడ కోరంలేదు అనిచెప్పేసి ఆ కారణంతో ప్రెసిడెంటు ఎన్నికలు వాయిదావేయడం సరైనదికాదని చెప్పేసి ఆటువంటి విధానాలు జరగడం అనిచెప్పేసి అనేది, దానివల్ల అనేక గ్రామాలలో ఈ పంచాయితీలు సక్రమంగా జరిగి ఉండలేదు. పంచాయతీ అధ్యక్షుల విషయం సక్రమంగా జరగలేదు. ఇంకొక విషయం, ఈ సందర్భంలో నిన్న మంత్రిగారు మాట్లాడుతూ కమ్యూనిస్టుపార్టీలో చీలికలు కమ్యూనిస్టులు కాంగ్రెస్‌లో చీలికలు పెడుతున్నారని చెప్పారు. మేము పెట్టవలసినటువంటి అవసరంలేదు. ఈరోజుపత్రికలలో చూస్తే కారణం కో-ఆపరేటివ్ సొసైటీ ఎన్నికలు జరుగుతూ ఉంటే, బెజవాడ పట్టణంలో శాసనసభ్యులు, ఇదివరకు ఎక్సుకౌన్సిల్ మెంబరు, ఉపాధ్యక్షులైనటువంటి జి. ఎస్. రాజుగారు ఇద్దరు కొట్టుకోవడానికి తయారైనారని చెప్పేసి, వారు ఇద్దరిని పోలీసువారువచ్చి విడదీయాల్సినటువంటి పరిస్థితులు ఏర్పడినాయని పత్రికలలో వచ్చినాయి. ఇదికూడ మేమే పెట్టామా? నడిబజారులో పబ్లిజలందరుకూడ పోగై కొట్టుకోవడానికి, దెబ్బలాడుకోవడానికి తయారైతే పోలీసులు అక్కడ ఉండి వారి ఇద్దరిమధ్య ఉండవలసిన పరిస్థితులు వచ్చినాయి. అక్కకూడ మేము ఉండి వారి ఇద్దరి మధ్యమ చీలికలు పెట్టామా? కారణం ఏమిటంటే ఈనాడు కాంగ్రెస్ వారు తమంతట తాము ప్రజలను చీల్చి కొట్టుకొని తగాదాలు పడి ప్రభుత్వం దగ్గరకు తీసుకొచ్చి పై పెచ్చు ఏదో ఫామెత చెప్పినట్లుగా ఇది అంత కమ్యూనిస్టులు చేస్తున్నారని ఇక్కడ మంత్రిగారు చెబితే అది సరైనదికాదని, న్యాయంకాదని ప్రభుత్వ దృష్టికి తీసుకొనివస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. రాజగోపాలనాయుడు:— అధ్యక్షా, రాష్ట్రం మొత్తంమీద కాంగ్రెస్ వారు గెలిచినారనిచెప్పి ముఖ్యమంత్రిగారు పెద్దగా చెప్పారు ఎమ్. ఎల్. ఏ. లు సమితులలోగాని, జిల్లా పరిషత్తులలోగాని ఓటుచేయకూడదుఅనే సూత్రాన్ని కనుక మంత్రిగారు కనుక ముందేకనుక ఒప్పుకొనిఉన్నారు, పాస్ చేసికనుక ఉన్నట్ల యితే, ఎన్ని సమితులు కాంగ్రెస్‌కు వచ్చి ఉండేవో తెలిసి ఉండేవి. ఎటుతిరిగి ప్రతి జిల్లాలో కాంగ్రెస్ ఎమ్. ఎల్. ఏ. లు ఎక్కువగా ఉన్నందువల్ల ఇప్పుడు తక్కువగా చేయబడినటువంటి సమితులలో తక్కువగా కాంగ్రెస్‌కు వ్యతిరేకించా అనిచెప్పి కొందరు కొందరు కాంగ్రెస్‌లోనే తప్పనిసరిగా ఎలాగైనా స్థానం పంపాదించుకోవాలని చెప్పి వేసారిపోవలసినటువంటి గందరగోళాన్ని సృష్టించి నందువలన కాంగ్రెస్‌కు ఇన్ని స్థానాలు వచ్చినాయికాని లేకుంటే వచ్చేవికావు. ఇలాంటి ఈ రిజర్వేషన్ పెట్టినందువలన ఆ ఇన్‌ఫ్లూయెన్సు పంచాయతీ ఎన్ని కలమీదకూడా పనిచేస్తూ ఉన్నది. అందువల్ల కాంగ్రెస్ మేము గెలిచామని చెప్పే దానికి ఆస్కారం కలుగుతూఉంది. లేకుంటే వాళ్లవల్ల అయేదికాదు. రెండవది ఏమిటంటే రిజర్వేషన్ పాయింట్లు ఏ పంచాయతీలైతే పోటీలేకుండా ఎన్నికలు జరిగితే వారికి తప్పనిసరిగా బహుమతి ఇస్తామని చెప్పినారు. మంచిదేకదా అను కున్నాము. ఈ రిజర్వేషన్ సిస్టమ్ వలన గ్రామాలన్నీకూడ ధ్వంసం కాబోతున్నా యని మొట్టమొదటనుంచి స్వతంత్రపార్టీ హెచ్చరిస్తూ వచ్చింది. అందువల్ల వీలై నంతవరకు ఎక్కడాకూడాను పోటీలు పెట్టకుండా ప్రయత్నంచేసింది. ఆ అవకా శాన్ని తీసుకుని చాలచోట్ల కాంగ్రెస్ వారు అన్‌కన్‌టెస్టెడ్‌గా రావడం జరిగింది. కాని కాంగ్రెస్ వారు మాత్రం ఎక్కడైతే స్వతంత్రపార్టీ, ఇతర పార్టీలకు బలం ఉన్నదో అక్కడ ఆ తాకూడాను ఒక్కొంబరుకూడ వాళ్ళకు సంబంధించిన వాళ్లు రాకపోయినా పోటీలుపెట్టి ఆ గ్రామాలకు ఏమి బహుమతులు తెచ్చుకోవ డానికి వీలులేకుండా చేయడమేకాకుండా ఆ గ్రామాలలో ఎలాగైనాసరే తమ పార్టీకొద్దిమంది అయినాసరే ఉంటే జనరల్ ఎన్నికలలో లాభిస్తుందనే ఉద్దేశంతో ఆ పాలసీని ఎడాప్ట్ చేశారు. ఇది చాలా అక్రమమైనటువంటి విషయం. మూడవది ఏమిటంటే ఈ వార్డు విభజన. ఈ వార్డు విభజన చాల అక్రమంగా జరిగింది. ఏలా గనిచెప్పి అనుకోవచ్చు. 1 నుండి 100 వరకు ఒక వార్డు అయితే 100 నుండి 200 వరకు ఒక వార్డు కూడా ఏలాగు జరిగిందని అనిచెప్పి అనుకోవచ్చు. ఇందులో రెజ ర్వుడ్ సీట్లు, షెడ్యూల్డ్ కాస్ట్స్ సీట్లు ఫిమేల్ సీట్లు నిర్ణయం చేయడంలో చాల అన్యాయం జరిగిందని, చాల ఆర్బిట్రరీగా జరిగిందని కొందరు అంటున్నారు. అభ్యంతరాలు వచ్చినట్లయితే చాల మంది యితీలలో రుజువుచేయగలం, అవకాశం కనుక మంత్రిగారు ఇచ్చినట్లయితే, ఈ మాత్రంకూడాను అక్కడ ఉన్నటువంటి ఫిమేల్స్ షెడ్యూల్డ్ కాస్ట్ ప్రతినిధులను

అనిచెప్పి ఎంచుకోకనే అక్కడ షెడ్యూల్డు ట్రైబ్సువారు ఉన్నారా, లేదా అనే దానితో నిమిత్తం లేకుండానే పోటీచేసేదానికికూడ అసలు నామినేషన్ ఫైల్ చేసేదానికి ఎవరులేకుండా షెడ్యూల్డు ట్రైబ్సు అయినావారు లేకుండా ఉన్న ప్పటికి షెడ్యూల్డు ట్రైబ్సు స్థానం ఇస్తూ, హరిజన్ స్థానం ఎక్కడైదే ఫిక్సవ్ చేయాలలో అక్కడ ఫిక్సవ్ చేయకుండా ఎలాగో ఆర్బిట్రరీగా అసలు వార్డు విభజన అంతా జరిగి ఉంది. దీని మీద ఎంత అబ్జెక్షన్ తెచ్చినాగాని అసలు దానిని గురించి ఖాతరు చేయలేదు ఉద్యోగస్తులందరుకూడ. కాబట్టి ఈ వార్డు విభజన క్రమంగా జరిగినదని అనుకోవడానికి వీలులేదు. ఈ మొత్తంమీద 15,000 పంచాయతీలు అన్నారే దీనిలో సగానికి సగం అయినాసరే అలాగే ఆర్బిట్రరీగా జరిగాయని చెప్పి నేను ఎలిగేట్ చేస్తున్నాను. కాదనిచెప్పి మంత్రిగారు చెప్పి నట్లయితే సాధ్యమైనంతవరకు రుజువు చేసేదానికి కూడ మేము ప్రయత్నం చేస్తాము. రెండవది ఏమిటంటే ఎప్పుడో 3, 4 ఏండ్లకుముందు ఏ ఓటర్ లిస్టు అయితే వచ్చినదో, ఆ ఓటర్ లిస్టులో చాలమంది చనిపోయినటువంటివారు ఉన్నారు. వాళ్ళను డిలిట్ చేసి ఉండవలసింది. అలాగా డిలిట్ చేసి వార్డు విభజన కమక చేసి ఉన్నట్లయితే ఆ వార్డుయొక్క స్వరూపం వేరుగా ఉండేది. అలాగ చేశారంటే అలాగలేదు. అలాగచేసిఉన్నట్లయితే ఫలితం మరొక రకంగా ఉండేది. అలాంటి ఇన్ స్ట్రక్షన్స్ ప్రభుత్వం పంపించలేదు. ఇది చాల పెద్దలోపం. అందువల్ల కూడాను. ఈ ఎన్నికలయొక్క రిజల్ట్సులో చాలా విపర్యాయాలు జరిగినాయని చెబుతున్నాను. కాబట్టి ఈ విధంగా ఉంది. రెండవది ఏమిటంటే ఎక్కడ వాళ్ళు బలంగా ఉన్నారో, ఎక్కడైతే ఉద్యోగస్థులు లోబడినారో అక్కడ అంతాకూడాను నామినేషన్సు ఫైల్ చేస్తూనే నామినేషన్సు అంతాకూడాను మరి ఎదుటి పార్టి వాళ్ళు ఫైల్ చేసినటువంటి నామినేషన్సు అంతా కూడాను రద్దుచేసి అవిధంగా మరి గెలవడానికి వీలుకలిగించుకున్నారు. ఇలాంటి ప్రయత్నాలు అంతాచేసి మేము అంతా గెలిచామని అన్నట్లయితే ఆ గెలుపు సరైనటువంటి గెలుపుకాదు, సరికాదు. అందరకుకూడాను ఈక్వల్ గా అందరం ఫైట్ చేసేదానికి వీలుకలుగ జేసినట్లయితే ఎక్కడెక్కడైతే ఈ సమబలం ఉంటుందో ఏ యే పార్టీకయినాసరే అక్కడైనా వేరే పార్టీలు వచ్చేదానికి అవకాశం ఉండేది. కాని ఇలాంటి ప్రయత్నాలు అన్నికూడాను అసలు కాంగ్రెస్ పార్టీ చేసుకోవడం మరి తమ పెత్తనాన్ని ఉంచుకొని ఎక్కడ అవసరమైతే ఆ ఉద్యోగస్థులందరికూడాను తమకు లోబరచుకోవడానికి వీలుకలిగించుకోవడం తప్ప [illegible] చేయడం [illegible] చోట్ల జరుగుతున్నాయని చెప్పి నేను [illegible]

చెప్పినారునాకు. ఈ విధంగా జరగడంవల్ల మరి వచ్చినది మాకు జయం అంటే ఎలాగు రాకుండా ఉంటుంది. వార్డ్సు ఇది అంతాకూడ పెట్టుకొని ఎక్కువమంది ఎమ్. ఎల్. ఏ. లు వోట్లనుకూడ పెట్టుకొని మీరంతా మేము గెలిచామంటే ఎక్కడో ఒకచోట గెలిచేచోట అంతాకూడాను చేసుకున్నారే, ఆ పరిస్థితిని మీరు కల్పించుకొన్నప్పుడు తప్పనిసరిగా కాంగ్రెస్ గెలిచిదీఅంటే గెలవకతప్పదు. అందువల్లనే మేము అనేది ఏమిటంటే ఇంకొకటికూడాను మన విశ్వేశ్వరరావు గారు చెప్పారు అసలు ఏ విధంగా ఈ గుర్తులంతా ఇచ్చారో. ఏ ఒక్క గ్రూప్ వారు మాకు ఇది కావాలంటే అలాగ ఇచ్చేందుకేమి. ఎందువల్ల కన్ఫ్యూజన్ క్రియేట్ చేయాలి? ఆ విధంగా అసలు ఇన్స్ట్రక్షన్సు ఎందుకు జారీ చేయకూడదు? ఇవన్నీ ఆలోచన చేసి ఉండాలి. కనీసం ఇక ముందు అయినా అలాంటి సభ్రమమైె నటువంటి విధానాలు నడిపేటట్లుగా అసలు వార్డ్సు విభజన ఏదో మేము అపోజిషన్ పార్టీస్ చెప్పారు, ఆ విధంగా మేము వార్డ్సు విభజన చేశాము ఆ విధంగా మేము ఎన్నికలు నడిపాము, ఆ దినమే ప్రెసిడెంట్ ఎన్నిక నడిపాము, అందులో మాకే వచ్చినారు అంటే అది సరియైెనటువంటి విషయంకాదు. ఇన్ని లోపాలు వార్డ్సు విభజన చేయడంలో ఇన్ని లోపాలు పెట్టుకుని తమ ఇష్టం వచ్చినచోటనే ఫిమేల్ సీట్ ఇచ్చి తమను గెలుపు—ఎవరైనా అపోజిషన్‌లో కనుక గెలవవలసి నటువంటి అతను కనుక, సిటీలో కనుక ఉంటే, అక్కడ ఏమో రిజర్వ్ సీట్ చేసి ఈ విధంగా చేసినందువల్ల లాభం ఏమి లేదు అందువల్ల ఈ లోపాలను కూడాను సరిదిద్దుకోవాలని చెప్పి నేను మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు:—అధ్యక్షా, ఇప్పుడు ఈ ordinance ను replace చేస్తూ ఈ బిల్లు తీసుకువచ్చారు. ప్రధానంగా దీని ఉద్దేశం ఏమిటంటే, గ్రామ పంచాయితీల సర్ పంచ్‌లు ఉపసర్ పంచ్‌లు ఎన్నిక అదే రోజు. అంటే ఎన్నికైన రోజే జరగాలని ordinance రావడంవల్ల, దానిని చట్టరూపములో తీసుకురావడం సరే ఆ నాడు members అందరూకూడా ఆ విషయం అదే రోజున రావాలని అంగీకరించారు. అంతవరకు మాకు అభ్యంతరంలేదు. కాని ఈ ordinance ను అవకాశంగా తీసుకొని ఈ బిల్లులో ఇంకొక కొత్త provision కూడా ఇరికించుకొన్నారు. అది ఇప్పుడు విశ్వేశ్వరరావుగారు చెప్పినట్లు అనేక గ్రామాలలో అదే రోజున ఎన్నికలు జరగలేదు, లేక తెల్లవారికూడా ఎన్నికలు జరగలేదు. మళ్ళీ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా సర్ పంచ్‌లు వచ్చేటటువంటి పద్ధతిలో dates ఏర్పరచుకొన్నారని వారు ఏదైతే చెప్పారో, దానికి అనుగుణంగానే ఇప్పుడు ఈ clause తీసుకువచ్చినట్లుగా అర్థం అవుతున్నది. "Provided that"....

Provided further that the Government may from time to time for reasons to be recorded in writing direct or permit the holding of elections of the sarpanch or up a sarpanch on any other day.

"Any other day" అని ఈ రకంగా ఒక proviso పెట్టుకొనిన తరువాత, అసలు ఆరోజు జరపాలి అనే ఉద్దేశం ఏమిటి? ఇప్పుడు విశ్వేశ్వర రావుగారు చెప్పినట్లుగా ఏ యే గ్రామాలలో అయితే ఆరోజు తెల్లవారికూడా ఎన్నికలు జరగలేదో, అక్కడ proviso ఉపయోగపడే విధంగా ఉన్నది. ఈ proviso పెట్టుకున్నారంటే అసలు ఏ purpose కోసం అయితే అవాడు members అంగీకరించారో, మంత్రిగారు అంగీకరించారో, the very purpose will be defeated by adding this proviso తరువాత Minister గారు ఆ ఉద్దేశం నెరవేరడం కొరకని చెప్పి వేరే విధంగా, కుడి చేతితో ఇచ్చి ఎడమ చేతితో తీసుకొనేటటువంటి పద్ధతి ప్రవేశ పెట్టడం మంచిది కాను. అందువల్ల, ఇది Regional Committee కి వచ్చిన సందర్భంలో amendment ద్వారానైనా ఆ proviso ను delete చేసుకోవడం మంచిది, లేకపోతే మాత్రం ఇప్పుడు విశ్వేశ్వరరావుగారు చెప్పినట్లుగా, ఉద్దేశాలు మంచివి కాదని ఆపాదించడానికి అవకాశాలు ఉన్నాయి. This is the first point. రెండవది దీంట్లో గ్రామ పంచాయతీలుగా ప్రకటించనటువంటి town municipalities ఏవైతే ఉన్నాయో, ఆ town municipalities కు ఇదివరకు Municipal Act ప్రకారంగా ఎన్నికలు జరిగినాయి. కాని, ప్రభుత్వము తలచుకొన్నట్లయితే, వాటిని గ్రామ పంచాయితీలుగా ప్రకటించవచ్చు, ఆ విధంగా ప్రకటించేటటువంటి గ్రామపంచాయితీలకు ఎన్నికలు జరగవలెనా వద్దా అనే point వచ్చింది. దానికి ఏమన్నారంటే, ఈ చట్టము రాకముందు Municipal Act ప్రకారంగా ఎన్నికలు జరిగిన town municipalities లో, ఆ సర్ పంచ్, ఉప సర్ పంచ్ యొక్క కాలపరిమితి 1965 వరకు ఉంటుందని ఇందులో ఇచ్చారు. లేక ఏదైనా vacancy వచ్చినట్లయితే, ఆ vacancy ని భర్తీ చేసుకొనడానికి పాత ఆంధ్ర Act ప్రకారంగానైనా, లేక తెలంగాణా Municipal Act ప్రకారంగానైనా, town municipalities ప్రకారంగా జరుగుతుందని అన్నారు. అటువంటప్పుడు, ఈ గ్రామపంచాయితీ Act వల్ల కాస్తోకూస్తో వచ్చినటువంటి మంచి provisions కూడా apply చేసుకుంటే మళ్లీ వెనుకపాత పద్ధతి ప్రకారంగా వే ఎన్నికలు జరుపబడుతుందనే ఉద్దేశం కనబడుతున్నది. కాబట్టి అదికూడా చాల ప్రమాదకరము. town municipalities అన్నిటినీ గ్రామ పంచాయితీలుగా

declare చేసినప్పుడు, కొత్త చట్టము ప్రకారంగా ఎన్నికలు జరపాలిగాని మళ్ళీ పాత చట్టము ప్రకారంగా ఎన్నికలు జరుగుతాయి అనడం అంటే అందులో ఏదో దురుద్దేశం ఉన్నట్లుగానే మేము భావించవలసి ఉంటుంది. ఇకమూడవది. 18-1-1964 నాడు ఉన్నటువంటి పంచాయితీ కమిటీలకే ఎన్నికలు జరుపుతామని చెప్పారు. కాని ఇప్పుడు విశ్వేశ్వరరావుగారు చెప్పినట్లు notification issue చేశారు. గ్రామాలనుకూడా వేరు వేరు చేశారు. పంచాయితీ అయినవన్నీ మళ్ళీరద్దుచేశారు. మన మంత్రి చెన్నారెడ్డిగారు ఒక వాగ్దానం చేశారు అసెంబ్లీ floor మీద. మరి ఈ మంత్రిగారు కొత్తగా వచ్చారు కాబట్టి వారికి ఆ విషయం తెలియకపోవచ్చు. అటువంటి గ్రామాలన్నింటిని కూడా మేము bifurcate చేయిస్తాము. వాటన్నిటికి తిరిగి అయిదు సంవత్సరముల కాలపరిమితి అవసరంలేదు. ఈ మధ్యలో వాటిని bifurcate చేసి వాటన్నింటికి ఎన్నికలు జరుపుతాముఅని మంత్రిగారు వాగ్దానం చేశారు. అంతేకాకుండ, మా నరసంపేటతాలూకాలో 30, 40 మైళ్ళ దూరాన ఉన్నటువంటి గ్రామాలన్నిటినీ కలిపి, one-fourth తాలూకా, కేవలం మూడు పంచాయితీ కమిటీలుగా declare చేసిపెట్టారు. వాటన్నింటికి ఎన్నికలకు పూర్వము order వేశారు. ఇక్కడకూడా ఎన్నికలుకాగానే, bifurcate చేసి కొత్త proposals పంపించి వాటన్నింటికి ఎన్నికలు జరిపిస్తామని వాగ్దానం చేశారు. order కూడా వేశారు. ఎందుకంటే మనము 5 సంవత్సరముల కాలపరిమితి ఇచ్చాము. 30, 40 మైళ్ళ దూరము ఉన్నటువంటి గ్రామాలకు సర్ పంచ్ పోయి తిరిగి పర్యటనచేసి, వాళ్ళయొక్క అవసరాలను పూర్తిచేయగలుగుతాడా అనేది మీరు ఆలోచించాలి. అది అసాధ్యమైన విషయం. అందుకొరకే మీరు నాకొరకు పెట్టినటువంటివి, కాబట్టి వాటన్నింటికి తిరిగి ఎన్నికలు జరపాలి, అది ఈ amendment కు ఎలా relevant అని అడుగవచ్చు. మీరు town municipalities క్రింద జరిగినటువంటి ఎన్నికలకు మాత్రం 69 వరకు కాలపరిమితి చేస్తున్నారు. కాని మేము అనేది, మంత్రిగారు వాగ్దానం చేసిన ప్రకారంగా అటువంటి గ్రామాలన్నింటిని bifurcate చేసి కొత్త చట్టము ప్రకారంగా మళ్ళీ ఆ చిన్న చిన్న గ్రామాలన్నిటికి కూడా మీరుచేయాలని మనవి చేస్తూ, ఈ ముఖ్యమైన మూడు points Regional Committee లో అంగీకరించాలని కోరుతున్నాను.

(శ్రీ వి. సత్యనారాయణ :– అధ్యక్షా, ఇప్పుడు ఈ చట్టము మొదలుపెట్టినప్పుడు మొన్న జరిగినటువంటి పంచాయితీ ఎన్నికలలో వచ్చినటువంటి అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని, అందులో వచ్చినటువంటి లోపాలను సరిచేసుకోవానికి ప్రయ

త్నం చేయలేదని అర్థం అవుతున్నది. అయితే ఇక్కడ ఒక విషయంమాత్రం మనవిచేయదలచుకొన్నాను మన Actలో ఎక్కడైతే పంచాయితీ ఎన్నికలు జరుగకుండా ఆగిపోతాయో, అక్కడ ఒక Memberను Collector nominate చేయవచ్చు అనేటటువంటి అవకాశము ఉన్నది. అటువంటప్పుడు దానిని సక్రమంగా వినియోగించలేదని Complaint. పశ్చిమ గోదావరిజిల్లాలో తణుకు మునిసిపాలిటీగా ప్రకటించారు. ప్రక్కన ఉన్నటువంటి ఒక గ్రామాన్ని చిన్న భాగం అందులో లుస్తుందని ప్రకటనచేశారు. కాని ఆ Village మాత్రం as it isగా ఉన్నది కాని ఆ Village నుంచి, మండపాకనుంచి, ప్రెసిడెంటును nominate చేయడంలో విఫలమైతే, అది ప్రభుత్వదృష్టికి తీసుకొనివచ్చినప్పుడు, చేశారనుకోండి కాని అదేసందర్భంలో కోవూరు అనేగ్రామాన్ని మునిసిపాలిటీగా declare చేసి చుట్టూ 4 గ్రామాలు కలపాలని, దానికి అక్కడ ఉండేటటువంటి objections call for చేయమన్నారు. అది ఇంకా మునిసిపాలిటీ చేయలేదు. ఊరికే అక్కడ ఉండేటటువంటి objections call for చేయమని ప్రభుత్వము చెప్పారు. మునిసిపాలిటీ కాకుంటే సమితిఎన్నికలు, పంచాయితీఎన్నికలు అప్పుడు జరిగినాయి. ఆ సందర్భంలో అక్కడ చుట్టూ ఉన్న 4 గ్రామాలనుంచి ఒక ప్రెసిడెంటును సమితికి nominateచేయలేదు. పోనీ అది ఒక policy అనుకొందామంటే, ఈ 4 గ్రామాలను మినహాయించి, ఇంకొక గ్రామ ప్రెసిడెంటును nominate చేయడం జరిగింది. ఈ విధంగా అధికారాన్ని దుర్వినియోగం చేసుకొంటూ, ప్రెసిడెంటు తనవాళ్ళను దృష్టిలోపెట్టుకొని వ్యవహారం చేస్తూ ఉంటే, ఈ చట్టముయొక్క philosophy గ్రామాలలో ప్రజలలో ఐకమత్యం తెస్తామని, local government యొక్క responsibilities పెంచుతామని ప్రజలందరిని administrationలో తీసుకొని వస్తాము అనేటటువంటి ఆశయం, అది చెడిపోతుంది అంటే తమకు ఇష్టమైతే nominate చేస్తారు, ఇష్టం కాకపోతే nominate చేయరు అన్నమాట. ఈ రకమైన పద్ధతి సర్వేసర్వత్రా ఉంటున్నది. దీనివల్ల పంచాయితీ philosophyకి నష్టం కలిగేటటువంటి పరిస్థితి ఉన్నది. కాబట్టి ఇటువంటివి ప్రభుత్వ దృష్టికి వచ్చినప్పుడు, త్వరగా అవి dispose చేయడానికోసం మాస్తూ ఉండాలి. ఇప్పుడు gloring example కోవూరు మునిసిపాలిటీ విషయం చూస్తే ఆ చుట్టు ఉన్న 4 గ్రామాలకు పోనీ ఆ 4 గ్రామాలకు nominationచ్చేస్తే బాగుండేది. కాని ఒకగ్రామానికి nominate చేశారు, మూడుగ్రామాలను అల్లే ఉన్నారు. పైగా వాటికి objections call forచేశారు. కాని Municipalityగా declare చేయలేదు. అట్టునంటప్పుడు సమితిదృష్ట్యా మాత్రం మీదొక్క వక్తాధ్యగా ఉన్నటువంటి పెద్దలక్షు అన్యాయంగా జరిగిందన్నమాట. ఇంత

gloringగా జరిగినటువంటి పరిస్థితులు ఉన్నాయన్నమాట. ఈ చట్టాన్ని సక్రమంగా అమలుజరుపుతారనే ఆశ కనపడడంలేదు. కనుక చట్టము సక్రమంగా అమలు జరగాలన్నట్లయితే, ఇటువంటి పొరబాట్లు జరగకుండా చేయమని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, ఈ పంచాయితీ బిల్లు మార్పు చేయడం, ordinance తీసుకొనిరావడం చాలా ఆశ్చర్యంగాఉన్నది. ఎందుకంటే మొట్టమొదట clause చూస్తే నాదెండ్ firkaలో జరిగిన పంచాయితీ electionకు నాదెండ్ గ్రామంలోనే పంచాయితీ ఎన్నికలు ప్రారంభం అయినాయి. దానికి ప్రెసిడెంటు disqualifyఅయినారు, ఒక Section ప్రకారం, వాళ్ళు High Courtకు వెళ్ళారు. వెళ్ళగానే దాని High Court stay ఇచ్చింది. Stay ఇస్తూ, దేశమంతా జవహర్‌లాల్ నెహ్రూ చనిపోయారని మనమంతా ఏడుస్తూఉంటే, ఆ Secretariatకు ఇదితప్ప ఇంకొకటి కనిపించలేదేమో, ఆయన చనిపోయిన రోజునే ఒక orderఇచ్చారు, ఏమిటంటే High Court Stayఇచ్చిందిగనుక అక్కడ elections అన్నీ ఆపివేశామని. ఇదేమి patriotism ఏమో నాకు ఏమీ బోధపడడంలేదు. ఆ తరువాత, electionకు పోయినతరువాత voters list తయారు చేయాలని, మళ్ళీ అప్పుడు జిల్లాకలెక్టరునుంచి ఒకటివచ్చింది అప్పుడు అధికార పార్టీనుంచి ఎవరువచ్చిచెప్పినా, వాళ్ళందరినితీసుకోవడము, ఆ తరువాత ఇతరుల పేర్లన్ని తీసివేయడము ఉదాహరణకు వెయ్యివోటర్ల list కొత్తగా అక్కడ పెడితే, తహశిల్దారు ఇంటిలో కూర్చొనిఉంటే. కలెక్టరు దగ్గర మహత్తరమైనటువంటి మనుష్యులంతా అక్కడ కూర్చొనిఉంటే, కొందరు claim చేశారు, కొందరు disclaimచేశారు. Disclaimచేసినవి అన్నీకూడా ముందు కొట్టిపారేయమని, claims అన్నీ ఒప్పుకొమ్మని అన్నారు. అయ్యా, మా ఊరికివచ్చి ఈ విషయం విచారించండి అంటే నాకు ఇప్పుడు time లేదన్నారు. ఒకచోట ఒకతను అభ్యర్థన పెట్టడానికి వచ్చాడు. అతనిపేరు ఇంకొకరు తీసిపారేయమని అడిగాడు. అడిగితే తాశిల్దారు అన్నాడు, ఏమయ్యా నాదగ్గరికి ఇందాకనే వచ్చాడని ఆదంతా పనికిరాదు, మీరు అతనిపేరు కొట్టిపారేస్తారా, లేదా జాబితాలో అని అంటే, తాశీల్దారు పాపము ఏమండి మేము ఎట్లా కొట్టిపారేయడం అని అంటే, అయితే మీ ఉద్యోగము చూచుకోండి, నీవు ఉద్యోగము చూచుకొంటావా లేక అక్కడ వోటు చూచుకొంటావా తేల్చుకొమ్మని అన్నాడు. చివరకు ఎదురుగా అగుపడిన మనిషికి political death అయిపోయింది. అతనిపేరు Voters' list నుంచి కొట్టిపారేశారు ఈ నడుంగల పంచాయితీ electionsలో, ఎవరో వచ్చి

అయ్యా అతనిని కొట్టి చంపారండి ప్రెసిడెంటు అన్నారు. గవర్నమెంటుకంటె వాళ్ళు మంచివాళ్ళేలెమ్మనమన్నాము. ఎందుకంటె వాళ్ళేమైన political death ఇచ్చారు. వీళ్ళేమైన physical death ఇచ్చారు Voters list నుంచి తీసి పారేయడం అంటె, అది political death. వాళ్ళేమో కోపముతో కొట్టి చంపారు. వీళ్ళేమో చంపకుండా దాయకుండా ఉండేటటువంటి పరిస్థితిచేశారు. ఈ విధముగా ఓటర్సులిస్టులో చేయటం ఎందుకువచ్చింది? గవర్నమెంటుకు చెప్పుకుంటే వినేవారులేరు. నామినేషన్సులో పంచాయితీ సమితి ప్రెసిడెంటు ఊరిలోకి ఎవరిని పంపిస్తారంటే—ఆఫీసు స్టాఫ్‌ను పంపిస్తారు. ఆయన ఎన్ని కొట్టివేయాలంటారు, కొట్టిపారేస్తారు. నకలు ఇవ్వమంటే ఇవ్వరు.

తర్వాత డిప్యూటికలెక్టరు వద్దకు పోతే ఓటర్సులిస్టు ఉందా అంటే నాకు తెలియదు అంటాడు. పైనుంచి కబురువచ్చింది అంటాడు. ఏమిచేస్తారు మీరు, ఈ విధంగాచేస్తే ఏమవుతుంది? పంచాయితీ ఆఫీసర్సును కంటికి కనపడకుండా చేశారు. ఒకఊరి ఎలక్షన్సు బరిశలతోటి, బాకులతోటి తయ్యారయింది—మాకు ఇంకా కబురురాలేదు—ఎంతమంది చచ్చారో బ్రతికారో. ఈవిధంగా పంచాయితీ ఎలక్షన్సు జరిపే శాసనమంటే అది తప్పుఅని హైకోర్టుకుపోతే వారు question చేస్తూవుంటే ఆది ఇక్కడకుతెచ్చి అతుకులుపెడుతూవుంటే ఇంతకంటే హైకోర్టు అవమానము చేయడం ఇంకొకటి లేదు. న్యాయాన్ని వమ్ము చేయడంకంటె ఇంకొకటి లేదు ఎప్పటికప్పుడు అతుకులుపెట్టి శాసనముతెచ్చి బలమున్నదని ప్యాసుచేయడం ఇది నిరంకుశరాజ్యంకంటే మించినదవుతున్నది. ఇది తప్పుఅని చెబుతున్నాను.

డా. యమ్. యల్. లక్ష్మీనరసయ్య:— అధ్యక్షా, ఈ బిల్లులో రెండు అంశాలున్నవి. ఒకటి ఆర్డినెన్సుకు సంబంధించినవిషయాలు, రెండు ఈచట్టానికి తెచ్చిన కొన్ని సవరణలు. ఆర్డినెన్సు తీయటానికి కారణముఉన్నది అందులో ముఖ్యంగా ఈ "first meeting" అనేది కన్‌ఫ్యూజన్ వచ్చింది. గ్రామ పంచాయితీ ఎలక్షన్స్‌కు ప్రోగ్రాంపెట్టుకొని 29మే లగాయతు 8జూన్ వరకు—ఈ పీరియడ్‌లో కంప్లీటు కావాలని పెట్టుకొన్నాము. ఒరిజినల్ ఆక్టులో మనం ఆక్టుప్రకారం first meetingలో, ఎలెక్షన్సు అయిన గ్రామపంచ్‌లు ఆఫీసులోకి వస్తారని పెట్టుకొన్నాము. ఈ elections programme, chalk out చేసేటప్పుడు అనుమానాలు వచ్చినవి ఏమిటిది?—ఇప్పుడున్న సర్‌పంచ్ యొక్క పీరియడ్ 30th జూన్ వరకు పెట్టాము. కాని కొత్తగా ఎలెక్షన్సులోవచ్చినవారు first meetingలో మెంబర్సు అవుతారుగదా, అని అనుమానం వచ్చింది. దానిని clarify చేయడానికి, ఛాన్సిని

first meeting అన్నట్లయితే Original Act ప్రకారం వారు సభ్యులు అవుతారు గనుక ఆఫీసులోకి రావటానికి హక్కు ఉంటుంది. కనుక దానిని "first meeting" అనకుండ "special meeting" అని చెప్పాము. అయితే తరువాత "first meeting" ఎప్పుడు? First july తరువాత అయిన మీటింగు ఫస్ట్‌మీటింగా? ఎప్పటినుంచి కొత్తవారు ఆఫీసులోకివస్తారు—అనే ఉద్దేశం చెప్పడానికి ఇది పెట్ట బడింది. Elect అయిన లగాయతు five years period అని పెట్టుకున్నాము. 1st Julyనుంచి 5 సంవత్సరాల పీరియడ్ మామూలుగా వస్తుందని పెట్టుకున్నాము. అయితే ఇదివరకు ఉన్నవారు 1st July వరకు అని పెట్టుకున్నాము. అయితే 1st July కూడ apply అవుతుందా అనేది clear చేయడానికి "up to 30th June" అని పెట్టుకున్నాము. ఇవి ఆర్డినెన్సులో ఉన్న అంశాలు. ఈ సమయాన్ని పురస్కరించుకొని ఈ బిల్లులో ఇంకా కొన్ని సవరణలు తేవలసివచ్చింది. మన ఒరిజినల్ ఆక్టు సెంట్రల్ గవర్నమెంటుకు పోయినప్పుడు వారు కొన్నిసూచనలు చేశారు. Cantonment area, mention చేశారు గనుక ఇది సెంట్రల్ గవర్నమెంటు అక్టుప్రకారం govern కాబడుతోంది. గనుక దానిని Local Authority నుంచి exclude చేయాలని చెప్పారు. ఆ విధంగా సవరించడానికి ఇందులో ఒక అమెండ్‌మెంట్ పెట్టాము. ఈ election, 1st day కాకుంటే next day అని పెట్టుకుంటారా? next day కాకపోతే దానిగతి ఏమికావాలి? అందువల్ల ఏ దినమైనా 3rd day, 4th day పెట్టుకొనుటకు అదికూడ కల్పించుకొన్నాము.

Disqualificationsలో village officersను disqualify చేయుటకు ఎలా పెట్టుకున్నామో, అలాగే ముఠాదార్లనుకూడ disqualify చేయాలని—Law Departmentవారిని consult చేస్తే చెప్పారు—ముఠాదార్లుకూడా officers క్రిందవస్తారుగనుక వారినికూడ exclude చేయాలని చెప్పారు. ఈ Disqualification ఎప్పటినుంచి అంటే—Representation of Peoples Act లో scrutiny నుంచి అని ఉన్నదిగనుక అప్పటినుంచి disqualify కావాలని ఫన్నతం పెట్టుకున్నాము. తరువాత క్లాజు 7లో ఉన్నది ఏమంటే—Original Act, sub-section(3) of Section 26లో 'elected'అని పెట్టాము. ఇంకొకచోట appoint' అని పెట్టుకున్నాము. అందువల్ల ఇప్పుడు తెచ్చిన amendment—In the place of appointed, it should read as elected అని పెట్టుకున్నాము. Taxకు appeal చేసేటప్పుడు half year అని పడింది — ½ year ఉన్నట్లు one yearఉండాలి గనుక, ఆ విధంగా సవరించాలని పెట్టుకొన్నాము. ఈ విధంగా ఆర్డినెన్సుతోపాటు కొన్ని అమెండుమెంట్సుకూడ తీసుకురావడం సంభవించింది.

గౌ సభ్యులు మాట్లాడుతూ ఎలెక్షన్సులో జరిగినవని కొన్ని విషయాలు చెప్పారు. కలెక్టరు నామినేషన్ చేసేటప్పుడు indiscriminateగా ఇష్టంవచ్చినట్లు కాంగ్రెసుపార్టీకి సంబంధించినవారిని చేస్తున్నారని చెప్పారు. అందుకనే మేము ఆర్డర్సు ఇచ్చాము. ప్రభుత్వంపైన అటువంటి అభాండాలువేస్తారని clear orders ఇచ్చాము. ఏ పంచాయితీలనుంచి ఎలెక్షన్సు కావో, అక్కడ nominationsచేసేటప్పుడు ఇప్పుడున్నటువంటి existing సర్ పంచ్‌లను నామినేట్ చేయాలని చెప్పాము—కాని ఒకటి రెండు కేసులు జరిగిపోయాయి, అది వప్పుకుంటున్నాము. ఈ ఆర్డర్సు ఇచ్చేలోపల కొన్ని పంచాయతీలలో కలెక్టర్సు నామినేట్ చేశారు. ఇది నా స్పృహకువచ్చి అప్పాజిషన్ మెంబర్సు విమర్శిస్తారని, తమఇష్టం వచ్చినవారికి ప్రభుత్వం నామినేట్ చేయించి ఉంటుందని అంటారని, తక్షణమే ఆఫీసర్సుతో కూర్చొని ఆర్డర్సు జారీచేశాము. సింబల్సు విషయమై చెప్పారు. జరిగిందేమో జరిగిందని ముందు వచ్చే ఏలెక్షన్సులో సరిపెట్టుకోమని చెప్పారు. అది గమనిస్తామని చెబుతున్నాను—రాజగోపాలనాయుడుగారు చెప్పిందివింటే—ఆశ్చర్యంవేసింది, ఆయన ముందుకు పోతున్నారా, వెనక్కు పోతున్నారా, అనే అనుమానం వచ్చింది. ఈ three tier system ఏమిటి? అన్నారు. డెమాక్రసీలో, పంచాయితీరాజ్‌లో ప్రజలకు అధికారం వప్పగించాలనే ఉద్దేశంలో three tier system పెట్టుకుంటే, ఆ సిస్టంఏమిటి అన్నారు. ఆశ్చర్యంవేసింది. Numbering of wards గురించి చెప్పారు. చీఫ్ మినిస్టరుగారు జనరల్ డిస్కషన్‌లో జవాబు చెప్పారు. ఒక విధానం—1-100, 100-200 ఈ విధంగా పెట్టుకున్నామని, అనుమానం లేకుండా సిస్టమేటిక్‌గా పెట్టుకున్నామని చెప్పారు. అదేవిధంగా పెట్టుకున్నాము. రిజర్వేషన్స్, వుమెన్‌సీట్స్, సక్రమంగా చేయలేదని ఇష్టంవచ్చినట్లుగా చేశారని అన్నారు. స్త్రీలకు ప్రాతినిధ్యం ఇవ్వాలని అనుకొన్నాము స్త్రీలు సర్ పంచ్‌లుగా రావటంలేదు వుమెన్ పాపులేషన్ ఎక్కువగా ఉండే వార్డ్‌లలో స్త్రీలకు ప్రత్యేకంగా కేటాయించాలన్నాము. ఆ విధంగా చేశాము, అది సక్రమంగా లేదంటే నాకుబోధపడటంలేదు. ఒకవేళ, వుమెన్ ఎక్కువమంది ఉన్నచోట్ల వదలిపెట్టి తక్కువఉన్న వార్డులలో చేశారా? అట్లా జరిగితే అది పొరపాటు. అటువంటి పొరపాట్లు ఉంటే, నా దృష్టికితెస్తే అవి సరిదిద్దటానికి నేను సిద్ధంగాఉన్నాను. అపోజిషన్ కేండిడేట్స్ నామినేషన్ పేపర్స్ కేన్సిల్ చేయించారని రాజగోపాలనాయుడుగారు అన్నారు. అదెట్లా జరుగుతుందో అర్థంకాదు. నామినేషన్ పేపర్స్ రిసీవ్ చేసుకొనే ఆఫీసర్స్ ఎట్లా కేన్సిల్ చేస్తారో చెప్పండి. అటువంటిది జరగకూడదనిచెబుతున్నాను. ఈ విషయంలో స్పృహతప్పకుండా చేయవలసిందని మేము క్లియర్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము; ఆర్డర్స్ ఇచ్చాము.

అటువంటి విషయాలలో ప్రభుత్వంగాని, కాంగ్రెస్ పార్టీగాని జోక్యం కలిగించుకోదని చెబుతున్నాను. వేంకటేశ్వరరావుగారు ఎలక్షన్స్ జరిపే రోజును పెద్దగా పోడిగించినారని చెప్పినారు. మొదటిరోజున కాకపోతే రెండవరోజున—అని అన్నాను. రెండవరోజునకూడ కోరం లేకపోతే...అటువంటివి అనుభవంలో వచ్చాయి. అందువల్ల ఇది చేయవలసివచ్చింది

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు:— మొదటిరోజున జరగవలెనని మనం పెట్టుకొన్నప్పుడు, ఆ విధంగా జరగకపోతే, దానికి ఏవో కారణాలుండాలి. కారణాలు లేకుండా—జరగలేదంటే ఎట్లా ?

డా. ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య :— ఆ కారణాలు వెంకటేశ్వరరావుగారికి తెలియను. ఎలక్షన్స్ జరగనివ్వకుండా మెంబర్స్ ఆబ్సెంట్ అవుతారు. ఎన్నిరోజులు ఆబ్సెంట్ అవుతారు? ఒకరోజు, రెండురోజులు, మూడురోజులు. అందుకని మేము—గవర్నమెంట్—ఆ బేసిస్ పెట్టుకొన్నాము.

శ్రీ ఎ. విశ్వేశ్వరరావు:— మొదటిరోజు జరగకపోతే, మరునాడు జరగటానికి ప్రయత్నంచేసిన గ్రామాలు ఉన్నాయా? ఉంటే ఆ గ్రామాల లిస్టు ఇప్పిస్తారా? మీరునాడు జరిపిన గ్రామాలు ఎన్ని ఉన్నవి? ఎందుకు జరపటానికి విఫలము అయినారు?

డా. ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య:— ఆవన్నీ అనుభవంలో ఉండబట్టే ఇది పెట్టుకొన్నాము. ఈ కర్మకాండ జరిగినతర్వాత తప్పకుండా ఆ లిస్ట్ మీకిస్తాను.

శ్రీ వంకా సత్యనారాయణ ఏవో నాలుగు విలేజెస్ ఉంటే ఒకటో విలేజ్‌కు నోమినేట్ చేసినారు, కోవ్వూరు తాలూకాకు సంబంధించిన మూడు విలేజెస్‌కు సంబంధించి చేయలేదనిచెప్పినారు. అక్కడ స్టే వచ్చిందా ఉన్నదేమో తెలియదు. ఆ విధంగా ఎందుకుజరిగిందో తెలియదు. అట్లా జరగకూడదనిమాత్రం చెబుతున్నాను. ఆ విధంగా జరగటానికి ఆస్కారంలేదని చెబుతున్నాను. బహుశా మోనిసై స్టే వగైరా ఉండవచ్చును. లేకపోతే ఆ విధంగా ఎట్లా జరుగుతుంది? కలెక్టర్ తప్పకుండా నామినేట్ చేస్తారు. తర్వాత, పావిలాల గోపాలకృష్ణయ్య గారు మాట్లాడుతూ నెహ్రూగారు మనచేతిలోపెట్టి మనము దుఃఖసముద్రములో మునిగినపుడు తర్డర్ ఇస్యూచేసిపోతున్నారు. ఆ రోజు మనకు నెహ్రూగారు గతించిన వార్త 2 గంటలకు వచ్చింది మన అసెంబ్లీ ఉదయం 10-30 నుండే మొదలు అవుతాయి కాబట్టి, బహుశా ఆ రెండు గంటలకు ముందు ఇస్యూ చేసి ఉంటారని మనవిచేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— ఆ రోజు హైకోర్టు జడ్జిమెంట్ వచ్చింది. ఆ జడ్జిమెంట్ ఎప్పుడు ఇచ్చారు? తెల్లవారుఝామున ఇచ్చారా?

డా. ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య:— హైకోర్టువిషయం వాకు తెలియదు. మా ఆర్డర్ సంగతిమాత్రం చెబుతున్నాను. ఎలక్షన్స్ కాగా జరగాలని, ఇప్పుడు ఉన్నటువంటి లోపాలు సరిదిద్దటానికి ఇదివరకు చట్టంలోలేని అంశాలను పెట్టాలనే ఉద్దేశ్యంతో యీ సవరణబిల్లు తీసుకురాబడిందని మనవిచేస్తున్నాను.

శ్రీ వి. సత్యనారాయణ:— కొవ్వూరు మునిసిపాలిటీలో 5 గ్రామాలు కలిపారు. అది ఇంకా మునిసిపాలిటి కానేలేదు. పంచాయితీబోర్డు ప్రెసిడెంట్ కొవ్వూరు నుండి వామినేషన్ లేదు. అట్లాగే తతిమ్మా ఐదుగ్రామాలకు లేకుండా ఒకటే గ్రామాన్ని వామినేట్ చేయడం జరిగింది. ఆ కేసు హైకోర్టులో లేదు. అది నా స్పెసిఫిక్ ఎలిగేషన్. అలాగే, తణుకును మునిసిపాలిటీగా డిక్లేర్ చేసారు. కాని, ఇంకా అబ్జక్షన్స్ కాల్ ఫర్ చేశారు. కాని, తణుకునుండి పంచాయితీబోర్డు ప్రెసిడెంటును నామినేటు చేయలేదు. చాపిత్రక్కవ ఉన్న ఘుండపాకనుండి— మేము రిప్రజెంటేషన్ చేసినతర్వాత—కలెక్టర్ నామినేట్ చేశాడు. మండపాక నుండి నామినేట్ నేసినపుడు, తతిమ్మా ఐదుగ్రామాలనుండి ఎందువల్ల వామినేట్ చేయలేదు? అది కేవలం పొలిటికల్ ఇంటర్ ఫియరెన్స్‌వల్ల జరిగింది అని వాయ్లెక్క డైరెక్ట్ ఎలిగేషన్. దానికి మంత్రిగారు స్పష్టమైన వివరణ జవాబు చెప్పలేదు. అది ఒకసారి తమరు ధృవపర్చి ఎంక్వయిరీ చేయించండి.

డా ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య:— విచారణ చేసి తప్పకుండా వారికి అందజేస్తాను.

Temprorary Chairman: The question is:

"That the Andhra Pradesh Gram Panchayats (Amendment) Bill, 1964 be read a first time."

The motion was adopted.

Sri M N. Lakshminarsaiah: Sir, I beg to move:

"That the Andhra Pradesh Gram Panchayats (Amendment) Bill, 1964 be referred to the Regional Committee for consideration and report".

Temporary Chairman: Motion moved.

(Pause)

Temporary Chairman ; The question is :

"That the Andhra Pradesh Gram Panchayats (Amendment) Bill, 1964 be referred to the Regional Committee for consideration and report".

The motion was adopted.

The Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1964.

Sri M.N Lakshimnarasiah : Sir, I beg to move :

"That the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1964, be read a first time"

Temporary Chairman : Motion moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్, నేను ఒక అబ్జక్షన్ రెయిజ్ చేస్తున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాధం:— ఇందులో చాలా అబ్జక్షన్స్ ఉన్నవి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— అధ్యక్షా, మొట్టమొదట లీవ్ ఆఫ్ ది హౌస్ తీసుకొన్న బిల్లుకు, ఇవాళ పబ్లిష్ అయి, మన ముందుకు వచ్చిన బిల్లుకు అబ్జక్ట్స్ అండ్ రీజన్స్‌లోనే చాలా ప్రధానమైన మార్పు వచ్చింది. ఆ మార్పు ఎవరూ చేయటానికి వీలు లేదు. స్పీకర్ కు వచ్చేటప్పుడు—

The Speaker shall decide on the admissibility of a motion and may disallow a motion or a part thereof.

Under Rule 97, any member desiring to move for leave to introduce a Bill shall give notice of his intention and shall, together with the notice, submit a copy of the Bill and explanatory Statement of Objects and Reasons which shall not contain argument, provided that the Speaker may, if he thinks fit, revise the Statement of Objects and Reasons.

ఏ స్టేజిలో? హౌస్‌కు రాకపూర్వము స్పీకర్‌కు ఇచ్చినట్లయితే దాంట్లో వారు ఎప్పుడైనా మార్పు చేయవచ్చును. అయితే గవర్నమెంట్ బిల్స్ వచ్చినపుడు ఏమి అవుతుందంటే—

As soon as may be after leave to introduce a Bill has been granted, the Bill with the Statement of Objects and Reasons shall be published in the Gazette, provided that the Speaker may order the publication of any Government Bill with the Statement of Objects and Reasons in the Gazette although no motion has been made for leave to introduce the Bill and in such a case it shall not be necessary to move for leave to introduce the Bill and, if the Bill is afterwards introduced, it shall not be necessary to publish it again. (Rule 103)- అంటే ఏమిటి? 3 స్టేజెస్ ఉన్నవి. నాన్ అఫీషియల్ బిల్లు అయితే మనం లీవ్ ఆఫ్ ది ఇంట్రడక్షన్‌కు ఇస్తాము. లీవ్ ఇచ్చేటప్పుడు అందులో ఏవైనా తప్పులు ఉంటే స్పీకర్ అన్ని తప్పులు దిద్దవచ్చును అది ఇచ్చేసేయవచ్చు. ఎప్పుడైతే లీవ్ ఆఫ్ ది హౌస్ వస్తుందో, ఆ లీవ్ ఆఫ్ ది హౌస్ వచ్చినపుడు—

As soon as may be after leave to introduce a Bill has been granted, the Bill with the Statement of Objects and Reasons shall be published in the Gazettee.

ఇక ఎవరికి హక్కు లేదు. సెక్షన్ 3 లో ఇది మొత్తం తీసివేశారు.

Though sub-section (3) of Section 3 early envisages the reconstitution of any panchayat samithi in respect of a block which is redelimited, it has been contended that certain writ petitions filed in the High Court recently in the State that the absence of a specific provision in express terms enabling redelimitation vitiates the redelimitation of Blocks effected in a number of cases preceding the reconstitution of Panchayat Samithis.

దీనిలో objects and reasons చూసేటట్లయితే "Opportunity is also taken to make certain other amendments to the Act which have become necessary. The following are the important amendments made :—

(1) Section 3 (3) of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act, 1959 implies that re-delimitation of a Block can be effectet by the Government before reconstisuting a Panchayat Samithi therefor. However, it is now proposed to make an express provision for re-delimiting any Block by increasing its area and for forming a new

Block by separation of any area from a Block or by uniting two or more Blocks or parts thereof or by uniting any area to a Block or part thereof and for specifying the name of such new Block — vide Clause 2 of the Bill."

అంటే main గా ఎందుకైతే తీసుకువచ్చారో ఆ clause ను దీనిలోనుంచి తొలగించడం జరిగింది. Objects and reasons లో Bill యొక్క ఉద్దేశ్యం ఏమిటి? High court లో writ petitions ఉన్నాయి గనుక వాటిని circumvent చేయడం ఎట్లాగా అని ఆలోచించారు. ఇందాక స్పీకరుగారు అడిగారు. High court లో ఉన్నట్లు specific గా ఎక్కడ ఉన్నదని వారు అన్నారు, ఇందాక మా దగ్గర కాగితాలు లేవు, ఇప్పుడు మేము చెప్పనక్కర లేదు. గవర్నమెంటే చెప్పింది. "It has been contended in certain writ petitions filed in the High Court recently in the State, that the absence of a specific provision, in express terms enabling re-delimitation.. " అంటే వాటిల్లో ఇట్లా ఉన్నది అని నాకు యింకో అభిమానం ఉన్నది. ఆ judgement గవర్నమెంటుకు వ్యతిరేకంగా పోతుందని Judge ఎవరైనా చెప్పారా? దానిమీద judgement వచ్చిన తరువాత అది మనకు కష్టంగా ఉండేట్లయితే అప్పుడు బిల్లు తీసుకు రావడానికి ప్రాధాన్యం కలుగుతుంది. గాని, ప్రపంచంలో యిది ఏదైన whispering వచ్చిందా ? Judges వీళ్ళకు చెప్పారా ? Judges చెపుతారని ఊహించుకొని యిది చేశారా? ఊహించుకొని చేయడం అయితే తప్పు అవుతుంది. రెండు పాయింట్లు ఉన్నాయి. అసలు ఉద్దేశించడం మొదటి తప్పు. ఉద్దేశించిన దానిని మళ్ళీ దగ్గర చూసుకొని గాభరాపడి దీనిలో నుంచి delete చేద్దామని చేసేటప్పటికి, Merits లోకి నేను పోవడంలేదు, procedure లో తప్పు వచ్చింది. Procedure ఏమిటంటే — ఒక బిల్లు మనం ఎప్పుడైతే House కు పంపిస్తామో, అప్పుడు స్పీకరుగారు ఏదైన ఉన్నట్లయితే objects and reasons లో సరిచేయవచ్చు. చేశారు. చేసిన తరువాత next procedure, It will come to the leave of the House or if the hon. Speaker allows, he may send the Government Bills for publication. Here he was kind enough to say that it must come to the leave of the House. It has come to the leave of the House. So it is the property of the Assembly and nobody else and nobody can delete or add or substract as it happens to be the property of the Assembly. As such this is a wrong procedure. It is not the thing which was introduced in the Assembly as such It must be rejected

and fresh Bill as it was introduced must come. Procedurally it is wrong. Please give the ruling.

మిష్టర్ డెప్యూటీ చైర్మన్:— ఇంక ఎవరైన మాట్లాడుతారా?

శ్రీ తెన్నేటి విశ్వనాధం:— మంచి చెడ్డ విషయం ఆలోచిస్తున్నాము. అందు చేత finality లేదు. మినిస్టర్ గారు చెబితే వారు చెప్పింది right అయినట్లయితే మేము ఊరుకుంటాము.

శ్రీ పి. వి. నరసింహారావు:— వారు ఏమి చెప్పదలచుకున్నారో చెప్పిన తరువాత మాట్లాడుతాను.

శ్రీ తెన్నేటి విశ్వనాధం:— అది బాగానే ఉంది. ఇప్పుడు చేసేది రైటాతప్పా అని. వారి అభిప్రాయం కూడ చెబితే సమగ్రంగా మేము చెపుతాము. మేము చెప్పేది ఏదైనా మామూలుగా కాదనవచ్చు.

శ్రీ పి. వి. నరసింహారావు:— ఒకే మాటలో చెప్పాలంటే right అని చెపుతాను. యింకొకటి అనుకోవలసిన అవసరం లేదు. ఇంకోటి చెప్పడానికి వేరే లేదు. Right అని నేను అనుకుంటున్నాను. ఎందుకు wrong అనుకుంటున్నారో అదంతా చెప్పి నాకు అవకాశం యిస్తే జవాబు యివ్వడానికి బాగా ఉంటుంది.

శ్రీ తెన్నేటి విశ్వనాధం:— ఎందుకు wrong అనేది గోపాలకృష్ణయ్యగారు విపులంగా చెప్పారు. మొట్టమొదట we beg leave to introduce అని అడిగినారు. Leave వచ్చింది. వచ్చిన తరువాత గెజిట్‌లో publish చేయమన్నారు.

ఆ సమయంలో మార్పులు చేయకూడదు. ఆ సమయంలో ఎందుకు చేశారు. అది glaring గా తప్పుగా కన్పించింది. Statement of objects and reasons లో యిక్కడ ఆవేశ ఉపన్యాసాలలో ఏదో వచ్చింది. ఈ మోస్తరుగా యిందులో ఉన్నది పొరపాటు అయిపోతుంది అంటే వాదించారు. అమ్ము వేయడంలో ఎందుకు విళ్ళతో తగాయిదా అని ఆ sentence తీసి పారేశారు. Sentence తీసివేస్తే వారి అభిప్రాయం ఏమి? కోర్టులో pending గా ఉన్నటువంటి విషయంపైన చర్చ చేయకూడదు అనే objection పోతుంది గదా అని వారి ఉద్దేశ్యం కావచ్చును. Correctness of procedure కు ఏమైన value యివ్వక పోయినట్లయితే చాలా యిబ్బందిలో పడిపోతాము. Rules ఎందుకు చేస్తున్నాము? లేకపోయినట్లయితే వారికి ఎలాగ majority ఉన్నది. ఇంట్లో కూర్చుకే Law pass చేసుకోవచ్చు

(interruption) ఇంట్లో కూర్చొని మేము pass చేశాము అంటే అయిపోయింది. discussion అక్కరలేదు. Rules అనేటటువంటివి మనం నలుగురము కూర్చోవడం దానికి introduction publication వాటికి sanctity యివ్వడానికి ఇది democracy కాబట్టి ఆ rule కు value యివ్వాలి. అందులో వ్రాసిన sentence statement of objects and reasons లో వదలివేశారు. Taking the wind off the sails of the opposition. Opposition వారు గదా ఈ point ఎత్తారు. రేపు యిది validity విషయమై మాట్లాడుతారేమోనని ఆ sentence అందులోనుంచి remove చేశారు. మొదట లేకపోయినట్లయితే బాగా ఉండును. ఇందాక మంత్రి చేసినట్లుగా గవర్నమెంటుకు హక్కు ఉన్నది. ఏ legislation చేయడానికైనా హక్కు ఉన్నది. ఇప్పుడు వారిలాల గోపాలకృష్ణయ్యగారు

(Mr. Deputy Speaker in the Chair)

కూడ High Court తీర్పు వచ్చిన తరువాత మనం సవరించుకొనేందుకు హక్కు లేదని చెప్పలేదు. కాని అక్కడే argument pending గా ఉన్న సమయంలో ఆ విషయమై యిక్కడ మాట్లాడడం అసమంజసంగా ఉంటుందనే విషయం తెలిసి, ఆ విషయానికి సంబంధించిన legislation తేవడం అక్రమం. ఆవేళ ఈ objection రావడంవల్ల ఈవేళ ఈ sentence తీసివేసినారు. ఇది మంచి పనికాదు. మాతో చెప్పితీయాలి. Leave to introduce రోజున బిల్లు ఈ మోస్తరుగా publish చేశారు. ఈ రోజున అచ్చువేసినప్పుడు ఈ sentence పలానా కారణంచేత తీసివేశాము అని అయినా చెప్పాలి ఏమి లేనిదే rule, rule గానే అట్టేపెట్టేసి ఈ సభయొక్క గౌరవాన్ని పాటించకుండా, sentence తప్పించేసి నుళ్ళీ మామూలుగా మొన్నటి బిల్లు అచ్చువేశాము అని చూపించేటట్లయితే మనం దేనిమీద depend కాగలము. గవర్నమెంటు వారైన documents అవి తీసుకు వచ్చినట్లయితే వాటి మీద మేము value ఉంచుతాము. మొన్న publish చేసిన బిల్లే యివ్వాళ వచ్చినది అనుకుంటాము. ఆ నమ్మకానికి వీలులేకుండా యివ్వాళ అచ్చువేసేస్తూ చటుక్కున అందులో crucial sentence తీసివేశారు కాబట్టి noteచేశాము. లేకపోయినట్లయితే అసలు తెలియదు. దేవిమీదైతే వాదన బయలు దేరిందో ఆ sentenceఁ తీసివేశారు ఇది చాల తప్పు ఈ మోస్తరుగా ప్రభుత్వం ఎన్నడూ కూడ చేయకూడదని మనవిచేస్తున్నాను. ఇది introduction validityకి ఎంతవరకు వస్తుంది? Second reading discussion కు వస్తుందా? లేకపోతే యిది republish చేయాల్సా అని ఆయన point of order raise చేశారు. తమరు ruling యివ్వవచ్చు. ఈ మోస్తరుగా యిటువైన ఎప్పుడూ కూడ చేయవద్దు అని, మంత్రిగారు officeకు

direction యిస్తారని నా సంపూర్ణమైన నమ్మకంతో ఈ నాలుగు మాటలు చెప్పాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– Point of order ఏమిటో నాకు తెలియలేదు.

శ్రీ తెన్నేటి విశ్వనాధం:– Point of order ఆయన raise చేశారు. దాని మీద మీరు ruling యివ్వండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– అది repeat చేయమని అడుగుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:– Leave of the House మనం యిచ్చి నటువంటి బిల్లు ఏదైతే ఉన్నదో అది యధాతధంగా రాకుండా దానిలో crucial point ఏదైతే మేము తీసుకు వస్తున్నామో దానిని అందులోనుంచి తీసివేసి తీసుకు వచ్చే హక్కు ఎవరికీ లేదు. అది property of the Assembly స్పీకర్ గారుకూడ మార్చడానికి వీలులేదు. స్పీకరుగారికి మార్చడానికి హక్కు ఉన్నది అంటే ఎట్లా? Leave of the House కు పూర్వం యిచ్చిన దానిలో మార్చడానికి తప్పితే తరువాత మార్చడానికి వీలులేదు అని clear గా legislation లోనే ఉన్నది. ఇందాక చదివి వినిపించాను. మళ్ళీ చదివి వినిపించాలి అనేటట్లయితే చదివి వినిపిస్తాను.

Rule 97: "Any member desiring to move for leave to introduce a Bill, shall give notice of his intention, and shall, together with the notice, submit a copy of the Bill and an explanatory Statement of Objects and Reasons which shall not contain argument:

Provided that the Speaker may, if he thinks fit, revise the Statement of Objects and Reasons"

అధ్యక్షా, తమరు యిందాక లేరు కాబట్టి, repeat చేయమన్నారు కాబట్టి repeat చేస్తున్నాను.

"If a motion for leave to introduce a Bill is opposed..." Leave of the House అడగాలి. ఆ తర్వాత procedure ఏమిటంటే— "As soon as may be after leave to introduce a Bill has been granted, the Bill with the Statement of Objects and Reasons shall be published in the Gazette.

Provided that the Speaker may order the publication of any Government Bill with Statement of Objects and Reasons

in the gazette although no motion has been made for leave to introduce ....."

అంటే ఏమిటి? అప్పటికీ రాలేదు. అయితే అది గవర్న్మెంటు బిల్లు కాబట్టి స్పీకర్ గారు గనుక పర్మిషన్ యిస్తే అప్పుడు introduction అక్కరలేదు.

"...and in such a case it shall not be necessary to move for leave to introduce the Bill..."

Mr. Deputy Speaker: If no motion has been made it shall be not necessary to move for leave to introduce the Bill and if the Bill is afterwards introduced, it shall not be necessary to publish it again.

Sri Vavilala Gopalakrishnayya : I entirely agree, Sir. I am completely respecting it. There is no question about it So, what is the procedure? First, I send a Bill. Then the hon. Speaker looks to it. If he finds any procedural or grammatical mistake or anything, he can absolutely change the whole thing or re-write or do anything. But when it is left to the leave of the House, then it comes to the leave of the House But the hon. Speaker has the right to say that it can directly go to the press. Here what happened is : it is left to the Assembly to give the leave of the House. So, the property has come to the Assembly. As such the leave of the House was given from 'A' to 'Z' -- not a comma was changed, not a paragraph was changed. Then it goes to the press. Then only the Bill is accepted with the objects and reasons. So no body — either the Government or the hon. Speaker -- can touch it. The absolute authority is the Assembly and if it is necessary to change the Government has power only when it comes in the introduction stage when they can move an amendment stating that in the objects and reasons there is a certain amendment. So they can move it. But when once it is being brought for leave of the House, when once it has given the leave and when it is printed, no iota or comma or paragraph can be changed. No power is given according to rules. As such, I say Government has tampered with the statement and here it is the violation of the rules.

Mr. Deputy Speaker : Read rule 263 on page 78 -- Residuary Powers.

Sri Vavilala Gopalakrishanyya : No, Sir. Please excuse me. Residuary powers are only for any contingency. But here there is no contingency at all. They are for contingencies which are not provided for.

Mr. Deputy Speaker : There is nothing like that. The rules says : "All matters not specifically provided in these rules and all questions relating to the detailed working of these rules shall be regulated in such manner as the Speaker may from time to time direct "

Sri Vavilala Gopalakrishnayya : Yes, what is that ? I say residuary power is there when specifically it is not mentioned. When specifically it is clear, the hon. Speaker or any body has no right to touch even a paragraph or comma of it.

Mr. Deputy Speaker : It does not say that. It is not there. He could give a directive. .....

Sri Vavilala Gopalakrishnayya : No, Sir. No Sir. Please excuse me.

Mr. Deputy Speaker : There is that implied meaning in that. It it expressly said. .....

(శ్రీ వి. వి. నరసింహారావు:— వారు అంటున్నట్లు— 'Specifically' ఎక్కడ వున్నదో చెప్పమనండి.

Sri Vavilala Gopalakrishnayya: It is the specific provision there, for "Bills originating in the Assembly". There is not even an iota of doubt. It is as specific as any thing. In the proviso to rule 97, it is specifically said : "Provided that the Speaker may. if he thinks fit, revise the Statement of Objects and Reasons". At what stage ? .....

Mr. Deputy Speaker : There is no such thing 'at what stage'. It is not mentioned.

Sri Vavilala Gopalakrishnayya : No, Sir. Rule 97 in the rule when it was left to the House. It has come to the House. The hon. Speaker was kind enough to leave the paper to the leave of the House. So, it has come to the leave of the House. Leave of the House was given. At this stage nothing has come. The point is right in time the leave of the House was taken and even the hon. Speaker or the hon. Minister who is in charge, never mentioned : 'I want to change it'. If it required change, they could have changed only at the introduction stage. As such there is no provision any where. It is very specific that when the Bill goes to the press, no body can touch. If it is touched it is touching the property of the Assembly and no body is entitled to it.

శ్రీ జి. లచ్చన్న:— తమరు 263 చూడమన్నారు.

Rule 263 లో "All matters not specifically provided in these rules..." ఇప్పుడు యీ విషయంలో "Specifically provided" కాలేదు అని చెప్పడానికి ఎక్కడా అవకాశం లేదు. స్పెసిఫిక్‌గా మోహన్ ఒక బిల్లు leave of the House కొరకు తీసుకొచ్చినప్పుడు ఏమి చేయాలనేది స్పష్టంగా చెప్పారు. Leave of the House లేకుండా స్పీకరుగారు ఏమి చేయవచ్చు అనేది చెప్పారు. స్పెసిఫిక్‌గా చెప్పనప్పుడు స్పీకర్‌గారు ఏమైనా చేయవచ్చుగాని, స్పెసిఫిక్‌గా యిందులో చెప్పారు కాబట్టి—

మిన్టర్ డిప్యూటీ స్పీకర్:— Residuary powers వున్నవి కాబట్టి—

శ్రీ జి. లచ్చన్న:— "Specifically" అని యిందులో వున్నది.

మిన్టర్ డిప్యూటీ స్పీకర్:— ఎక్కడ ఉన్నది ?

శ్రీ జి. లచ్చన్న:— తమరు దీని నొకసారి గమనించండి :

"Provided that the Speaker may order the publication of any Government Bill with the Statement of Objects and Reasons in the Gazette although no motion has been made for leave to introduce the Bill." తమరు యీ భాగాన్ని కలిపి చదవాలి.

No motion is made ఇప్పుడు motion ఒకటి move అయింది. Motion is moved. తరువాత తమరు చూడవలసింది — ఒక బిల్లు డ్రాఫ్టుతో House

యొక్క approval పొందింది. House యొక్క approval పొందిన డ్రాఫ్టును ఎవరైనా change చేయవచ్చునా? Can any body change it?

Mr. Deputy Speaker:- The Speaker.

Sri G. Latchanna :- The Speaker has no power.

Mr. Deputy Speaker:- Provided that the Speaker may, if he thinks fit, revise the statement of objects and reasons.

Sri G. Latchanna :- When no motion is made. తమరు ఆ క్లాజు కలిపి చదవాలి.

Mr. Deputy Speaker:- "Any member desiring to move for leave to introduce ..

Sri G. Latchanna:- "When no motion has been made for leave to introduce the Bill" అని స్పష్టంగా వున్నది.

"When no motion is made to take leave of the House for the Bill" అని అన్నప్పుడు స్పీకరుగారికి రైట్ వున్నది. Motion ఒకటి House approve చేసిన తర్వాత, మూడు రీడింగులు pass అయిపోయిన తర్వాత స్పీకరుగారు, చీఫ్ మినిస్టరుగారు కూర్చొని ఆ సెక్షన్స్ మార్చేయ వచ్చునా?

Can they do it ? What is this ?

Sri Tenneti Viswanatham :—It has been our misfortune, during the last two or three days.....

Mr. Deputy Speaker :— That there are two or three points of order coming on.....

Sri Tenneti Viswanatham :—No, what I am saying is : all on a sudden, some thing is thrown and it is read absolutely disjointed.

Mr. Deputy Speaker :—But what is changed here ? It is a change in the statement of objects and reasons.

Sri Tenneti Viswanatham:- Please let me say. They have made beautiful points. It is our misfortune that they are

not appreciated. One should thank them for bringing to light these great and subtle points. ఇద్దరూకూడా, లచ్చన్నగారు, వాఁలాల గోపాలకృష్ణయ్యగారు కూడా – they have made beautiful points తీసుకొచ్చారు దానికి తోడు ఇప్పుడేమి అంటున్నారు? Statements of objects and reasons మార్చడానికి power వున్నదని dis jointed గా, ఆకస్మాత్తుగా ఒక రూలు తీసుకుని తాము చదివేశారు. So, we are in great difficulty now. మీరు చదవక పోయినా బాగుండేది. Leave of introduction అడగనప్పుడు అది ఆయన ప్రాపర్టీ. వచ్చిన తర్వాత అది అసెంబ్లీ ప్రాపర్టీ అయింది. నేను చెప్పినట్లుగా—

When once it has come to that stage, it is like another man's wife : no body else can touch it అది తీసుకొచ్చి అచ్చు వేయడంలో కొన్ని sentences తప్పించడం అది చాలా అక్రమం. ఈ రూలు దానికి apply కాదు. ఆ పుస్తకం పుచ్చుకుని అది మీ అంతట మీరు చదవండి దయచేసి.

Mr. Deputy Speaker:— Provided that Speaker—

శ్రీతెన్నేటి విశ్వనాధం:— పొర్హిబిటెడ్ ముందు...ప్రొవిజో చదవండి. లీవ్ టు ఇంట్రడ్యూస్ అడగని సందర్భంలో ప్రవేశిన ప్రొవిజో అది. లీవ్ టు ఇంట్రడ్యూస్ అడిగినతరువాత, లీవ్ హౌస్ యిచ్చిన తరువాత అది హౌస్‌లోనే గాని మార్చడానికి వీలులేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— స్పెసిఫిక్‌గా ఎక్కడా లేదుకదా, వుంటే చూపండి. లీవ్ యిచ్చిన తరువాత, మార్చడానికి స్పీకరుగారికి హక్కు లేదని ఒక సెంటెన్సు చూపించండి.

శ్రీ తెన్నేటి విశ్వనాధం:— స్పీకరుగారికి హక్కులేదు. మంత్రిగారికిలేదు. మీకు, నాకుకూడ ఆ హక్కులేదు. ఆ హక్కు హౌస్‌కు ఉన్నది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— అది ఎక్కడ వున్నదో

శ్రీ తెన్నేటి విశ్వనాధం:— ఎక్కడవుందంటే ... కుందేటికి కొమ్ము వెతకమంటే ఎట్లా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— స్పెసిఫిక్‌గాలేదు కనుక రెసిడ్యువరీ పవర్స్ వస్తాయి.

శ్రీ తెన్నేటి విశ్వనాధం:— రెసిడ్యువరీ పవర్ స్పెసిఫిక్‌గా ఒక ప్రొసీజర్ ప్రిస్క్రైబ్ చేసినదానికి కాదు. ఏదీ ప్రిస్క్రైబ్ చేయకుండా వుండిపోయే దానికి రిసిడ్యూవరీ పవర్ వస్తుంది. ఇక్కడ లీవుకు అడగకముందు ఆయన మార్చవచ్చును అని వున్నది

By implication it is absolutely clear that he can do nothing else after once leave of the House is taken.

అంతకంటె స్పెసిఫిక్‌గా ఇండియాలో ఎవరూకూడ చెప్పలేరు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— తమ కన్వెన్షన్ కరెక్టు అని తీసుకుంటేకూడ ఒకసారి లీవ్ —పర్మిషన్ యిచ్చినతరువాత స్పీకరుగారికి ఆబ్జక్ట్స్ అండ్ రీజన్సులో మార్చడానికి...

శ్రీ తెన్నేటి విశ్వనాధం:— రూల్సులో ఎక్కడకూడ మనిషికి రెండుకాళ్ళు వుండాలనిలేదు.

శ్రీ కె. ఎల్. నరసింహారావు:— పట్టుదలలకు వచ్చి రూల్సుకు భంగంగా, ఆచరణకు భంగంగా సాగిపోవడానికి సిద్ధపడితే చెప్పడానికిలేదు. కాని సాధారణంగా పేపర్ లెయిడ్ ఆవ్ ది టేబిల్ ఆఫ్ ది హౌస్ ఉన్నట్లయితే అది హౌస్ ప్రాపర్టీ అనేది స్పష్టం. అనేక సందర్భాలలో చైర్ నుంచి రూలింగ్స్ యివ్వడం, రూల్సులో వుండడం జరిగింది. ఇది పేపర్ లెయిడ్ ఆవ్ ది టేబిల్ కూడ కాదు, మోషను రూపంలో లీవ్ ఆఫ్ ది హౌస్ కోరి, లీవ్ తీసుకున్నారు. పబ్లిష్ చేయడానికి ప్రభుత్వానికి పర్మిషను యిచ్చాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— మీరు ఇందాక చెప్పినదే రిపీట్ చేస్తున్నారు...

శ్రీ కె. ఎల్. నరసింహారావు:— రెసిడ్యువరీ పవర్స్ అన్ని సందర్భాలలోను వాడుకోవటానికి అధికారం ఉన్నదనే పద్ధతిలో మాట్లాడుతుంటే మరి రిపీట్ చేయవలసివుంటుంది లీవ్ ఆఫ్ ది హౌస్ పొందినదానిని ఛేంజి చేయడానికి స్పీకరుకు ప్రత్యేకాధికారం వున్నది అనుకోవడం భ్రమ, అది సరైనదికాదని మనవి చేస్తున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాధం:— పవర్ వుందన్నారు, మీరు స్పీకరుగారిని అడిగారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:—అడిగాను. అడిగిన తరువాత వారు డైరెక్షను యిచ్చారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—రైటో, తప్పో — మీరు చేశారంటే మేము మామూలుగా వూరుకుంటాము.

శ్రీ జి లచ్చన్న :—అధ్యక్షా, ఇందులో రూలు స్పెసిఫిక్‌గా ప్రాసుకున్నాము. హౌస్ అప్రూవ్ చేసిన డ్రాఫ్ట్ మార్చకూడదని ఎక్కడయినా వున్నదా అని తమరు ప్రశ్న వేశారు. మార్చవచ్చునని ఇందులో లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— రెసెడ్యువరీ పవర్‌లో తీసుకోవచ్చునని.....

శ్రీ జి. లచ్చన్న :—ఒక ప్రొసీజర్ స్పెసిఫిక్‌గా చెప్పనప్పుడు అది వస్తుంది. మోషను లేనప్పుడు స్పీకరుగారు ఏమి చేయవచ్చునో 97 లో చెప్పారు. 103 లో మోషన్ ఉన్నప్పుడు ఏమిచేయాలో చెప్పారు. అట్లా చేప్పినప్పుడు ఇది స్పెసిఫిక్‌గా లేదని ఆర్గుమెంటు తేవడం సవ్యమైనది కాదని నా మనవి. స్పెసిఫిక్‌గా వున్నది.

Mr. Deputy Speaker:—Anyway we shall cut short the discussion; the Speaker has allowed it.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :— రూలు 91 లో..... "A member in whose name a resolution stands on the list of business may, when called on, withdraw the resolution in which case he shall confine himself to a mere statement.

(2) A member who has moved a resolution or amendment to a resolution, shall not withdraw the same except by leave of the Assembly.

Mr. Deputy Speaker :— It is not amendment or any resolution that he is withdrawing. Neither the Amendment is being withdrawn nor the resolution is being withdrawn. It is only change in the statement of Objects.

Sri V. Visweswara Rao :—He moved the motion in the form of a Bill. This is a Bill; by a motion he moved it.

Mr. Deputy Speaker:—He has not made any amendment in the Bill itself – only the Statement of Objects is changed.

Sri V. Visweswara Rao :— Even the statement of objects – it is part of the Bill. We generally accept the statement of objects along with the Act.

*Mr. Deputy Speaker :—*It does not form part of the Bill.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—అసలు స్టేట్‌మెంట్ ఆఫ్ ఆబ్జక్ట్స్ అండ్ రీజన్స్‌లో ఎందుకు మార్చదలచుకున్నారు? అది వున్నట్లయితే బిల్లుకు fatal అనేనా ?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—స్టేట్‌మెంట్ ఆఫ్ ఆబ్జక్ట్స్ బిల్లు ఉద్దేశాలు ఎక్స్‌ప్లయిన్ చేయడానికి నోటినుంచి చెప్పడానికి..... బిల్లులో ఇంట్రడ్యూస్ చేస్తారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—మొదట పబ్లిష్ చేసిన అబ్జక్ట్స్ అండ్ రీజన్స్‌లో ఒక సెంటెన్స్ వున్నది. అది ఎందుకు తీసేస్తామన్నారు దానికి కారణం వారు చెప్పలేదు. స్పీకరుగారికి చెప్పాము వారు ఒప్పుకున్నారు అనికూడ చెప్పలేదు. చెప్పకుండా అచ్చువేసి తెచ్చారు. ఇది రాంగ్ ప్రొసీజర్. తమరు ఆలోచించండి. ఆ సెంటెన్సు వుండడంవల్ల బిల్లుకు, డిస్క్రషనుకు ఫాటల్ అవుతుందని మనసులో అనుమానం వుండడం వల్లకదా ఆ సెంటెన్సు తీసేశారు. ఆ సెంటెన్సుతోపాటు హౌసులో లీవ్ తీసుకున్నారు.

Speaker also is bound by the Rules.

మీరుచేస్తే మేము ఏమి చేస్తామండి అని కరెక్టేకి అన్నాను.

That does not mean that we should systematically violate rules although we have no power to do it.

అచ్చన్నగారు చెప్పినట్లు బిల్లు ఇంట్రడక్షను అయినతరువాత ఏమి చేయాలో అందులో ప్రొసీడున్నది. బిల్లు ఇంట్రడ్యూస్ కాకపూర్వం వున్న ప్రొవైజో మీరు చదువుతున్నారు, ఇది చాలా ఆక్రమమైనదికాబట్టి Government must make some amends.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— స్పీకరుగారు ఎట్లాగూ అలా చేశారు...

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—We are grateful to you for the information. కాని మీ రీజనువల్ల తీసేశామన్నారు?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:— ఏ రీజనువల్ల తీశారో— Now that h wanted to know whether the Speaker has allowed or not I just gave the information. The Speaker allowed it.

శ్రీ తెన్నేటి విశ్వనాధం:— ఇంతసేపునుంచి యిది జరుగుతుంటే వారేమీ చెప్పలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— పాయింట్ ఆఫ్ ఆర్డర్ వచ్చినందువల్ల చెప్పలేదను కుంటాను...He would say on the floor of the House.

శ్రీమతి ఎ. కమలాదేవి:— మంత్రిగారేమయినా చెబుతారేమోననికూడ అడిగాము.

శ్రీ వి. వి. నరసింహారావు:— పాయింటు ఆఫ్ ఆర్డర్ రెయిజ్ అయిన ప్పుడు అది ఎక్స్‌ప్లనేషన్ వల్ల సాల్వ్ అయ్యేదికాదు. రూలింగువల్ల సాల్వ్ అవు తుంది. వారు పాయింట్ ఆఫ్ ఇన్‌ఫరమేషను అడిగితే చెప్పడానికి అవకాశం వుండేది. వారు tamper చేశారని ప్రారంభిస్తేమేము చెప్పేది ఏమి వుంటుంది? వావిలాల గోపాలకృష్ణయ్యగారు tamper అనికూడ అన్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— పాయింట్ ఆఫ్ ఇన్‌ఫరమేషన్ అడగలేదు.

(Mr. Speaker in the Chair)

శ్రీ తెన్నేటి విశ్వనా ం:— అధ్యక్షా, ఇందులో స్టేట్‌మెంటు ఆఫ్ ఆబ్జక్ట్స్ అండ్ రీజన్సులో ఒక సెంచెన్సు తాము తీశేశారుట. అది మొదటిలో వారు చెప్పినా కొంతవరకు బాగుండును. డిస్కషనుకు వచ్చాక మధ్యలో స్పీకరుగారు అలా చేశారు అన్నారు. స్పీకరుగారికి పవర్ వుందాలేదా అనే పాయింటు యిది. అసెంబ్లీలో లీవ్ ఫర్ ఇంట్రడక్షన్ యిచ్చిన తరువాత బిల్లుకు ఫాటల్ అయిన సెన్టెన్స్ తీసేయడానికి స్పీకరుగారికి కూడ పవర్ లేదని నా [illegible] పాయింటు ఆఫ్ ఆర్డర్ తెచ్చాము. వారే మొట్టమొదటలో యీ బిల్లు పబ్లికేషనులో, ఇట్లా జరిగింది. సెంచెన్సు తీసి పబ్లిష్ చేశాము, స్పీకరుగారి పర్మిషను తీసుకున్నాము, అని చెప్పినట్లయితే యీ డిస్కషను మరొకవిధంగా వెళ్ళును. మధ్య ఎంక్వయిరీలో వచ్చింది స్పీకరుగారు తీసేశారని. ఎందుకు తీసేశారు అనేది వారు చెప్పలేదు. టాంపర్ అనేమాట వాడారు కాబట్టి మేము మాట్లాడదలచుకో లేదు అంటున్నారు. జరిగినదానిని మంత్రులు చెప్పడం విధాయకం. స్పీకరుగారికి

నా మనవి ఏమంటే—ఉన్న రూల్సుప్రకారం కూడ లీవ్ ఫర్ ఇంట్రడక్షన్ వాస్ గ్రాంట్ చేసినప్పుడు తామునూడ మార్చడానికి వారికి పర్మిషను యివ్వకూడదని.

శ్రీ ఎ. ని నుబ్బారెడ్డి:— వారు మాట్లాడుతూ ఇది జమాబందికాదు అని చెప్పారు. అది ఎట్లా రిలవెంటో, తాము దయవుంచి దానిని గురించి...

శ్రీ తెనేటివిశ్వనాధం:— జమాబంది అనే మాట నేను వాడలేదు. I never used that term.

శ్రీ జి. లచ్చన్న:— ఇప్పుడు రెవిన్యూ ఏమీలేదు. జమాబంది యిప్పుడు ఎందుకు వస్తుంది?

Mr. Speaker:— That is all right; now that he says he has not used any such word.

శ్రీ ఎ. ని నుబ్బారెడ్డి:— జమాబంది అన్నారు, సర్. చేపు రికార్డులో వుంటుంది, తీసిచూడాలి. వారు మరచిపోయారేమో.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:— Objects and reasons కు amendments ఏమి ఉంటాయి?

Mr. Speaker:— Nothing prevents the members from moving an amendment.

శ్రీ తెన్నేటి విశ్వనాధం :— Statement of objects and reasons కు amendments లేవు. Addition లేదు; subtraction లేదు. It does not form part of the bill.

Mr. Speaker:— Mr. Visweswararao differs from that.

శ్రీ తెన్నేటి విశ్వనాధం:— May be – నా view మనవి చేస్తున్నాను. Probably, I am wrong, దీనికి amendment లేదు.

Mr. Speaker : Let me explain the position because I was myself responsible for these changes. I have got to give the correct facts to the House. You expect me to give correct facts to the House. So after I give full information then the House is at liberty to say what it likes. Perhaps it is after the leave of the House was obtained, some of the concerned

officers connected with the drafting of the Objects and Reasons of the Bill approached me and explained to me that certain changes were necessary. I was myself convinced that these changes were necessary. So I gave permission. Now the question that arises is whether once leave of the House has been obtained for publication of the Bill, the Speaker has got powers to allow any changes either in the body of the Bill or in the Objects and Reasons. That is the only point that has now arisen for consideration. I honestly felt that I had powers to do it. That is why I did it - not that I would be in any way infirnging the rights and powers of the members of the House. So I honestly felt I had a right. So far as the rule itself is concerned, that is not very clear - whether after the leave has been obtained, the Speaker can make any changes,- either before or after. Anyhow once notice has been given for leave of the House they say the Speaker may make some changes. The very rule itself is not clear - whether before or after obtaining leave of the House. I feel that I was perfectly justified in ordering the change. But if you feel that consequent on these changes, the entire spirit and meaning of the Objects and Reasons of the Bill itself has been changed, then it is entirely a different matter. It is open to the House to bring forward any amendments if they choose to. Even for Objects and Reasons I do not know whether amendments are allowed.

An Hon. Member:-It has got a vital connection with the validity of the Bill. Otherwise we would not have thought about this.

Mr. Speaker:—Quite true; I never exercised my thought over all this. I would only request the members not to take very serious notice of it and if any of them feel that their rights have been infringed, I would only say that it was not my object at all.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— తప్పకు చెప్పిన తరువాత ఏమి చేయగలం ఇరకాటంలో పడ్డాము. Infringement మాకు కాదు; Public కు జరిగింది. తమకు convincing గా చెప్పారు. మీరు agree అయినారు. ఏది అయితే తప్పు

చేసారు అనుకున్నారో మీరు దానిని ఉమించారు. ప్రజలకు జరిగిన తప్పుకు మాత్రం ఉమించలేదు

మిస్టర్ స్పీకర్:– ప్రజలకు ఇంతవరకు తప్పు జరుగలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:– జరిగింది. ప్రజలకు అన్యాయం జరక్కపోతే బిల్లు రాదు.

Mr. Speaker:—The rule itself is not very clear – whether after leave is given the Speaker can change or not.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:– స్పీకరును పూర్తిగా మేము respect చేస్తున్నాము.

Mr. Speaker:— It is time; we have to finish before 1-30 p.m.

Sri Vavilala Gopalakrishnayya:—With all the respect we command we have to bow before you.

Mr. Speaker:—With all due respect to all of you, without meaning anything I have granted permission.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:– ఏమీ చెప్పలేని అయోమయస్థితి పర్వరచి మీపై మాకు ఉన్న గౌరవం అమోఘమైనది, జరిగిన అన్యాయం తీరనిది. మీరు చేశారంటే కళ్ళ నీరు చెట్టు కోవడం తప్ప చేయగలిగింది లేదు.

Mr. Speaker:—Having given permission, I don't want to say that I have not granted permission. I have granted permission; there is no question of going back on that.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:– అదే చిక్కు అయినది.

Mr. Speaker:- Now that I have told that I have given permission you go to the next thing.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:– 97 రూలు లోని ప్రొవైజో ప్రకారం పర్మిషన్ ఇవ్వవచ్చునని అనుకుని తమరు ఇచ్చి ఉండాలి.

మిస్టర్ స్పీకర్:— పర్మిషన్ ఇచ్చినప్పుడు నేను రూల్స్ అన్నీ చూడలేదు neither this rule nor the residuary powers. Powers ఉన్నాయో లేదో చూచిన తరువాత, చదివిన తరువాత పర్మిషన్ ఇవ్వలేదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:— మీరు పర్మిషన్ ఇచ్చారు. Legal position ఏమిటంటే objects and reasons amend చేసే వాళ్ళు before it is introduced స్పీకరుకు ఉంది.

Mr. Speaker:— That is not clear from the rule itself. రూలును బట్టి చూస్తే clear గా లేదు

Sri Pillalamarri Venkateswarlu:— The rule runs like this "Notice of the motion for leave to introduce the Bill. – Any member desiring to move for leave shall give notice of his intention and shall together with the notice, submit a copy of the Bill and the explanatory statement of objects and reasons which shall not contain argument, provided the Speaker may if he thinks fit revise the statement of objects and reasons."

Mr. Speaker:—You are adding something which is not there.

Sri Pillalamarri Venkateswarlu:—No, Sir; according to the rights of the House and as the interpretation of the rule goes it seems the Speakar can amend the aims and objects before leave is given.

Mr. Speaker:— If that is there, there is no dispute with you. Unfortunately it is not there. –"before leave is granted." మీరు చెప్పిన పదం ఇందులో లేదు. ఉంటే తగాదాయేలేదు. It is not there.

శ్రీ వి. లచ్చన్న:— స్పష్టంగా లేదు కాబట్టి right ఉండవచ్చుననే భావంతో consent ఇచ్చాము అన్నారు. తరువాత చర్చించడానికి ఏమీలేదు. అయితే ఒక doubt create అవుతుంది. Draft కు House leave తీసుకున్న తరువాత printing కు వెళ్ళినపుడు స్పీకరు consent తో మార్చవచ్చుననే convention create అయినది. అట్లాగే మూడవ రీడింగ్ అయిన తరువాత bill publication కు వెళ్లిన తరువాత కూడా మార్చవచ్చునా అనే doubt వస్తున్నది.

Mr. Speaker:- No – మనం ఏ స్టేజిలో ఉన్నామో ఆలోచించాలి. First reading, third reading అయినది. తరువాత మార్చడానికి ఎవరికి అధికారం లేదు, ఇప్పుడు first reading కూడా అయిపోలేదు.

శ్రీ జి. లచ్చన్న:- చేయడానికి అధికారం లేదని రూల్సులో స్పష్టంగా లేదు. మూడవ రీడింగ్ తరువాత పబ్లికేషన్‌కు వెళ్ళినపుడు స్పీకర్ మార్పు చేయ కూడదని ఎక్కడా చెప్పబడలేదు కాబట్టి చేయవచ్చునని అర్థం రావచ్చును కదా !

Mr. Speaker:- He has pointed out Rule 144; it does not apply here – i e., "After a Bill is passed by the Assembly, if there are any patent errors or mistakes, the Speaker has always got a right to rectify" అది apply కాదు.

Anyhow you bear all these things in mind at the time of amending rules. We will get them amended.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:- తీరని అపకారం జరిగిపోయింది.

Mr. Speaker:—I do not know what incalculable harm is done.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—హైకోర్టుకువెడితే ఆ sentence అక్కడ వుంచే clear గా verdict వారికి అనుకూలంగా వచ్చేది. హైకోర్టులో ఉన్నది కాబట్టి సవరణ తెచ్చామంచే తప్పకుండా అనుమానం కలిగిస్తుంది

Mr. Speaker:— The House is adjourned to 8-30 a m. tomorrow.

1-30 P.M. The House then adjourned till Half past Eight of the clock on Tuesday, the 7th July, 1964.